

'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 15

సంచిక: 350

ఆదివారం 12-3-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి ఫ్యామిలీ II
హైదరాబాద్
ఆదివారం ॥ 12-3-2023

బ్యూటిప్స్



కాఫీ, టీ పొడితో మేని కాంతి

వాడేసిన కాఫీ, టీ పొడి/ఆకులను చెత్త బుట్టలో పడేస్తుంటారు. అలా కాకుండా టీ ఆకులు లేదా పొడి పదార్థాలను చర్మ పోషణకు ఉపయోగించవచ్చు..

మొటిమల నివారణ

ఒకసారి ఉపయోగించిన టీ ఆకులను వేడి నీటిలో వేసి చల్లారేవరకు ఉంచాలి. ఆ నీళ్లలో వేళ్లు ముంచి, ముఖానికి రాసుకోవాలి. ముఖమంతా పట్టించాక, పది నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి. దీని వల్ల మొటిమల సమస్య తగ్గుతుంది.

పాదాలకు టీ నీళ్లు

వాడిన టీ ఆకులు లేదా పొడిలో తగినన్ని నీళ్లు మరిగించి, ఐదు లీటర్ల నీటిలో పోయాలి. ఆ నీటిలో పాదాలను ఉంచాలి. పావు గంట సేపు అలాగే ఉంచి, తర్వాత బయటకు తీసి పాదాలను తడి లేకుండా తుడవాలి. తరచూ ఇలా చేయడం వల్ల పాదాలపై ఉన్న ట్యాన్ సమస్య తగ్గిపోతుంది. దురద, పాదాల ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు ఉంటే తగ్గుతాయి. కాలిన కొద్దిపాటి గాయాలకు మందులా పనిచేస్తుంది. దుర్వాసన కూడా దరి చేరదు. కాబట్టి వేడి టీ రుచిని ఆస్వాదించినప్పుడు దాని అవశేషాన్ని పడేయకుండా ఇలా వాడుకోవచ్చు.



స్క్రబ్

వాడేసిన కాఫీ పొడిని బాడీ స్క్రబ్‌గా ఉపయోగిస్తే చర్మంపై మలినాలు, ట్యాన్ సమస్య తగ్గుతుంది.



తహాసున్నీసా బేగం

ఆమె చూపిన బడిబాట

తహాసున్నిసా బేగంకి బీఎస్సీ నర్సింగ్ పూర్తయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లా, మానపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో స్టాఫ్ నర్సుగా ఉద్యోగం వచ్చింది. ఆ తర్వాత కమిషన్ ఆన్ గ్రాడ్యుయేట్స్ ఆఫ్ ఫారిన్ నర్సింగ్ స్కూల్స్ (సీజీఎఫ్ఎన్ఎస్) కోర్సు చేసింది. అమెరికా వెళ్లడానికి ఐల్ట్స్ కూడా మంచి స్కోర్‌తో పూర్తి చేసినా అక్కడికి వెళ్లడం కుదరకపోవడంతో ఎమ్ఎస్సీ నర్సింగ్ సైకియాట్రీ కోర్సులో చేరింది. ఏడాది పూర్తయ్యేసరికి పునరాలోచనలో పడి కుటుంబ అవసరాల కోసం గృహిణిగా ఇంటికే పరిమితం అయింది. కొడుకుకి తిరుపతి ఎస్వీ మెడికల్ కాలేజ్‌లో సీటు రావడంతో మకాం తిరుపతికి మారింది. చదువు మీదున్న ఆసక్తిని సేవా కార్యక్రమాల వైపు మళ్లించి ఎందరికో ఆదర్శంగా నిలిచింది. సావిత్రీ పూలే అవార్డును అందుకుంది. తన సేవా ప్రస్థానం ఆమె మాటల్లోనే...

అమ్మమ్మ... అమ్మ స్ఫూర్తితో...

''మాది తెలంగాణలోని వనపర్తి. మా అమ్మ సైన్స్ టీచర్, నాన్న డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్‌గా లెప్రసీ విభాగంలో పని చేశారు. ఆ స్ఫూర్తితోనే నేను నర్సింగ్ కోర్సు చేశాను. సర్వీస్ మా ఇంటి వాతావరణంలోనే ఉంది. రంజాన్ మాసంలో జకాత్ ఇవ్వడంతో సరిపెట్టే వాళ్లు కాదు. రోజూ ఆకలి తీర్చేవాళ్లు. మా అమ్మమ్మ రోజూ జొన్న రొట్టెలు చేసి రెండు తీసి పక్కన పెట్టి ఆ తర్వాత మాకు తినడానికి పెట్టేది. పక్కన తీసి పెట్టిన రొట్టెలు ఆ రోజు ఆకలితో ఎవరు వస్తే వారికిచ్చేది. మా అమ్మ కూడా తన నెల జీతంలో కొంత భాగం పేద వారికి ఇవ్వడం కోసమే తీసి పక్కన పెట్టేది. అవి చూస్తూ పెరిగాను, నాకు ఉద్యోగం రాగానే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చింది. ఆకాశమే హద్దు అన్నంతగా సమాజానికి వైద్యసేవ చేయాలనుకున్నాను. అక్కడి పరిస్థితుల్లో ఎంతో కాలం ఇమడలేకపోయాను. నా దృష్టికి వచ్చిన వాళ్లకి చేతనైన సహాయం చేయడంతోనే కొన్నేళ్లు జరిగిపోయాయి. తిరుపతికి వచ్చిన తర్వాత కరోనా సమయంలో నాకు ఒక దారి దొరికింది. నా అసలైన అవసరం ఎక్కడ ఉందో తెలిసింది. మా వారు డాక్టర్, కొడుకు ఎంబీబీఎస్ పూర్తి చేసి కోవిడ్ మెడికల్ ఆఫీసర్‌గా సర్వీస్ మొదలు పెట్టేశాడు. వాళ్లిద్దరూ సర్వీస్ ఇస్తున్నారు. నాకు మెడికల్ నాలెడ్జ్ ఉంది కాబట్టి సర్వీస్ చేస్తానంటే మా వారు, అబ్బాయి ఇద్దరూ నా ఆరోగ్యరీత్యా వద్దన్నారు. అప్పుడు నేను ఆహారం పెట్టడం అయినా చేయాలని మొదలు పెట్టాను. ఒక పూట అన్నానికి కూడా భరోసా లేని కాలనీలను చూశాను. వాళ్లకు రోజూ అన్నం పెట్టడం, ఆ పిల్లల బాగోగులు అడిగి తెలుసుకుంటూ ఉంటే ఆశ్చర్యకరమైన విషయాలు తెలిశాయి. బ్రష్, పేస్ట్, సబ్బు కూడా తెలియని బాల్యం వాళ్లది. వాళ్లకు స్కూల్‌లో పేరుంటుంది, కానీ వాళ్లు స్కూలుకి పోరు. తర్వాత క్లాస్‌కి ప్రమోట్ కాలేరు. ఏం చదువుతున్నారని అడిగితే ఏదో ఓ క్లాసు చెప్తారు, ఎక్కడ ఆపేశారో కూడా వాళ్లకు గుర్తుండదు. ఇంకా ఇలాంటి జీవితాలున్నాయేంటి... అని బాధ కలిగింది. ఈ స్థితిని చూసిన తర్వాత 'వియ్ సపోర్ట్' అంటూ చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి పూర్తి స్థాయిలో పని మొదలు పెట్టాను.



స్నేహితులు వచ్చారు!

మొదట అన్నారావు సర్కిల్ దగ్గరున్న ఎస్‌టీ కాలనీతో మొదలు పెట్టాను. రోజూ కాలనీకి వెళ్లడం పిల్లలందరినీ బ్రష్ చేయమని, స్నానం చేసి రమ్మని చెప్పడం నుంచి సంస్కరణ మొదలు పెట్టాను. పాఠాలను కంఠతా పట్టడం, ఆ తర్వాత చదవడం, రాయడం నేర్పించాను. ఆ తర్వాత వాళ్లు చదవగలిగిన క్లాసులో చేర్పిస్తున్నాను. ఈ యజ్ఞంలో నన్ను చూసి నా స్నేహితులు ముందుకు వచ్చి పాఠాలు చెప్పున్నారు. కొంతమంది పుస్తకాలు, బ్యాగులు సహాయం చేశారు. వీళ్లు స్కూల్ డ్రాపవుట్స్ కావడంతో ప్రభుత్వం ఇచ్చే పథకం వర్తించదు. అలాంటి పిల్లలను ఒక దారిలో పెట్టిన తరవాత టీటీడీ ఓరియెంటల్ స్కూల్‌లో చేర్పిస్తున్నాం.

అన్నింటా రాణిస్తున్నారు!

అలాంటి పిల్లలు ఈ మూడేళ్లలో ఎంతగా మారిపోయారంటే... వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో బహుమతులందుకున్నారు. త్రోబాల్, వంద మీటర్ల పరుగు, ఖోఖో వంటి ఆటల్లో ముందుంటున్నారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నృత్య ప్రదర్శన ఇచ్చారు. నా పిల్లల నంబరు ఏడాదికేడాదీ పెరుగుతోంది. ఇంకో విషయం... వీళ్లు మేడమ్, టీచర్ అనే పదాలంటేనే భయపడేవాళ్లు. 'ఆంటీ' అని పిలిపించుకోవడం అలవాటు చేశాం. దాంతో బాగా మాలిమి అయ్యారు. ఇంకా ఇలాంటి వారిని వెతికి మరీ బడిబాట పట్టించాలి. అదే పనిలో ఉన్నాను'' అన్నారు తహాసున్నిసా బేగం.

– వాకా మంజులారెడ్డి

ఫొటోలు : మహమ్మద్ రఫీ, తిరుపతి

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసిన అర్చనాకు వంటలు అంటే ఇష్టం. ఆ ఇష్టం ఎక్కడి దాకా వెళ్లిందంటే ఉద్యోగానికి రాజీనామా చేసి 'అర్చనాస్ కిచెన్' టైటిల్‌తో సోషల్ మీడియాలో అడుగు పెట్టేంతగా! 'ఫుడ్ గురు'గా పేరు తెచ్చుకున్న అర్చన, ఆరోగ్యానికి మేలు చేసే వంటకాల గురించి పుస్తకాలు రాస్తోంది. 'బ్యాలెన్స్‌డ్ ప్లేట్' కాన్సెప్ట్‌ను ప్రచారం చేస్తోంది....

షెఫ్ అర్చన, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

కొత్త దారి



అర్చన

ఎనిమిది సంవత్సరాల వయసులోనే అర్చనాకు రకరకాల వంటకాలపై ఆసక్తి మొదలైంది. ఈ చిన్నారి వంటగదిలో తల్లితో కలిసి గరిట తిప్పడానికి ఎంతో కాలం పట్టలేదు. బెంగళూరుకు చెందిన అర్చన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేసింది. సాఫ్ట్‌వేర్‌రంగంలో పనిచేస్తున్నప్పటికీ తన మనసంతా రకరకాల వంటకాల రుచులతో నిండిపోయేది.

రెండు సంవత్సరాల తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి 'అర్చనాస్ కిచెన్' పేరుతో సోషల్‌మీడియాలోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న రకరకాల వంటకాల వీడియోలు, వేగంగా చేయగలిగిన ఆరోగ్యకరమైన అల్పాహారం ఐడియాలతో పాటు డిన్నర్, లంచ్‌బాక్స్, పార్టీ, పండగ వంటకాల ఐడియాలతో వీడియోలు చేయడం ప్రారంభించింది. ఊహించని స్థాయిలో తన యూట్యూబ్ ఛానల్ పాపులర్ అయింది.



బోర్ కొట్టకుండా డిషెస్ కాంబినేషన్‌ను ప్లేట్‌లోకి తీసుకురావడం అనేది కొందరికి జటిలమైన టాస్క్!

'అలాంటిదేమీ లేదండి. చాలా ఈజీ' అని చెప్పడానికి '30 మీల్ ప్లాన్స్ ఫ్రమ్ అర్చనాస్ కిచెన్' అనే పుస్తకం రాసింది అర్చన.

'పుస్తకంలో ప్రస్తావించిన వంటలన్నీ స్వయంగా చేసి చూశాను. కుటుంబసభ్యులకు సర్వ్ చేసి వారి అభిప్రాయాన్ని అడిగేదాన్ని. ఇప్పటికీ రోజూ ఒక కొత్త రకం వంటకాన్ని తయారుచేయడం నాకు అలవాటు. కేవలం రుచి మాత్రమే కాదు రుచితో పాటు ఆరోగ్యానికి మేలుచేసే వంటకాలకు ప్రాధాన్యత ఇస్తాను' అంటోంది అర్చన.

ఒకవైపు నోరూరిస్తూనే రకరకాల పోషకవిలువలు, ఫైబర్‌తో ఆరోగ్యానికి మేలు చేసే వంటకాల గురించి ఈ పుస్తకంలో రాసింది అర్చన.

వివిధ రకాల ప్రాంతీయ వంటకాలతో పాటు 'థాలీ కాన్సెప్ట్' 'కకోరి డైట్' లాంటివి ఈ పుస్తకంలో ఉంటాయి. రుచి, పోషక విలువల సమన్వయం 'బ్యాలెన్స్‌డ్ ప్లేట్' కాన్సెప్ట్‌తో రాసిన ఈ పుస్తకంలో వంటలకు సంబంధించి చేయాల్సినవి, చేయకూడని విషయాలను ప్రస్తావించింది.

'రెస్టారెంట్‌లలో ఎప్పుడూ కనిపించనివి, ఇంటిలో మాత్రమే చేసుకోగలిగే వంటకాల గురించి ఈ పుస్తకంలో రాశాను. మన దేశంలో ఎన్నో ప్రాంతాలలో ఎన్నో రకాల ఆరోగ్యకరమైన వంటకాలను అందరికీ పరిచయం చేయాలనేది నా కల. పార్ట్–2 కూడా తీసుకువస్తాను' అంటోంది అర్చన.

హెల్త్

నిత్యజీవితంలోని పనులే ఫిజియో వ్యాయామాలైతే...

సాధారణంగా పక్షవాతంతో అవయవాలు చచ్చుబడ్డా లేదా ఇతరత్రా ఏదైనా ప్రమాదం కారణంగా అవయవాల్ని కొద్ది రోజులు పని చేయించలేకపోతే... అవి మళ్లీ నార్మల్‌గా పని చేయడానికి ఫిజియోథెరపీ వ్యాయామాలు అవసరమవుతాయి. మునుపటిలా పని చేయడానికి ఉపకరిస్తాయి కాబట్టి కొన్ని సందర్భాల్లో వీటినే రీ–హ్యాబ్ వ్యాయామాలని కూడా అంటారు. వ్యాయామం అనగానే ఏదో శ్రమతో కూడిన పని అనీ, ఎలాగోలా తప్పించుకుంటే బెటరని అనిపించేవాళ్ల సంఖ్యే ఎక్కువ. చాలా సందర్భాల్లో కంప్యూటర్ సహాయంతోనో లేదా రొబోటిక్స్ సహాయంతోనో వినోదాత్మకంగా తీర్చిదిద్దిన వ్యాయామాలూ ఎక్కువగానే ఉంటాయి. ఈ కంప్యూటర్ లేదా రొబోటిక్ పద్ధతుల కంటే మనం రోజూ చేసే పనులనే 'ఫిజియో' వ్యాయామ పద్ధతులుగా తీర్చిదిద్దడమే మంచిదనీ, అవే ఎక్కువ మేలు చేస్తాయంటున్నారు కొందరు నిపుణులు. రోజువారీ పనులే 'ఫిజియో' వ్యాయామరీతులిలా అవుతాయో తెలుసుకుందాం.



ఫిజియోవ్యాయామాలు అనగానే 'పక్షవాతం'లాంటి స్ట్రోక్‌కు గురై, కోలుకునే ఏ కొందరికి మాత్రమే పరిమితమైనవనే అభిప్రాయం చాలామందిలో ఉంది. కానీ మన మొత్తం దేశ జనాభాలో... ఆ మాటకొస్తే ప్రపంచ జనాభాలోని 15% మందికి ఫిజియో అవసరమనేది 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' (డబ్ల్యూహెచ్‌ఓ) అంచనా. ఒక్క పక్షవాతం వచ్చిన వారే కాదు, ప్రమాదాలకు లోనై మళ్లీ కోలుకునే క్రమంలో తమ అవయవాలను మునుపటిలా కదిలించడానికీ, కొన్ని జబ్బులతో చాలాకాలం పాటు మంచం పట్టి... ఆ తర్వాత మళ్లీ తమ పనులు యధావిధిగా చేసుకోవాలనుకుంటున్న వారికీ, మోకాళ్ల కీలు మార్పిడి చికిత్సల తర్వాత మళ్లీ మునుపటిలా నడవాలనీ, జాగింగ్‌చేయాలనుకునే వారు... ఇలా ప్రపంచమంతటా కనీసం 100 కోట్ల మందికి రీ–హ్యాబ్ అవసరం. వీళ్లే కాదు... గుండెపోటు వచ్చాక కూడా వ్యాయామాలు అవసరం కానీ అవి గుండెపై ఏమాత్రం భారం మోపకుండా ఉండేంత సున్నితంగా ఉంటూనే... శరీరానికి తగినంత పని చెప్పేంత శ్రమతో ఉండాలి. ఈ సున్నితమైన బ్యాలెన్స్ పాటించేలా వ్యాయామాలు రూపొందించడం, చేయించడం 'ఫిజియోథెరపిస్ట్' ల పని. వాటిని సైంటిఫిక్‌గా రూపొందించడం ఎంతో కీలకం.



డాక్టర్ విజయ్ బత్తిన (పీటీ)
ఫిజికల్ మెడిసిన్ అండ్ రీహాబిలిటేషన్ స్పెషలిస్ట్

కంప్యూటర్, రొబోటిక్ ఆధారితమైనవి ఎన్నెన్నో...

వ్యాయామాల్ని ఉత్సాహంగా చేయడానికి వీలుగా రూపొందించడం కోసం 'ఫిజియో'లు ఎన్నెన్నో మార్గాలను అన్వేషిస్తుంటారు. ఉదాహరణకు కంప్యూటర్ స్క్రీన్ మీద చుక్కల్ని ఓ వరసలో కలిపి, ఓ ఆకృతి వచ్చేలా చేయడం. లేదా ఏదో టాస్క్‌ని ఓ నిర్ణీత/నిర్దేశిత పద్ధతుల్లో పూర్తి చేయడం వంటివి. ఒక రకంగా చెప్పాలంటే చిన్నపిల్లలు కంప్యూటర్ గేమ్స్ ఆడి విజయం సాధించనప్పటి థ్రిల్ పొందేలా ఈ కంప్యూటర్ లేదా రొబోటిక్ ఆధారిత ఫిజియో(గేమ్స్) పద్ధతులు ఉంటాయి. ఇవి కూడా చాలావరకు మేలే చేస్తాయి.

కంప్యూటర్, రొబోటిక్ వ్యాయామాల్లో పరిమితులు

అయితే వాటిలో కొన్ని పరిమితులు ఉండేందుకు అవకాశం ఉంది. 2008లో దాదాపు 330 మందిపై జరిగిన ఓ అధ్యయనంలో ఈ సంగతి రుజువైంది. ఏ వ్యాయామ రీతిలోనైనా... భారం ఎక్కువగా పడుతూ, తక్కువ రిపిటీషన్లతో సమకూరే వ్యాయామం కంటే తక్కువ భారం పడుతూ... ఎక్కువ రిపిటీషన్లతో సమకూరే వ్యాయామంలోనే కండరానికి ఎక్కువ సామర్థ్యం అలవడుతుంది. ఇలా బరువును క్రమంగా పెంచుకుంటూ, దానికి అనుగుణంగానే రిపిటీషన్లను పెంచుతూ పోవడం వల్లనే ప్రయోజనం ఎక్కువ అని అనేక అధ్యయనాలు నిరూపించాయి.

అధిగమించడం ఇలా...

పైన పేర్కొన్న అధ్యయనం ప్రకారం ఆ పరిమితుల్ని అధిగమించేందుకు కొన్ని దేశీయ పద్ధతులతో వ్యాయామ రీతుల్ని మన నిపుణులు అభివృద్ధి చేశారు. మనం రోజూ చేసే పాత పనుల్నే వ్యాయామ రీతులుగా సరికొత్తగా రూపొందించారు. రొబోటిక్ రీ–హ్యాబ్ ప్రక్రియల్లో కంప్యూటర్ ఆధారంగా కొన్ని డిజైన్లు వచ్చేలా చుక్కల్ని కలపడం, రొబోటిక్ కదలికలతో కండరం బలం పెంచుకున్నా కదలికల నైపుణ్యం తగ్గడం వల్ల ఒనగూరాల్సిన ప్రయోజనం అందదు. కానీ రోజువారీ పనులతో రూపొందించిన పద్ధతులతో చచ్చుబడ్డ కండరానికి బలమూ, నైపుణ్యమూ పెరుగుతాయి.

ప్రయోజనమూ ఎక్కువే, స్వావలంబనా సహజమే

ఇలాంటి దేశీయ పద్ధతులతో ఓ ప్రయోజనమూ ఉంది. కంప్యూటర్‌పై ఆటలు చిన్నతనంలో ఆసక్తిగా ఉండవచ్చు. కానీ స్ట్రోక్ లాంటివి మధ్యవయసు దాటాకే వస్తుంటాయి. అందువల్ల ఆ వయసులో కంప్యూటర్‌పై రొటీన్ సీక్వెన్సింగ్ పనులు బోర్‌గా అనిపించవచ్చు. కానీ రోజువారీ పనులు చేస్తుండటం, వాటిలో రోజురోజుకూ మెరుగుదల కనిపించడంతో పేషెంట్లకు ఆత్మస్థైర్యం పెరుగుతుంది. పైగా అవి అటు తర్వాత కూడా వారి రోజువారీ జీవితంలో చేసుకోవాల్సిన పనులు కావడంతో స్వావలంబనా, ఎవరిపైనా ఆధారపడకుండా తమ పనులు తామే చేసుకోగలమన్న ఆత్మవిశ్వాసమూ పెరుగుతాయి.

రోజువారీ పద్ధతుల్లో కొన్ని...

రోటీలు చేయడం...



చచ్చుబడ్డ కండరాల సహాయంతోనే రోటీలు చేసే ప్రక్రియ కొనసాగుతుంది. రొట్టెలు చేయడంలో అప్పడాల కర్రతో రొట్టెల్ని గుండ్రంగా వచ్చేలా చేయడం. ఇందులో చేతి వేళ్లన్నింటితో పాటు ముంజేయి కండరాలు, మోచేతి కీలు వంటి వాటికి వ్యాయామం సమకూరుతుంది.

కూరగాయలు తరగడం



పూర్తిగా నైపుణ్యంతో కాకపోయినా... వీలైనంత మేరకు కూరగాయలు తరిగేలా చేయిస్తారు. దాంతో బొటనవేలితో పాటు, కత్తి చుట్టూ మిగతా వేళ్ల గ్రిప్ పెరుగుతుంది. చేయి, ముంజేయి, మోచేతి కండరాలతో పాటు మణికట్టు ఎముకల కదలికలతో చేతికి కావాల్సిన రీ–హ్యాబ్ వ్యాయామం సమకూరుతుంది. ఇది క్రమంగా బలమూ పెంచుతుంది. నైపుణ్యాలను సైతం పెరిగేలా చేస్తుంది.

చీర కుచ్చిళ్ల కదలికలతో

మహిళల్లో అయితే వారు రీ–హ్యాబ్ కార్యక్రమంలో ఉన్నప్పుడు నైటీ మీదే చీర కట్టుకునేలా ప్రోత్సహించడం. ఈ ప్రక్రియలో చీర కుచ్చిళ్లను అల్లుకునేలా మాటిమాటికీ చేతులు కదిలించేలా చేస్తారు. స్ట్రోక్‌తో చేతుల్లోని, వేళ్లలోని నరాల కేంద్రం దెబ్బతిన్న వారిలో ఈ వ్యాయామ రీతి వల్ల అతి సున్నితమైన వేలి కండరాలు, వేళ్లకు సప్లై అయ్యే నరాల్లో కదలికల్ని క్రమంగా నింపేలా చూస్తారు.

తోట పని ప్రక్రియలు



మనం తోట పని చేసేప్పుడు గడ్డపారతో తవ్వడం, పార (స్పేడ్) లాంటి పరికరాలతో మట్టిని నిర్దేశిత రీతిలో పోగుపడేలా చేయడం, కిందపడ్డ ఆకుల్ని కాళ్లలో ఓ పక్కకు తోయడం... ఇవన్నీ పూర్తిస్థాయిలో కాకపోయినా... ఆ పనుల్లో కాళ్లూ, చేతులతో ఎలాంటి కదలికలు అవసరమో, అవే జరిగేలా చూస్తారు. ఇక్కడ నైపుణ్యానికి తావు లేకుండా తొలుత ఆసక్తిగా తోట పనిలో పాలు పంచుకునేలా చేస్తుంటారు. క్రమక్రమంగా ఆయా అవయవాలకు బలం సమకూరడమే కాకుండా... నైపుణ్యమూ పెరుగుతుంది.

మెడి టిప్

స్వాభావికంగానే బీపీ నియంత్రణ ఇలా...



రక్తపోటు కారణంగా మనకు తెలియకుండానే 'ఎండ్ ఆర్గాన్స్'లో ఒకటైన కిడ్నీతో పాటు అనేక కీలక అవయవాలు దెబ్బతింటాయి. రక్తపోటు (హైబీపీ)ను నియంత్రించుకుంటూ ఉంటే రక్తప్రసరణ జరిగే క్రమంలో చివరన ఉండే కీలక అవయవాలన్నింటినీ రక్షించుకోవచ్చు. ఈ స్వాభావిక జాగ్రత్తలేమిటో తెలుసుకుందాం.

- ఆహారంలో వెల్లుల్లి ఎక్కువగా వాడటం అన్నది రక్తపోటు నియంత్రించడంతో పాటు చెడు కొవ్వులైన కొలెస్ట్రాల్‌ను, ట్రైగ్లిజరాయిడ్స్‌ను తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుంది.
- మెగ్నీషియమ్ ఎక్కువగా ఉండే ఆహారాలైన ముదురాకుపచ్చటి ఆకుకూరలు, పొట్టు ఉండే ధాన్యాలు, చిక్కుడుకాయలతో పాటు పప్పుధాన్యాలు, కొవ్వు తక్కువగా ఉండే పాలు, పెరుగు ఆహారంలో తీసుకోవాలి. అలాగే మెగ్నీషియమ్ ఎక్కువగా ఉండే అరటి, జామ, బొప్పాయి, ద్రాక్ష వంటి పండ్లు ఎక్కువగా తింటుండాలి.
- మాంసాహారం తినేవారైతే చేపల్ని వారంలో కనీసం రెండు నుంచి మూడు సార్లు తీసుకోవడం మేలు.

గర్భవతులూ... ఆస్తమా!



అప్పటికే ఆస్తమా ఉన్న మహిళలు గర్భవతులైనప్పుడు ఒక్కోసారి... ప్రెగ్నెన్సీ సమయంలోనూ ఆస్తమా వచ్చే అవకాశాలుంటాయి. దాదాపు 20 శాతం మందిలో ఆయాసం వచ్చి, మందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక మరో 6 శాతం విషయానికి వస్తే వారిని హాస్పిటల్‌లో చేర్చి, చికిత్స అందించాల్సిన పరిస్థితులు రావచ్చు. అందుకే అప్పటికే ఆస్తమా ఉన్నవారు... గర్భవతిగా ఉన్న సమయంలో దాన్ని అదుపులో పెట్టుకోవడం అవసరం. ఎందుకంటే... ఒకవేళ ఆస్తమా అదుపులో లేకపోతే వాళ్లలో అకస్మాత్తుగా రక్తపోటు బాగా పెరగడం (ప్రీ–అక్లాంప్సియా), నెలల పూర్తిగా నిండకముందే ప్రసవం (ప్రీ–టర్మ్ బేబీ), బిడ్డ చాలా తక్కువ బరువుతో పుట్టడం లేదా మృతశిశువు జన్మించడం వంటివి జరగవచ్చు. అందువల్ల గర్భిణుల్లో ఆస్తమాను అదుపులో ఉంచుకోవడం చాలా ప్రధానం.

పైన పేర్కొన్న అంశాలే కాదు... ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం మరొకటుంది. పుట్టబోయే బిడ్డకు తల్లి నుంచి ఆక్సిజన్ సరఫరా ఎంత బాగుంటే... పుట్టాక ఆ బిడ్డ మానసిక, శారీరక వికాసాలు కూడా అంతే బాగుంటాయి. బిడ్డ జీవన నాణ్యతకూడా బాగుంటుంది. అందుకే గర్భవతిగా ఉన్న సమయంలో ఆస్తమాను నియంత్రణలో ఉంచుకోవడం అన్నది కాబోయే తల్లికీ, కడుపులోని బిడ్డకూ చాలా అవసరం.

సాధారణంగా ఆస్తమా అటాక్ వచ్చినప్పుడు ఇచ్చే మందులు గర్భవతులకైనా, సాధారణ మహిళలకైనా దాదాపుగా ఒకేలా ఉంటాయి. కాకపోతే... గర్భంతో ఉన్నప్పుడు తమకు అటాక్ రాకుండా ఉండేందుకు లేదా వచ్చినప్పుడు వాడాల్సి వస్తే... ఆ మందుల దుష్ప్రభావాలు గర్భధారణపై పడకుండా డాక్టర్లు జాగ్రత్తలు తీసుకుంటారు.

గర్భవతులైన ఆస్తమా సమస్య ఉన్న మహిళలకు కొన్ని సూచనలు...

- గర్భవతులు (మునుపు ఆస్తమాతో బాధపడ్డ మహిళలైతే) ప్రతి 4 లేదా 6 వారాలకు ఒకసారి తమ శ్వాస తీరు ఎలా ఉందో పరీక్షించేందుకు పీక్ ఎక్స్‌పిరేటరీ ఫ్లో పరీక్ష చేయిస్తూ ఉండటం మంచిది. ఆస్తమా అటాక్ రాకుండా ఉండేందుకు వాడే ప్రివెంటార్ ఇన్‌హేలర్స్ తప్పనిసరిగా తీసుకుంటూ ఉండాలి. అవి పిండంపై ఎలాంటి దుష్ప్రభావాలు చూపవు. కాబట్టి వాటిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.
- గర్భతుల్లో అటాక్ వచ్చి ఆక్సిజన్ తీసుకునే సామర్థ్యం తగ్గితే... పిండానికీ ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. అది ఎంతమాత్రమూ మంచిదికాదు. అందుకే ఏ చిన్న అటాక్ లక్షణాలు కనిపించినా వెంటనే హాస్పిటల్‌లో చేరాలి.
- ఆస్తమాను ప్రేరేపించే అంశాలు (ట్రిగర్ ఫ్యాక్టర్స్)కు దూరంగా ఉండాలి. తమకు సరిపడని వాటిని గుర్తించి, గర్భవతిగా ఉన్న సమయంలో వాటికి దూరంగా ఉండాలి.

సత్యమేవ జయతే

సాక్షి


'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 సంచిక: 350

SUNDAY Special

ఆదివారం 12-3-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



భారత్ 289/3

ఆస్ట్రేలియాతో జరుగుతున్న చివరి టెస్టులో శనివారం ఆట ముగిసే సమయానికి భారత్ 3 వికెట్లకు 289 పరుగులు చేసింది. శుబ్‌మన్ గిల్ సెంచరీ (128)తో చెలరేగాడు.

- వివరాలు 12లో ▶



ఇండోనేసియాకు కొత్త రాజధాని

ఇండోనేసియా రాజధానిని జకార్తా నుంచి బోర్నియో ద్వీపానికి తరలిపోతోంది. నుసంతర పేరిట కొత్త రాజధాని నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

- వివరాలు 6లో ▶



రూ. 600 కోట్ల కుంభకోణం..

ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో లాలూ కుటుంబ సభ్యుల నేర విస్తృతి రూ.600కోట్లకు పైగా ఉంటుందని ఈడీ తెలిపింది.

- వివరాలు 6లో ▶



అప్రమత్తతే అత్యంత కీలకం

దేశంలో వేగంగా పెరుగుతున్న శ్వాసకోశ సంబంధిత సమస్యలపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.

- వివరాలు 3లో ▶



చైనా ప్రధానిగా లీ కియాంగ్

చైనా ప్రధానిగా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు అత్యంత నమ్మకస్తుడైన లీ కియాంగ్ నియామకానికి నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ఆమోదముద్ర వేసింది.

- వివరాలు 6లో ▶



బైడెన్ ప్రభుత్వంలో కీలక పదవులు

ఫ్లెక్స్ సీఈఓ రేవతీ అద్వైతి, నేచురల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్ సీఈఓ మనీశ్ బప్నాలకు బైడెన్ ప్రభుత్వంలో కీలక పదవులు లభించాయి.

- వివరాలు 6లో ▶

టీఎస్‌పీఎస్సీ పరీక్షలు వాయిదా!

- నేటి టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్ష రద్దు
- ఈ నెల 15, 16 నాటి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలు కూడా..
- హ్యాకింగ్ నేపథ్యంలో ఆకస్మిక నిర్ణయం తీసుకున్న కమిషన్
- పోలీసు కేసు నమోదు... వివరాలపై గోప్యత పాటింపు

సాక్షి, హైదరాబాద్: టౌన్‌ప్లానింగ్, పశు సంవర్ధక శాఖ పరిధిలోని వివిధ కేటగిరీల్లో ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఈవారం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) నిర్వహించాల్సిన అర్హత పరీక్షలు ఆకస్మికంగా వాయిదాపడ్డాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించిన సమాచారం బయటకు పొక్కిందనే అనుమానంతో కమిషన్ ముందుజాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 12న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని

మిగతా 2వ పేజీలో ▶

నాన్నే నాపై లైంగిక దాడి చేశాడు

- చిన్నతనంలో తనపై కన్నతండ్రే లైంగిక దాడికి పాల్పడినట్లు ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ **స్వాతి మలివాల్** సంచలన వ్యాఖ్యలు చేశారు.

- 6లో

ఫేస్ టు ఫేస్

ప్రశ్నలతో ఈ'ఢీ'

8 గంటలు కవితను విచారించిన ఈడీ.. 16న మళ్లీ

- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరుణ్‌పిళ్లై, బుచ్చిబాబు, శ్రీనివాసరావుల స్టేట్‌మెంట్ల ఆధారంగా ఆరా
- ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రశ్నించిన అధికారులు
- ఆప్ అగ్రనేతలతో ఏమైనా మాట్లాడారా?.. సౌత్ గ్రూపుతో మీకు సంబంధం ఏమిటి?
- హోటళ్లలో జరిగిన సమావేశాల్లో ఏం చర్చించారు?
- ఉదయం 11 నుంచి రాత్రి 8 వరకు విచారణ
- 16న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో కలిపి విచారణ!

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శనివారం సుదీర్ఘంగా విచారించింది. ఐదుగురు సభ్యులతో కూడిన ఈడీ అధికారుల బృందం.. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రశ్నించింది. మధ్యలో గంట విరామం పోగా.. ఎనిమిది గంటల పాటు విచారణ

మిగతా 11వ పేజీలో ▶


ఈడీ విచారణ అనంతరం కవిత విజయ సంకేతం

పిడికిలి ఎత్తి లోపలికి.. థమ్సప్‌తో బయటికి..

- ఈడీ విచారణకు హాజరైన కవిత
- సంఘీభావంగా పెద్ద సంఖ్యలో వచ్చిన బీఆర్‌ఎస్ శ్రేణులు
- తుగ్లక్‌రోడ్, ఈడీ కార్యాలయం పరిసరాల్లో హల్‌చల్
- 144 సెక్షన్ అమల్లో ఉన్నా గుమిగూడిన నేతలు, కార్యకర్తలు
- కవితను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలతో ఆందోళన
- బయటికి వచ్చాక తుగ్లక్‌రోడ్ నివాసానికి కవిత.. మంగళ హారతులతో స్వాగతం
- ప్రత్యేక విమానంలో అర్ధరాత్రి హైదరాబాద్ చేరుకున్న కవిత, కేటీఆర్, హరీశ్‌రావు

- 11లో


బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం రాజ్‌భవన్‌కు వెళ్తున్న హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఇతర బీఆర్‌ఎస్ మహిళా నేతలను అడ్డుకుంటున్న పోలీసులు

సంజయ్ వ్యాఖ్యలపై మంటలు!

- కవితపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణుల ఆందోళనలు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మహిళా నేతలు
- అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో రాజ్‌భవన్ వద్ద ధర్నా.. ఉద్రిక్తత
- రాష్ట్రవ్యాప్తంగా బండి సంజయ్‌పై కేసులు.. దిష్టిబొమ్మల దహనాలు
- సంజయ్ వ్యాఖ్యలపై విచారణ చేయాలని డీజీపీని ఆదేశించిన రాష్ట్ర మహిళా కమిషన్

- వివరాలు 2లో ▶



తోడు దొంగలు

మార్గదర్శి కేసులో
A1 ఏ-1 రామోజీరావు
A2 ఏ-2 శైలజా సీఐడీ ఎఫ్ఐఆర్

- యథేచ్ఛగా అక్రమాలు, ఆర్బీఐ నిబంధనలు బేఖాతరు
- రశీదు రూపంలో అక్రమంగా డిపాజిట్ల సేకరణ
- చిట్ ఫండ్ చట్టం నిబంధనల ఉల్లంఘన
- చందాదారుల సొమ్ము అక్రమార్జనకు మళ్లింపు
- స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ తనిఖీల్లో వెల్లడి
- ఆ శాఖ ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు

రాష్ట్ర వ్యాప్తంగా మార్గదర్శి కార్యాలయాల్లో సోదాలు..

నరసరావుపేట, ఏలూరులో పారిపోయిన మేనేజర్లు

సాక్షి, అమరావతి: ఈనాడు రామోజీరావుకు చెందిన మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంసీఎఫ్‌పీఎల్) అక్రమాల బండారం బట్టబయలైంది. రిజర్వ్ బ్యాంకు నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ చందాదారుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్న అరాచకం ఆట కట్టింది. చిట్‌ఫండ్ చట్టాన్ని తుంగలో తొక్కేస్తూ రామోజీ సాగిస్తున్న అవినీతి ఆధారాలతో సహా నిరూపితమైంది. కొన్ని నెలల క్రితం స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు ఆ సంస్థ కార్యాలయాల్లో నిర్వహించిన సోదాలతో అక్రమాల డొంక కదిలింది. దీనిపై ఆ శాఖ అధికారులు ఫిర్యాదు చేయడంతో సీఐడీ రంగంలోకి దిగడంతో రామోజీరావు అవినీతి సామ్రాజ్యం బాగోతం మొత్తం బహిర్గతమైంది. చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఆ సంస్థపై సీఐడీ అధికారులు శనివారం కేసు నమోదు చేశారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ చైర్మన్ రామోజీరావు ఏ-1గా, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీ, రామోజీ పెద్ద కోడలు శైలజ ఏ-2గా, మార్గదర్శి చిట్ ఫండ్స్ బ్రాంచి మేనేజర్లను ఏ-3గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. వారిపై సెక్షన్లు 120(బి), 409, 420, 477(ఎ) రెడ్‌విత్ 34 సీఆర్‌సీపీ కింద కేసు నమోదు చేశారు. ఏపీ ఆర్థిక సంస్థల డిపాజిట్‌దారుల హక్కుల పరి రక్షణ చట్టం–1999, చిట్ ఫండ్ చట్టం–1982 కింద కూడా కేసు నమోదు చేసినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

చందాదారుల హక్కులకు విఘాతం

మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థ బ్రాంచి కార్యాలయాల్లో రాష్ట్ర స్టాంపులు-

మిగతా 10వ పేజీలో



భట్టి పాదయాత్ర @1,365 కిలోమీటర్లు..

- బోథ్ నియోజకవర్గంలోని పిప్రి గ్రామం నుంచి ఈ నెల 16న ప్రారంభం
- 91 రోజులు, 39 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఏడు ఉమ్మడి జిల్లాల మీదుగా..
- ఖమ్మం నియోజకవర్గంలో జూన్ 15న భారీసభతో ముగింపు
- హాథ్ సే హాథ్ జోడో యాత్రల షెడ్యూల్ ప్రకటించిన కాంగ్రెస్

- వివరాలు 5లో ▶



అమిత్‌షాకు ఘనంగా స్వాగతం

- శనివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కేంద్ర హోంమంత్రి
- నేడు సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే పరేడ్‌కు హాజరు

- వివరాలు 2లో ▶

సర్కార్ సర్జరీ..సూపర్

- క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కేరాఫ్‌గా ప్రభుత్వాస్పత్రులు
- కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యం.. గత తొమ్మిదేళ్లలో 1,539 కిడ్నీ, 51 కాలేయ మార్పిడి ఆపరేషన్లు

- 2లో

క్లుప్తంగా...

పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు

సంజయ్‌కి ఎర్రబెల్లి హెచ్చరిక



సాక్షి ప్రతినిధి, వరంగల్: 'బండి సంజయ్ నీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి. తెలంగాణ ప్రజలు నీకు తగిన బుద్ధి చెబుతారు'అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. శనివారం చీఫ్‌విప్ వినయ భాస్కర్, ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, నరేందర్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల కోసం కవిత ఉద్యమించడాన్ని జీర్ణించుకోలేక ఈడీతో దాడులు చేస్తోందని మండిపడ్డారు.

సంజయ్ క్షమాపణ చెప్పాలి



సాక్షి, హైదరాబాద్: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి డిమాండ్ చేశారు. సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టని ఒక ప్రకటనలో ఖండించారు. మహిళా ఎమ్మెల్సీని అవమానపరిచే విధంగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకులవి చిల్లర రాజకీయాలు

బీజేపీ నేత డీకే అరుణ



సాక్షి, హైదరాబాద్: ఎమ్మెల్సీ కవితపై ఈడీ చేస్తున్న విచారణ నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు నిర్వహిస్తున్న నిరసనలు, ఆందోళనలను ఆమె తప్పుబట్టారు. తెలంగాణలో మహిళలకు రక్షణ కల్పించలేనందుకు సీఎం కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే తనను లైంగికంగా వేధిస్తున్నారని దళిత మహిళా సర్పంచ్ బోరుమన్నప్పుడు రాష్ట్ర మహిళా కమిషన్, బీఆర్ఎస్ నేతలు ఎక్కడున్నారని అరుణ ప్రశ్నించారు. మహిళా గవర్నర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నోటికి వచ్చిన కూతలు కూస్తే చర్యలు తీసుకోకపోగా అతడికి మండలి విప్ ఇచ్చి అందలం ఎక్కించారని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళ అంటే కేవలం సీఎం కూతురు కవిత మాత్రమే కాదనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

'తెలంగాణ యాసనే సంజయ్ ఉపయోగించారు'

సాక్షి, హైదరాబాద్: దొంగసారా వ్యాపారంతో ఎమ్మెల్సీ కవిత తెలంగాణ మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే, బీఆర్ఎస్ నాయకులు నిరసనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ఏమిటని బీజేపీ జాతీయ మహిళామోర్చా నాయకురాలు ఆకుల విజయ ప్రశ్నించారు. వేరే రాష్ట్రంలో దొంగసారా వ్యాపారం చేసిన వారిని దొంగ అనక ఎవరైనా ముద్దు పెట్టుకుంటారా అని నిలదీశారు. కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలంగాణ భాష, యాసను ఉపయోగించారే తప్ప అవి అనుచిత వ్యాఖ్యలు కావని ఆమె స్పష్టంచేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందనే అర్థంతో సంజయ్ ఆ వ్యాఖ్య చేశారన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ దొంగ సారా కేసులో ఇరుక్కుని మహిళాలోకానికి మచ్చ తెచ్చే పరిస్థితిని కవిత తీసుకొచ్చారని విమర్శించారు. మద్యం వ్యాపారంలో దొంగతనం బయటపడినందున ఈడీ విచారణకు పిలిచిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు మరచిపోతే ఎలా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ మాట్లాడుతూ సంజయ్ వ్యాఖ్యలను భూతద్దంలో చూపుతూ వివాదాస్పదం చేసే ప్రయత్నం సరికాదన్నారు. గతంలో మహిళలను కించపరుస్తూ కొందరు బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడినపుడు అధికారపార్టీ నేతలు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.

ఇదండీ జగత్



.. కక్కుర్తి పడి ఎందుకు తీసుకున్నార్సార్!

సాక్షి సిటీ డెస్క్

భాగ్యనగరంలోని ప్రభుత్వాస్పత్రులు ఆధునిక చికిత్సలకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానా'కు అనే స్థాయి నుంచి 'పోదాం పద సర్కారు దవాఖానాకు' అనే దశకు చేరుకున్నాయి. కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా క్లిష్టమైన ఆపరేషన్లను సైతం చేస్తూ రోగులకు పునర్జన్మనిస్తున్నాయి. నిష్ణాతులైన వైద్య బృందాలతో ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆస్పత్రుల్లో కొంతకాలంగా అరుదైన ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయి. ఉస్మానియా, గాంధీల్లో పూర్తి ఉచితంగా నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా తక్కువ మొత్తంలో ఆపరేషన్లు చేస్తున్నారు. కుటుంబసభ్యుల అవయవదానం, జీవన్‌దాన్ ద్వారా రోగులకు శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. వాటిల్లో కొన్నింటిపై 'సాక్షి'ప్రత్యేక కథనం.



క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కేరాఫ్‌గా ప్రభుత్వాస్పత్రులు

- కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యం
- గత తొమ్మిదేళ్లలో 1,539 కిడ్నీ, 51 కాలేయ మార్పిడి ఆపరేషన్లు
- ఉస్మానియాలో అరుదైన కాలేయ వ్యాధికి చెక్
- ఇలాంటి వ్యాధి ప్రపంచంలోనే నాలుగోది, దేశంలో మొదటిది
- నిమ్స్‌లోనూ అప్రతిహతంగా ఆపరేషన్లు

సర్కార్ సర్జరీ.. సూపర్



8 నెలల చిన్నారికి అరుదైన వైద్యం

జగిత్యాల జిల్లాకు చెందిన నారాయణ, ప్రేమలత దంపతులది మేనరిక వివాహం. వారి 8 నెలల పాప నిస్ సిండ్రోమ్ అనే అరుదైన కాలేయ సంబంధిత వ్యాధితో నిలోఫర్‌కు వెళ్లగా అక్కడి వైద్యులు ఉస్మానియాకు వెళ్లమన్నారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి పాపకు పునర్జన్మను ప్రసాదించారు. ఇలాంటి వ్యాధి ప్రపంచంలోనే నాలుగోది కాగా, భారత్‌లో మొదటిదని వైద్యులు తెలిపారు. లక్షలు ఖరీదుచేసే ఆపరేషన్‌ను రూపాయి కూడా తీసుకోకుండా 28 మంది వైద్యులు దాదాపు 18 గంటలపాటు సర్జరీ పూర్తి చేసి తమ పాపకు మళ్లీ జీవం పోశారని ఆ చిన్నారి తల్లి పేర్కొంది.

దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆస్పత్రిలో..



బోరబండకు చెందిన మల్లెల వాణి కాలేయంలో కుడివైపు పెద్ద కణితితో బాధపడుతోంది. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తే దాదాపు రూ.15 లక్షలు ఖర్చవుతాయనడంతో ఆమె ఉస్మానియాకు వెళ్లింది. సాధారణంగా ఎడమ వైపు కణితి ఏర్పడే అవకాశం ఉండగా వాణికి కుడి వైపు ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. లాపరోస్కోపీ ద్వారా శస్త్రచికిత్సను పూర్తి చేయడంతో రోగి వారంలోనే కోలుకుంది. ఓ ప్రభుత్వాస్పత్రిలో ఇలాంటి సర్జరీ చేయడం దేశంలోనే తొలిసారని వైద్యులు తెలిపారు. రోజువారీ పని చేసుకుంటూ జీవిస్తున్న తనకు ఆపరేషన్ ఉచితంగా చేయడం పూర్వజన్మ సుకృతమని వాణి పేర్కొంది.

ఆరోగ్యశ్రీతో గుండె మార్పిడి

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నర్సింహులు కుమారుడు వరుణ్‌తేజ్ ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఓ కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులు ఆ స్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వరుణ్‌తేజ్ గుండెజబ్బుతో బాధపడుతున్నట్లు గుర్తించారు. హైదరాబాద్‌కు వస్తే ఆపరేషన్ చేస్తామనడంతో కుటుంబసభ్యులు వరుణ్‌ను తీసుకెళ్లారు. ఒక్కరోజుకే అక్కడ రూ.10 వేలు ఖర్చవడంతో బంధువుల సలహా మేరకు వారు నిమ్స్‌ను ఆశ్రయించారు. కార్డియో థొరాసిక్ విభాగం వైద్యులు వరుణ్‌తేజ్‌కు ఆరోగ్యశ్రీ కింద గత నెల 28న గుండె మార్పిడి ఆపరేషన్ చేశారు. ఆరోగ్యం కుదుటపడటంతో రెండు రోజుల తర్వాత డిశ్చార్జి చేశామని నిమ్స్ సీటీ సర్జన్ విభాగం అధిపతి డాక్టర్ అమరేశ్ మాలెంపాటి తెలిపారు.

2 నెలల్లో 70 కిలోలు తగ్గింపు



గుడిమల్కాపూర్‌కు చెందిన శివరాజ్‌సింగ్ కుమారుడు మునీందర్‌సింగ్ ఐదేళ్ల ప్రాయం నుంచి అధిక బరువుతో ఇబ్బందిపడుతున్నాడు. 23 ఏళ్లకు దాదాపు 220 కిలోలతో నడవలేని స్థితికి చేరాడు. కుటుంబసభ్యులు అతడిని ఉస్మానియాలో చేర్పించారు. చిన్నతనం నుంచే బీపీ, షుగర్, కొలెస్ట్రాల్‌తోపాటు శ్వాస సమస్యలు ఉన్నాయి. ఉస్మానియా వైద్యులు బేరియాట్రిక్ సర్జరీ నిర్వహించారు. 2 నెలల్లోనే దాదాపు 70 కిలోల బరువు తగ్గాడు. 'నన్ను చూసి చాలా మంది హేళన చేసేవారు. ఉచితంగా సర్జరీ చేసిన ఉస్మానియా వైద్యులకు కృతజ్ఞతలు'అని మునీందర్‌సింగ్ సంతోషంగా చెప్పాడు.

ఒకే నెలలో 15 కిడ్నీల మార్పిడి

దేశంలోనే తొలిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏకంగా 15 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను చేసి నిమ్స్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా యురాలజీ, నెఫ్రాలజీ, అనస్థీషియా విభాగాలను మంత్రి హరీశ్‌రావు ఇటీవలే అభినందించారు. 2014 నుంచి ఇప్పటివరకు కిడ్నీ మార్పిళ్లు 839 (నిమ్స్), 700 (ఉస్మానియా) కాలేయ మార్పిళ్లు 25 (నిమ్స్), 26 (ఉస్మానియా) జరిగాయి. నిమ్స్‌లో గుండె (10), ఊపిరితిత్తుల మార్పిడి (01) శస్త్రచికిత్సలు జరిగాయి.

దక్షిణాదిలోకెల్లా రికార్డు..

స్కోలియోసిస్ (గూని)తో ఇబ్బంది పడేవారికి చేసే వెన్నుపూస సర్జరీ చాలా క్లిష్టమైనది. సుమారు 12–14 గంటలు పడుతుంది. ఏమాత్రం పొరపాటు జరిగినా ఆ రోగి రెండు కాళ్లు చచ్చుబడే ప్రమాదముంటుంది. నిమ్స్‌లో మూడేళ్లుగా 200 మందికి ఈ సర్జరీలు చేశారు. గత ఏడాదిలో ఏకంగా 80 సర్జరీలు నిర్వహించి దక్షిణాదిలో రికార్డు సొంతం చేసుకుందని ఆర్థోపెడిక్ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ నాగేష్ తెలిపారు. నిజాం కాలంలో బొక్కల దవాఖానా (ఆర్థోపెడిక్)గా ప్రారంభమైన నిమ్స్ నేడు వేర్వేరు సర్జరీలకు వేదికైందన్నారు. ఏడాదికి హిప్, నీ రీ ప్లేస్‌మెంట్‌లు 350, వెన్నెముక 80, ట్రామా 3వేలు, అంకాలజీ 60 చొప్పున సర్జరీలు నిర్వహిస్తూ తనదైన ప్రత్యేకతను సంతరించుకుంటోందని నాగేశ్ తెలిపారు.

18 గంటలపాటు శ్రమించి..

కర్నూలు జిల్లా అవుకుకు చెందిన ఎక్కలూరు సత్యమయ్య (61) పోస్టల్ శాఖలో రికరింగ్ డిపాజిట్ ఏజెంట్. ఏడాది క్రితం కాళ్లు, చేతులు వాచిపోవడంతో కుటుంబసభ్యులు కర్నూలులోని ఆస్పత్రిలో చూపించారు. అక్కడి వైద్యులు నిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. సత్యమయ్యకు హెపటైటిస్ బి, లివర్ సిర్రోసిస్, కాలేయ కేన్సర్ ఉన్నట్లు నిర్ధారించి కాలేయ మార్పిడి చేయాలన్నారు. వెస్ట్ మారేడుపల్లికి చెందిన అభిజిత్ (20) అనే యువకుడు బ్రెయిన్‌డెడ్ అవడంతో అవయవదానానికి అతడి కుటుంబసభ్యులు అంగీకరించారు. దీంతో నిమ్స్, ఉస్మానియా వైద్యులు సంయుక్తంగా 18 గంటలు శ్రమించి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం సత్యమయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రొఫెసర్ బీరప్ప తెలిపారు.

గాంధీలో స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్



గాంధీలో రూ.35 కోట్లతో స్టేట్‌ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ నిర్మాణపనులు కొనసాగుతున్నాయి. 4 అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ, స్టెప్‌డౌన్, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు ఆరు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. ఒకేచోట గుండె, మూత్రపిండాలు, తుంటి, కీళ్ల మార్పిడి, ఊపిరితిత్తులు, కాలేయం శస్త్రచికిత్సలు, కాక్లియర్ వంటి కృత్రిమ అవయవాల ఏర్పాటుతోపాటు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. రెండోదశలో రొబోటిక్ ఆపరేషన్ థియేటర్, ఇతర అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తాం. –ప్రొ.రాజారావు, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్

టీఎస్‌పీఎస్సీ పరీక్షలు వాయిదా!

▶ మొదటి పేజీ తరువాయి

టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. పరీక్ష నిర్వహణకు ముందే దానికి సంబంధించిన సమాచారాన్ని, పరీక్ష తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఈ క్రమంలో కమిషన్ అధికారుల కంటే ముందుగా ఈ వివరాలను ఎవరో పరిశీలించినట్లు అంచనాకు వచ్చారు. ఈ క్రమంలో ముందుజాగ్రత్తగా పరీక్షను వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అభ్యర్థులకు సంక్షిప్త సమాచార రూపంలో రిజిస్టర్డ్ ఫోన్ నంబర్లకు ఆదివారంనాటి పరీక్ష రద్దు సమాచారాన్ని అందించినట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. దీంతోపాటు ఈ నెల 15, 16వ తేదీల్లో జరగాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలను సైతం వాయిదా వేస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఈ మేరకు శనివారం రాత్రి కమిషన్ ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది.

పోలీసు కేసు నమోదు..

టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్ష నిర్వహణలో హ్యాకింగ్ జరిగినట్లు టీఎస్‌పీఎస్సీ అధికారులు అనుమానిస్తున్నారు. కమిషన్‌కు సంబంధించిన అత్యంత గోప్యతతో కూడిన ఫైళ్లు కంప్యూటర్‌లో తెరిచి ఉన్నట్లు అనుమానించిన అధికారులు తక్షణ చర్యల్లో భాగంగా పరీక్షను వాయిదా వేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదైంది. ఈ క్రమంలో పోలీసు అధికారులు, సైబర్ సెక్యూరిటీస్ విభాగం అధికారులతో కలిసి విచారణ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పరీక్ష నిర్వహించిన తర్వాత సమస్య వెలుగుచూసే కంటే ముందస్తుగా దానిని వాయిదా వేయడం మంచిదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషన్ అధికారులు చెబుతున్నారు.

అంతర్గత విచారణ షురూ..

టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్షకు సంబంధించిన సమాచారం లీకైందనే అనుమానాలపై కమిషన్ అధికారులు అంతర్గత విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఓ సీనియర్ అధికారికి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. మరోవైపు పోలీసులు సైతం ఈ అంశాన్ని సవాలుగా తీసుకున్నట్లు తెలిసింది. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన తదితర అంశాల్లో దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచిన టీఎస్‌పీఎస్సీలో ఇలాంటి అపశ్రుతులు రావడంతో పరపతి దెబ్బతింటుందనే భావనతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనే సంకల్పంతోనే పరీక్షల వాయిదా వేసినట్లు ఓ అధికారి తెలిపారు.



హకీంపేట ఎయిర్‌పోర్టులో కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు శాలువా కప్పి స్వాగతం పలుకుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్

అమిత్‌షాకు ఘనంగా స్వాగతం

శనివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కేంద్ర హోంమంత్రి

నేడు సీఐఎస్‌ఎఫ్ రైజింగ్ డే పరేడ్‌కు హాజరు

సాక్షి, హైదరాబాద్: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శనివారం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఆయనకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ పార్లమెంటరీబోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, సీనియర్ నేతలు డీకే అరుణ, నల్లు ఇంద్రసేనారెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఈటల రాజేందర్, జితేందర్‌రెడ్డి, విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, గరికపాటి మోహన్‌రావు, రఘునందన్‌రావు ఘనంగా స్వాగతం పలికారు. అమిత్‌షా హకీంపేట నుంచి నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (నిసా)కు వెళ్లి రాత్రికి బస చేశారు. ఆదివారం ఉదయం సీఐఎస్‌ఎఫ్ రైజింగ్‌డే పరేడ్‌లో ఆయన పాల్గొంటారు. మధ్యాహ్నం కేరళలోని కొచ్చికి వెళతారు. అయితే పరేడ్‌లో పాల్గొన్న అనంతరం రాష్ట్ర పార్టీ ముఖ్యనేతలు, కోర్‌కమిటీతో అమిత్‌షా భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి.

నోటీసు వస్తే హాజరవుతా..

మహిళా కమిషన్ విచారణపై సంజయ్

సాక్షి, హైదరాబాద్: తనకు రాష్ట్ర మహిళా కమిషన్ నుంచి నోటీసులొస్తే తప్పకుండా విచారణకు హాజరవుతానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. తనకు ఇంకా కమిషన్ నుంచి నోటీసులు అందలేదన్నారు. ఎమ్మెల్సీ కవితను ఉద్దేశిస్తూ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యల అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరిస్తున్నట్టు మహిళా కమిషన్ ప్రకటించింది. దీనిపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. ఈ నివేదిక అందాక కమిషన్ తదుపరి చర్యలు చేపడుతుందని, సంజయ్ హాజరై వివరణ ఇచ్చే అవకాశం ఉందని అధికారవర్గాలు చెప్తున్నాయి.



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ అంజనీకుమార్

నేర నిరూపణలో సాంకేతికత పెరగాలి

డీజీపీ అంజనీకుమార్

సాక్షి, హైదరాబాద్: నేరస్తులకు శిక్షలు పడేలా నేర నిరూపణలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచాలని డీజీపీ అంజనీకుమార్ సూచించారు. ఈ మేరకు సిబ్బందికి అవగాహన పెంచాలని కోరారు. డీజీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో హైకోర్టు అడ్వొకేట్ జనరల్ బి.శివప్రసాద్, ఇతర ప్రభుత్వ ప్లీడర్లతో పలు అంశాలపై చర్చించారు. సమీక్షలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, అడిషనల్ డీజీ లీగల్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మూడు నెలలకోసారి ఈ తరహా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

సంజయ్ వ్యాఖ్యలపై గవర్నర్ స్పందన ఏంటి?

ప్రశ్నించిన తెలంగాణ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితాఇంద్రారెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా స్పందించే గవర్నర్ తమిళిసై ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, సబితాఇంద్రారెడ్డి ప్రశ్నించారు. సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత ఆ రాష్ట్ర పార్టీలో రాజకీయ విలువలు పడిపోయాయని, ఆయన పార్టీ అధ్యక్షుడిగా ఉండటం మహిళల దురదృష్టమని మంత్రులు విమర్శించారు. ఇలాంటి వాళ్లను రాజకీయంగా బహిష్కరించాలని, ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బీజేపీని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలకు చోటు లేదని, సంజయ్ మాట్లాడే ప్రతి మాట వ్యక్తిగతమా లేక బీజేపీ వైఖరా అనేది స్పష్టం చేయాలన్నారు. శనివారం ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు సత్యవతి, సబిత మాట్లాడుతూ మహిళా సమాజం తలదించుకునేలా సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. మహిళారిజర్వేషన్ల కోసం ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో ధర్నా చేపడితే, పోటీగా హైదరాబాద్‌లో ధర్నా ఎందుకోసం చేశారో బీజేపీ నేతలు చెప్పాలన్నారు. ప్రతిపక్షాల నేతలపై ఈడీ, సీబీఐలను వేటకుక్కల మాదిరిగా పంపిస్తారని, వారు భయపడి బీజేపీలో చేరగానే వారి అక్రమాలన్నీ మాఫీ అవుతాయని అన్నారు. ఇవి ఈడీ కేసులు కాదని, మోదీ కేసులని ప్రజలకు తెలుసన్నారు. బీజేపీ పంపే వేటకుక్కలకు తెలంగాణ బిడ్డలు భయపడరని మంత్రులు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను తిట్టడం తప్ప బీజేపీ నేతలు చేసేదేమీ లేదన్నారు.



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్

సంజయ్ వ్యాఖ్యలపై మంటలు!

- కవితపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన మహిళా నేతలు
- అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో రాజ్‌భవన్ వద్ద ధర్నా.. ఉద్రిక్తత
- రాష్ట్రవ్యాప్తంగా బండి సంజయ్‌పై కేసులు.. దిష్టిబొమ్మల దహనాలు
- సంజయ్ వ్యాఖ్యలపై విచారణ చేయాలని డీజీపీని ఆదేశించిన రాష్ట్ర మహిళా కమిషన్





ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, హైదరాబాద్‌లో మేయర్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న మహిళలు

సాక్షి, హైదరాబాద్: ఢిల్లీ మద్యం కుంభకోణంలో విచారణను ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉద్దేశిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సంజయ్ అనుచిత వ్యాఖ్యలపై శనివారం బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలకు దిగాయి. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల సంజయ్ దిష్టిబొమ్మల దహనం, ధర్నాలతో నిరసన వ్యక్తం చేశాయి. హైదరాబాద్‌తోపాటు నిజామాబాద్, సంగారెడ్డి, బంజారాహిల్స్, సూర్యాపేట తదితర ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లలో కేసులు పెట్టాయి. బండి సంజయ్‌కు మహిళలను గౌరవించే సంస్కారం లేదని, ఆయన తీరు మార్చుకోలేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించాయి.

రాజ్‌భవన్ వద్ద ఆందోళన

సంజయ్ వ్యాఖ్యల విషయంగా గవర్నర్ తమిళిసైను కలసి ఫిర్యాదు చేయడానికి ప్రభుత్వ విప్ సునీత, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, పలువురు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు రాజ్‌భవన్‌కు వెళ్లారు. అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో గేటు వద్దే ధర్నాకు దిగారు. బారికేడ్లు నెట్టుకుని లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో బీజేపీకి, మోదీకి, సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్‌భవన్ ఎదుట రాస్తారోకో చేశారు. దీనితో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చివరికి మహిళా నేతలు రాజ్‌భవన్ ప్రహరీకి, బారికేడ్లకు వినతిపత్రాలు అంటించి నిరసన తెలిపారు. ఎవరికి ఏ ఇబ్బందులున్నా రాజ్‌భవన్ గేట్లు తెరిచే ఉంటాయని గవర్నర్ గతంలో చెప్పారని.. ఓ మహిళగా తమ బాధ అర్థం చేసుకుంటారని వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చామని చెప్పారు. ఇద్దరు, ముగ్గురిని లోనికి అనుమతించినా బాగుండేదని, కనీసం గవర్నర్ ఓఎస్డీ వచ్చి వినతి పత్రం తీసుకుని ఉండాల్సిందని పేర్కొన్నారు. గవర్నర్ ఇప్పటికైనా స్పందించి సంజయ్‌తో క్షమాపణ చెప్పించాలనర్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుమారుడు సాయికిరణ్‌యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బాల్కొండలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. వరంగల్‌లో మంత్రి ఎర్రబెల్లి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. కాజీపేట, సుబేదారి పోలీస్‌స్టేషన్లలో సంజయ్‌పై ఫిర్యాదులు చేశారు. నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో, సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మంచిర్యాల, నర్సాపూర్, బెల్లంపల్లి, దేవరకొండ, నారాయణపేటలలో ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, మదన్‌రెడ్డి, చిన్నయ్య, రవీంద్రకుమార్, రాజేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

వ్యక్తిగతంగా హాజరు కావాలి!

సంజయ్‌కి మహిళా కమిషన్ నోటీసులు

బండి సంజయ్ వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఈ అంశాన్ని సూమోటోగా తీసుకుని.. బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించింది. మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ వ్యాఖ్యలను కమిషన్ తీవ్రంగా పరిగణిస్తోందని, వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆయనను ఆదేశించనున్నట్టు తెలిపారు. సంజయ్ వ్యాఖ్యలపై విచారణ చేయాలని డీజీపీని ఆదేశించారు.

సంజయ్‌పై కేసు నమోదు

బంజారాహిల్స్ (హైదరాబాద్): బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ఫిర్యాదు మేరకు ఐపీసీ 354ఏ, 504, 509 సెక్షన్ల కింద కేసు నమోదుచేసినట్టు పోలీసులు తెలిపారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ నాయకుడు చెట్లపల్లి రాంచందర్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్, పలువురు మహిళా నేతలు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున నల్లగొండ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డికి లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఆలయాధికారి

స్వర్ణ తాపడానికి హైకోర్టు జడ్జి విరాళం

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి విమాన గోపురానికి స్వర్ణ తాపడం కోసం రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి రూ.1,00,116 విరాళం అందజేశారు. జస్టిస్ అభిషేక్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఉదయం యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్ఠా అలంకార మూర్తులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విమాన గోపురం స్వర్ణ తాపడానికి జస్టిస్ అభిషేక్‌రెడ్డి ఆలయాధికారులకు విరాళం అందజేశారు.

పీజీ వైద్య విద్యార్థులకు డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం

సాక్షి, హైదరాబాద్: జాతీయ మెడికల్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా పీజీ వైద్య విద్యార్థులకు డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం(డీఆర్‌పీ) నిర్వహిస్తున్నట్లు వైద్య విద్య సంచాలకుడు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా 2021–2022 బ్యాచ్ పీజీ విద్యార్థులు ఈనెల 20వ తేదీ నుంచి 3నెలల పాటు ఒక్కో విడత డీఆర్‌పీలో పాల్గొనాల్సి ఉంటుందని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు, ఆస్పత్రుల కేటాయింపు అంతా వైద్య విద్య సంచాలకుని కార్యాలయం విడుదల చేస్తుందని వివరించారు. ఈమేరకు ఉత్తర్వులు రాష్ట్రంలోని వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్లకు పంపుతున్నట్లు పేర్కొన్నారు.

కమ్యూనికేషన్ ఎస్‌ఐ రాతపరీక్షకు 79% హాజరు

సాక్షి, హైదరాబాద్: యూనిఫాం సర్వీసెస్ కొలువుల భర్తీలో భాగంగా శనివారం నిర్వహించిన ఐటీ, కమ్యూనికేషన్ ఎస్‌ఐ రాత పరీక్షకు 78.87 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పోస్టు తుది రాతపరీక్షకు 4099 మంది అభ్యర్థులకు 3233 మంది హాజరైనట్లు తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్పీఆర్బీ) చైర్మన్ వీవీ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం నిర్వహించిన ఫింగర్‌ప్రింట్ బ్యూరో ఏఎస్‌ఐ తుది రాతపరీక్షకు 2008 మంది అభ్యర్థులకు 1526 మంది హాజరైనట్లు వెల్లడించారు. అభ్యర్థులందరికీ బయోమెట్రిక్ విధానంలో హాజరు తీసుకున్నట్లు తెలిపారు. రెండు తుది రాత పరీక్షల ప్రాథమిక కీని త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

అప్రమత్తతే అత్యంత కీలకం

జ్వరాలు, శ్వాసకోశ వ్యాధులపై ఏమాత్రం అలసత్వం వద్దు

- కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా జ్వరాలు, శ్వాసకోశ వ్యాధుల పెరుగుదల
- క్షేత్రస్థాయిలో వైద్యులు, సిబ్బంది చురుకుగా స్పందించాలి
- కోవిడ్ కేసులు తగ్గినా టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీట్మెంట్, వ్యాక్సినేషన్ మరవద్దు
- రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ



సాక్షి, హైదరాబాద్/న్యూఢిల్లీ: ఇన్‌ఫ్లూయెంజా లైక్ ఇల్‌నెస్ (ఐఎల్ఐ), సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇల్‌నెస్ (ఎస్ఏఆర్ఐ)... గత కొంత కాలంగా వైద్య పరిభాషలో తరచుగా వినియోగిస్తున్న పదాలివి. ఆస్పత్రుల్లో జ్వరం, తీవ్ర శ్వాసకోశ సమస్యలకు సంబంధించిన కేసులు వేగంగా పెరుగుతున్నాయి. సీజన్ మార్పు నేపథ్యంలో జ్వరాలు, జలుబు, దగ్గు లక్షణాలు రావడం సహజమే అయినప్పటికీ ప్రస్తుతం వీటి తీవ్రత కాస్త ఎక్కువగా ఉంటోంది. వైరస్ ప్రభావంతో వస్తున్న ఈ సమస్యలను ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. వైద్యుల సహకారాన్ని తీసుకోవాలని, ప్రభుత్వ వైద్య సేవలను విస్తృతం చేసిన క్రమంలో ఆస్పత్రులకు వెళ్లి చికిత్స పొందాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ హెచ్చరిస్తోంది. ఈ మేరకు దేశంలోని రాష్ట్రాలను అప్రమత్తం చేస్తూ ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేసింది.

జాగ్రత్తలు తప్పనిసరి...

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐఎల్ఐ, ఎస్ఏఆర్ఐ కేసులు వేగంగా వృద్ధి చెందుతున్నాయి. రాష్ట్రాల వారీగా వచ్చిన నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తే వీటి పెరుగుదల స్పష్టమవుతోంది. ఈ క్రమంలో ఇటీవల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ సభ్యులు, సంబంధిత శాఖలు, సంస్థలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. దేశవ్యాప్తంగా పరిస్థితులను సమీక్షించిన అనంతరం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్రాలకు పలు అంశాలపై సూచనలు చేసింది. తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల్లోనూ ఈ అంశాలను ప్రస్తావిస్తూ తక్షణ చర్యలను సూచించింది. తాజాగా నమోదవుతున్న జ్వరాలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు కారణం హెచ్1ఎన్1, హెచ్3ఎన్2 వైరస్ ప్రభావం ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వైరస్ ప్రభావంతో వస్తున్న వ్యాధులు ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలున్నవారు వెంటనే వైద్యుడి సంరక్షణలో జాగ్రత్తలు పాటించి చికిత్స పొందాలని చెపుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులున్న వారిపై ఈ వైరస్ ప్రభావం అధికంగా ఉండటంతో వారు మరింత జాగ్రత్తగా ఉండాలి. వైరస్ సోకిన వ్యక్తులతో మెదిలే సమయంలో మాస్కులు ధరించడంతో పాటు భౌతికదూరం పాటించడం, చేతులు క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం లాంటి చర్యలు తప్పకుండా తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సూచనలు జారీ చేసింది.

కోవిడ్–19 జాగ్రత్తలు మరవద్దు..

దేశవ్యాప్తంగా కోవిడ్ కట్టడిలో ఉన్నా.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వ్యాధుల తీరును పరిశీలిస్తే కోవిడ్ కేసుల పెరుగుదలకు అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీట్మెంట్, వ్యాక్సినేషన్ అంశాలను తప్పకుండా పాటించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. జ్వరాలు, శ్వాస సంబంధిత వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించాలని, జాగ్రత్త చర్యలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచాలని, వైద్య పరికరాల పనితీరును సరిచూసుకోవాలని కోరింది. ఆక్సిజన్ వసతులను పునఃసమీక్షించుకోవాలని స్పష్టం చేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు అన్ని రకాల ఆస్పత్రులను సన్నద్ధం చేయాలని ఆదేశించింది. కాగా, 'గత కొన్ని నెలలుగా కోవిడ్–19 కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, కొన్ని రాష్ట్రాల్లో కోవిడ్ టెస్ట్ పాజిటివిటీ రేట్ క్రమంగా పెరుగుతుండటం తక్షణమే పరిష్కరించాల్సిన అంశం' అని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ శనివారం రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కొత్తగా నమోదవుతున్న కేసులు తక్కువగానే ఉంటున్నా, కోవిడ్ కట్టడికి ఐదంచెల వ్యూహం అమలుపై అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. ఇన్‌ఫ్లూయెంజా ఏటా సీజనల్‌గా వ్యాప్తి చెందేదే అయినప్పటికీ ప్రత్యేకమైన వాతావరణ పరిస్థితులు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, ఎక్కువ మంది జనం ఒకే చోట గుమికూడటం వంటి కారణాలతో హెచ్1ఎన్1, హెచ్3ఎన్2 వంటి కేసులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

70 లక్షలు దాటిన కంటివెలుగు పరీక్షలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. జనవరి 19వ తేదీన ప్రారంభమైన కంటివెలుగు కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 70,02,290 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ వివరించింది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి గ్రామం, ప్రతి మున్సిపల్ వార్డులో కంటి పరీక్షల శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 12,29,098 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ వెల్లడించింది.

పాత బస్తీలో ఖేలో భారత్ క్రీడలు

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించిన బీజేపీ నేత లక్ష్మణ్



ఖేలో భారత్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నేత లక్ష్మణ్

సాక్షి, హైదరాబాద్: యువత మత్తు పదార్థాలకు అలవాటు పడటం అనేక అనర్థాలకు దారి తీస్తోందని, ఈ పరిస్థితి తెలంగాలో మరింత దారుణంగా ఉందని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచడం ద్వారా వారిని ఈ మహమ్మారి నుంచి రక్షించే అవకాశం ఏర్పడుతుందన్నారు. కబడ్డీ, ఖోఖో వంటి గ్రామీణ క్రీడలకు మరింత మద్దతు, ప్రోత్సాహం కల్పించాలని ప్రధాని మోదీ ఆదేశించారన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎంపీలు విధిగా 'ఖేలో భారత్' క్రీడలు నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో ఖేలో భారత్, జీతో భాగ్యనగర్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించి, పోస్టర్‌ను విడుదల చేశారు. ఏప్రిల్‌లో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, క్రికెట్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్‌లో ఇప్పుడు రిజిస్ట్రేషన్ మొదలు పెడుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు పాపారావు, బండారి రాధిక, అనంత కృష్ణ పాల్గొన్నారు.



మూఢత్వము చేత బుద్ధి మాటలకిక చెవియొగ్గలేని ముసలి రాజుకంటె బీదవాడైన జ్ఞానవంతుడగు చిన్న వాడే శ్రేష్ఠుడు.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, **తిథి:** బ. పంచమి రా.7.38 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** స్వాతి ఉ.6.23 వరకు, తదుపరి విశాఖ, **వర్జ్యం:** ప.11.55 నుండి 1.29 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.31 నుండి 5.16 వరకు, **అమృతఘడియలు:** రా.9.22 నుండి 10.57 వరకు.

సూర్యోదయం : 6.15
సూర్యాస్తమయం : 6.05
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

కరణ్ సింగ్ (సీనియర్ మోస్ట్ లీడర్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

లోకం మనల్ని పూర్తిగా పట్టించుకోవడం మానేసినప్పుడు లోకానికి మనం ఏదైనా కొత్తగా చేసి చూపించాలన్న తపన మన లోలోపల ఎందుకని అంత అర్థరహితంగా రేయింబవళ్లూ జ్వలిస్తూ ఉంటుంది?!

"ఇదిగో.. చాణక్యపురిలోని న్యాయ్‌మార్గ్‌లో ఉన్న 'మానస సరోవర్-3' లో నేనింకా జీవించే ఉన్నాను.." అని లోకానికి గుర్తు చేయడానికా? లేదంటే, లోకం మనల్ని నిర్దయగా పట్టించుకోవడం మానేయడం వల్ల కాలం మనకు సమకూర్చిన అమూల్యమైన సమయాన్ని అంతకంతా సద్వినియోగం చేసి, ఆ సద్వినియోగ ఫలాన్ని లోకానికంతటికీ ప్రదర్శనకు పెట్టాలన్న ప్రతీకార భావన మనల్ని కొద్దిపాటిగానైనా స్థిమితంగా ఉండనివ్వక పోవడం వల్లనా? కారణం ఏదైనా నేనొక పొరపాటైతే చేశాను!

తొంభై రెండేళ్ల వయసులో ఒక మనిషి పొరపాటు పని చేస్తే ఏమనుకోవాలి? ఏమైనా అనుకోవచ్చు. చూపు సన్నగిల్లిందని, మాట మెత్తబడిందని, వినికిడి మందగించిందనీ, ఆలోచన పలచనయ్యిందనీ.. ఏదైనా



అనుకోవచ్చు. కానీ ఇవన్నీ కూడా నాలో చక్కగా పనిచేస్తూ ఉన్నప్పటికీ నేనెందుకు పొరపాటు చేసినట్లు?!

తొంభై ఏళ్లు దాటిన వయసంటే.. నిరక్షరాస్యుడిని సైతం వేదవ్యాసుడిగా మార్చేసేటంతటి జీవితం! మరి ఇతిహాసాలను, ఉపనిషత్తులను అధ్యయనం చేసిన మనిషి ఇంకెంతలా మారి ఉండాలి! అసలు పొరపాటన్నదే చేయలేనంతగా కదా. కానీ నేను చేశాను. తొంభై రెండేళ్ల వయసుండీ; ఇతిహాసాలను, ఉపనిషత్తులను చదివి ఉండీ, పుస్తకం రాయడం అనే ఒక పెద్ద పొరపాటు చేశాను! పుస్తకం రాస్తున్నప్పుడు అనిపించ లేదు. పుస్తక ఆవిష్కరణప్పుడు అనిపించింది.. రాసి పొరపాటు చేశానని. ముండకోపనిషత్తుపై నేను రాసిన ఆ పుస్తకాన్ని ఆవిష్కరించింది గౌరవ భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్.

"ధన్‌ఖడ్‌జీ.. నేనొక పుస్తకాన్ని రాశాను. ఆ పుస్తకాన్ని మీరే ఆవిష్కరించాలి.." అని మొదట నేను ఫోన్ చేసి చెప్పినప్పుడు ధన్‌ఖడ్.. పుస్తకం పేరేమిటని అడగలేదు!

"ధన్‌ఖడ్‌జీ.. మీరు అనుమతిస్తే కనుక నా పుస్తకం పేరేమిటో కూడా మీకు ఇప్పుడే తెలియజేయాలని నేను ఆశపడుతున్నాను.." అన్నాను. అప్పుడైనా ఆయన "సరే, చెప్పండి.." అనలేదు!

ఉపరాష్ట్రపతి నివాస్‌లో పుస్తకావిష్కరణ జరిగింది. "పుస్తకం బాగుంది కరణ్‌జీ.. 'ముండకోపనిషత్తు' పైన కదా రాశారు.." అన్నారు ధన్‌ఖడ్.. పేజీలను తిరగేస్తూ.

ముండకోపనిషత్తులో కాంగ్రెస్ పార్టీ గురించి ఉండదు. రాహుల్‌గాంధీ అసలే ఉండరు. 'సత్యమేవ జయతే' అని మాత్రమే చెబుతుంది ముండకోపనిషత్తు.

కానీ ధన్‌ఖడ్ రాహుల్‌గాంధీ గురించి మాట్లాడారు! రాహుల్ లండన్ వెళ్లి ఇండియా పార్లమెంటును విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. "ఇప్పుడు కూడా నేను మౌనంగా ఉంటే రాజ్యాంగ విలువల్ని ఎవరు కాపాడతారు?" అని అడిగారు! "పార్లమెంటుకు వ్యతిరేకంగా సాగుతున్న ఈ దుష్ప్రచారాన్ని ఎలా విస్మరించగలను?" అని అన్నారు.

నా పుస్తకావిష్కరణకు నేను ధన్‌ఖడ్‌ను ఎంచుకుంటే, రాహుల్‌పై మండిపడేందుకు ధన్‌ఖడ్ నా పుస్తకావిష్కరణను ఎంచుకున్నారా?! ఐనా పుస్తకం రాయడం అనే పొరపాటును నేనెందుకు చేసినట్లు!!

1967లో నేను కాంగ్రెస్‌లో చేరాను. ఇప్పుడూ కాంగ్రెస్‌లోనే ఉన్నాను. కానీ కాంగ్రెస్‌కు నేనేమీ కాను. వర్కింగ్ కమిటీ లోనూ లేను. నన్నెవరూ ఏదీ అడగరు. ఏదీ నాకు చెప్పరు. పార్టీలో నేనిప్పుడు ఒక జీరో.

పార్టీ నన్ను పూర్తిగా పట్టించుకోవడం మానేసిందని చెప్పి పార్టీకి నేనేదైనా కొత్తగా చేసి చూపించాలని తపించడం వల్లనే పుస్తకం రాయడం అనే ఇంత పెద్ద పొరపాటు నా వల్ల జరిగి ఉంటుందా?!

తిరుగులేని తీర్పు

ఎన్నికల కమిషన్(ఈసీ) ఎంపిక ప్రక్రియపై సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మరింతగా స్వతంత్ర ఎన్నికల కమిషన్‌కి హామీనిస్తుంది. ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన స్వతంత్ర ఎంపిక కమిటీ ఏర్పాటు వల్ల ఈసీ ప్రస్తుత ఎంపిక పద్ధతిని సరిచేయడమే కాకుండా ఎంపిక ప్రక్రియకు పవిత్రతను జోడిస్తుంది.

సందర్భం



కాళీశ్వరం రాజ్

దీనిని ఇప్పుడు మనం తప్పుపట్టలేని విధంగా ప్రకటిద్దాం: దాదాపు ప్రతి రాజకీయ సమస్య కూడా న్యాయస్థానం పరిధిలోకి వస్తున్న సమయంలో దేశంలో రాజకీయ అధికారానికి సంబంధించి అత్యంత శక్తిమంతమైన కేంద్రంగా భారత సర్వోన్నత న్యాయస్థానం కొనసాగుతోంది. ఎన్నికల కమిషన్ ప్రధాన అధికారి, ఇతర కమిషనర్ల ఎంపిక కోసం తటస్థ విభాగం ఏర్పాటు అనేది అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో వచ్చిన ప్రధాన ఉపశమనం. న్యాయవ్యవస్థ క్రియాశీలతా యుగాన్ని ఈ తీర్పు పునరుద్ధరించింది. గతంలో జరిగిన విధంగా కేంద్ర ప్రభుత్వంలో బలహీన సంకీర్ణంలోని తప్పులకు వ్యతిరేకంగా కాకుండా, బలవంతుడైన కార్యనిర్వాహకుడికి వ్యతిరేకంగా ఈసారి సుప్రీంకోర్టు వ్యవహరించింది.

పిటిషనర్ల వాదంలోని ప్రధానాంశం ఏమిటంటే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(2) ప్రకారం సీఈసీ (ప్రధాన ఎన్నికల కమిషనర్), ఈసీ (ఎన్నికల కమిషనర్)ల ఎంపిక రాష్ట్రపతి ద్వారా జరుగుతున్నప్పటికీ, దానికి నిర్దిష్టంగా ప్రకటించిన చట్టం ప్రాతిపదికగా ఉండాలన్నదే. అయినప్పటికీ దీనికి సంబంధించి పార్లమెంటులో ఎలాంటి చట్టాన్నీ తీసుకురాలేదు. ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకుని, సీఈసీ, ఈసీల ఎంపిక విషయంలో కేంద్రం మినహాయింపు పొందుతోంది. అధికారంలో ఉన్నవారికి, తమను ఎంపిక చేసుకున్న వారి అభిమతానికి అనుకూలంగా వ్యవహరించడం సీఈసీకి, ఈసీ సభ్యులకు పరిపాటిగా మారింది. అందువల్లే ప్యానెల్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని హామీ ఇచ్చేందుకు సీఈసీ, ఈసీల నియామకం విషయంలో స్వతంత్ర సంస్థను ఏర్పర్చాలని పిటిషనర్లు ఉన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

రాజ్యాంగ నియమంతో మరొక సమస్య కూడా ఉంది. ఆర్టికల్ 324(5) నియమం ప్రకారం, సీఈసీ తొలగింపునకు వ్యతిరేకంగా ప్రత్యేక రక్షణ కూడా ఉంటుంది. ఇతర ఈసీ సభ్యులకు ఇలాంటి రక్షణను కల్పించలేదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలో మినహా, ఎన్నికల ప్రధాన కమిషనర్ తొలగించకూడదని ఈ నియమం పేర్కొంది. వాస్తవంగా దీని అర్థం ఏమిటంటే సీఈసీని పార్లమెంట్ అభిశంసించే మార్గం ద్వారా మాత్రమే తొలగించవచ్చు. ఇది కష్టమే కావచ్చు కానీ అసాధ్యమని చెప్పలేము. సీఈసీ నియామకం తర్వాత ఆయన సర్వీస్ నియమాలు తనకు అననుకూలతను తీసుకురాకూడదని ఈ నియమమే చెబుతోంది. పక్షపాతం లేదా, ఆశ్రిత పక్షపాతం ద్వారా సీఈసీ ఎంపికలో ఉల్లంఘన జరిగినప్పుడు సీఈసీకి మంజూరు చేసిన ఈ రక్షణ ఛత్రాన్ని నష్టపోవలసి ఉంటుంది. పైగా, సీఈసీ పదవీకాలంలో ఉండగా రక్షణ లేదా భద్రతను కోరుతున్నట్లయితే, సీఈసీపై ఇతర ఈసీ సభ్యులు మరింతగా అనుమానించవచ్చు. ఈ భయాందోళనలనే పిటిషనర్లు సుప్రీంకోర్టు ముందు వెలిబుచ్చారు.

సీఈసీని ఎంపిక చేయడానికి ప్రధాన మంత్రి, లోక్‌సభలో అతిపెద్దపార్టీకి చెందిన ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌తో కూడిన స్వతంత్ర కమిటీని ఏర్పర్చడం అంటే నిలకడైన ప్రజాస్వామ్యం వైపు పెద్ద ముందంజగా భావించాలి. ఆర్టికల్ 342లోని ఖాళీ అనేది ప్రజాస్వామిక వాతావరణానికి చాలా అవసరం. అందుకే దానిపై ఎలాంటి ఉత్తరువు, సూచన ద్వారా ఆ ఖాళీని ఆక్రమించాలని రాజ్యాంగ సభ భావించలేదు. ఆ ఖాళీని భవిష్యత్ పార్లమెంటుకే వదిలేశారు. ప్రజాస్వామిక చట్టబద్ధతకి చెందిన గొప్ప లక్షణంతో ఈ సమస్యను ఎన్నికయ్యే పార్లమెంట్ చట్టబద్ధం చేస్తుందని భావించారు. అది రాజ్యాంగ ఆకాంక్షగానే తప్ప ఖాళీగా ఎప్పుడూ ఉండలేదు. ఏమైనప్పటికీ దాన్ని ఎవరూ పూరించలేదు. ఫలితంగా, సీఈసీలను ఈసీలను ఎంపిక చేసి నియమించే అధికారాన్ని కార్యనిర్వాహక వర్గమే ఆస్వాదిస్తూ వచ్చింది. దీనివల్ల ఏర్పడిన ముఖ్యమైన భయాల్లో ఒకటి... పాలకపార్టీకి అనుకూలంగా కమిషన్‌ని పాక్షిక పునాదులపై నిర్వహించడమే. రాజ్యాంగ మౌనం ప్రయోజనకరమైనది, భావనాత్మకమైనది, ప్రజాస్వామికమైనదిగా ఉండేది. అదే పార్లమెంటు విషయానికి వస్తే మార్మికంగా, దుస్సాహసికంగా, అప్రజాస్వామికంగా ఉండేది. అయితే మార్చి 2న వెలువరించిన తీర్పు ద్వారా ఉన్నత న్యాయస్థానం దీన్ని సరిచేసింది.

సీఈసీ, ఈసీ క్రియాత్మక స్వయంప్రతిపత్తి వారు ఎంపికైన ప్రక్రియతో ప్రత్యక్ష అనుసంధానం కలిగి ఉంటుంది. ఎన్నికల రూపంలోని నిరంకుశత్వంలో అనేక విధాలుగా పోల్ ప్యానెల్‌పై కార్యనిర్వాహకవర్గానిదే పైచేయిగా ఉంటుంది. సుప్రీంకోర్టు చెప్పినట్లుగా దాడికి గురయ్యే స్థితిలోని ఎన్నికల కమిషన్ ఒక కృత్రిమ పరిస్థితిలో కూరుకుపోయి, దాని సమర్థమైన పనితీరు నుంచి పక్కకు వెళుతుంది. సుప్రీంకోర్టు తీర్పు, ఎంపిక ప్రక్రియలో న్యాయబద్ధతకు హామీనివ్వడమే కాకుండా, భారత్ కల్లోల కాలాల్లో రాజ్యాంగ పాఠంగా వ్యవహరిస్తుంది. దేశంలో ఎన్నికల ప్రక్రియను ఘోరంగా దుర్వినియోగపరుస్తున్నట్లు తీర్పు గుర్తించింది. ఈసీ ఎంపిక ప్రక్రియపై సుప్రీంకోర్టు తాజా తీర్పు సాంప్రదాయిక ప్రజాస్వామ్యానికీ, రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికీ మధ్య ఉన్న చక్కటి వ్యత్యాసాన్ని గుర్తిస్తోంది. మొదటి రకం ప్రజాస్వామ్యంలో మెజారిటీకి మాత్రమే విలువ ఉంటుంది. రెండో రకం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగానికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుంది.



ఈ తీర్పు ద్వారా చాలాకాలం తర్వాత క్రియాశీల న్యాయ వ్యవస్థను దేశం చూసింది. న్యాయవ్యవస్థ క్రియాశీలత పునరుద్ధరణ న్యాయపరమైన హేతువుకు కట్టుబడటమే కాకుండా, పూర్వ ప్రమాణాల మద్దతును కూడా కలిగి ఉంటుంది. గొప్పగా కనబడుతున్న కార్యనిర్వాహకవర్గంతో మెజారిటీతత్వపు అంధకార దశ సాగుతున్న కాలంలో ఈ తీర్పు వెలుగులోకి వచ్చింది. ఇది ఈ తీర్పుకు ఒక అంతర్గత విలువను జోడించింది. న్యాయవ్యవస్థ అతి చర్యపై ఆరోపణలు అనేవి మాంటెస్క్యూర్(ఫ్రెంచ్ తత్వవేత్త) ప్రతిపాదించిన అధికారాల విభజన సూత్రాలపై ఆధారపడిన కేంద్రప్రభుత్వ సాంప్రదాయిక వైఖరినే ప్రతిబింబిస్తున్నాయి. స్టీవెన్ లెవిట్‌స్కీ, డేనియల్ జిబ్లాట్ రాసిన 'హౌ డెమోక్రసీస్ డై'లోనూ, ఫిలిప్ కోగన్ రాసిన 'ద లాస్ట్ ఓట్'లోనూ వివరించినట్లుగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామిక వ్యవస్థలు అనేక కారణాల వల్ల ప్రమాదంలో పడుతున్నాయి.

మన ఎన్నికల ప్రజాస్వామ్యంలో ప్రతి సమస్యకూ సుప్రీంకోర్టు తీర్పు ఒక మందుబిళ్లలాగా పనిచేసి నయం చేస్తుందని మనం పొంగిపోవద్దు. కానీ కమిషన్ ఎంపికకు సంబంధించి తిరుగులేని విధానాన్ని సవరించడం ద్వారా న్యాయస్థానం ఈ ప్రక్రియకు పవిత్రతను ఆపాదించింది.

వ్యాసకర్త పిటిషనర్లకు మద్దతుగా ఈ కేసులో సుప్రీంకోర్టులో వాదించిన న్యాయవాది

సుప్రీం జోక్యమేల?

ఎన్నికల కమిషన్ ఎంపిక ప్యానెల్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఉండాలని చెప్పడం సరైంది కాదు. దీన్ని ప్రభుత్వ, ప్రతిపక్ష భాగస్వామ్యం ఉన్న ఎన్నిక ప్రక్రియకు వదిలివేయడమే ఉత్తమం. అలాంటి నియామకాలు, ఎన్నికల పిటిషన్లపై వివాదాలు మళ్ళీ ఛీఫ్ జస్టిస్ ముందుకే వెళతాయి. ఆయనే వాటిపై ధర్మాసనాల్ని ఏర్పాటుచేయాలి గనక ఈసీ ఎంపిక ప్యానెల్‌లో ఛీఫ్ జస్టిస్ ఉండడం సరి కాదు.

మంచి ప్రభుత్వానికి హామీ ఇవ్వని పక్షంలో ప్రజాస్వామ్యం ప్రయోజనాలు ప్రతికూలంగా ఉంటాయని తత్త్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ పేర్కొన్నారు. నిజానికి ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు మాత్రమే కాదు. అది కొన్ని రాజ్యాంగ విలువలను తప్పకుండా ఇముడ్చుకోవాలి, కాపాడాలి, భద్రపర్చాలి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై ప్రజలు సందేహిస్తున్నప్పుడు, ప్రజాస్వామిక ఆచరణ పూర్తిగా అస్తవ్యస్తం అవుతుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకంపై అయిదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమైంది. ప్రజాస్వామ్యం తప్పక ప్రోత్సహించవలసిన రాజ్యాంగ విలువలను ఈ తీర్పు ఎత్తి పట్టింది. అయితే, అలాంటి నియామకాలు, ఎన్నికల పిటిషన్లపై వివాదాలు మళ్ళీ ఛీఫ్ జస్టిస్ ముందుకే వెళతాయి. ఆయనే వాటిపై ధర్మాసనాల్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అందుకే, ఈసీ ఎంపిక ప్యానెల్‌లో ఛీఫ్ జస్టిస్ ఉండడం సరైనది కాదు.

ఎన్నికల కమిషన్ నియామకాలకు సంబంధించి ఒక స్వాభావిక సమస్య ఉంది. ఎన్నుకోబడని రాజ్యాంగ అధికారులకు సంబంధించిన ఇతర కేటగిరీల్లాగా కాకుండా... ఈసీ, షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ నియామకం కోసం; విద్యార్హతలు, ఇతర అర్హతలు కానీ రాజ్యాంగం కానీ లేదా, ఏదైనా సంబంధిత శాసనం కానీ పేర్కొనలేదు. అర్హతలను, అనుభవాన్ని రాజ్యాంగంలో రాసి ఉంచకపోవడం వల్ల కేంద్ర ఎన్నికల కమిషన్‌లో ఎవరినైనా నియమించే విషయంలో రాష్ట్రపతికి సంపూర్ణ అధికారం దఖలు పడింది.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర కమిషనర్ల (సేవా షరతులు) చట్టం, 1991ని పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5)కి సంబంధించింది. సీఈసీ, ఎన్నికల కమిషనర్ల సర్వీస్ నిబంధనలను క్రమబద్ధీకరిస్తూ ఒక చట్టం రూపొందించడం గురించి పార్లమెంటు యోచించింది. ఇప్పుడు సుప్రీంకోర్టు దీనిపై వ్యాఖ్యానిస్తూ, పార్లమెంటు ఒక చట్టం రూపొందించేంతవరకు ప్రధాన మంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేతతో కూడిన ఒక కమిటీ సిఫార్సుల మేరకు ఈ అధికారులను నియమించాలని పేర్కొంది.

పలు దేశాల్లో ఈసీ నియామకాల ప్రక్రియను న్యాయస్థానం పేర్కొంది కానీ అది ఈ విషయంపై మరీ అంత లోతుగా అధ్యయనం చేసినట్లు కనిపించదు. ఆస్ట్రేలియాలో ఫెడరల్ కోర్టులో సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జి నాయకత్వంలో ఎన్నికల కమిషన్ పనిచేస్తుంది. అతడిని ప్రతి ఏడేళ్లకోసారి గవర్నర్ జనరల్ నియమిస్తారు. కెనడాలో హౌస్ ఆఫ్ కామన్స్ తీర్మానం ద్వారా పదేళ్లపాటు చీఫ్ ఎలక్షన్ అధికారిని నియమిస్తారు. అమెరికాలో అధ్యక్షుడు నియమిస్తారు కానీ సెనేట్ ఆరేళ్ల కాలానికి ఎన్నికల కమిషనర్లను నిర్ధారిస్తుంది. మనకు పొరుగునే ఉన్న పాకిస్తాన్‌లో సైతం సీఈసీ ఏడేళ్లు పదవిలో ఉంటారు.

సందర్భం



ఫైజాన్ ముస్తఫా

ప్రపంచవ్యాప్త వివేచన వెలుగులో, ముగ్గురు సభ్యులతో కూడిన ఎంపిక కమిటీని సిఫార్సు చేయడం సరైందే. అయితే అత్యున్నత స్థానాల కోసం అదేవిధమైన ఎంపిక కమిటీలను నియమించినప్పటికీ అవి పెద్దగా ఫలితాలను అందివ్వ లేదు. పైగా రాజ్యాంగ ధర్మాసనం కోసం ఇలాంటి నియామకాలు, ఎన్నికల పిటిషన్ల గురించిన నిర్ణయాలు తీసుకోవడంలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకోవడం ఏమంత మెరుగైన ఐచ్ఛికం కాకపోవచ్చు. కాబట్టి కేంద్రప్రభుత్వం, ప్రతిపక్షం భాగ స్వామ్యం ఉన్న సెలక్షన్ ప్రక్రియకే అలాంటి నిర్ణయాలను వదిలిపెట్టడం ఉత్తమం.

మన సీఈసీలలో చాలామందికి ఆరేళ్ల పదవీకాలాన్ని ఇవ్వడాన్ని కూడా మనం పెద్దగా పట్టించుకోలేదు. 1950లో భారత ప్రప్రథమ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా సుకుమార్ సేన్‌ని నెహ్రూ ప్రభుత్వం నియమించింది. ఆయన ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ కాలం పదవిలో ఉన్నారు. ఆ తర్వాత సీఈసీల పదవీకాలం తగ్గిపోతూ వచ్చింది. వీఎస్ రమాదేవి 16 రోజులు మాత్రమే సీఈసీగా పనిచేశారు. ఆమె వారసుడు టీఎన్ శేషన్ మాత్రం ఆరేళ్ల పూర్తి కాలం సీఈసీగా గడిపారు.

మన రిపబ్లిక్ చరిత్రలో నాలుగు దశాబ్దాల పాటు సీఈసీలు మాత్రమే ఉండేవారు. టిఎన్ శేషన్ కేసులో తీర్పు తర్వాత భారత ఎన్నికల కమిషన్... చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లతో కూడిన టీమ్‌గా మారింది. 1996 డిసెంబర్ చివరలో శేషన్ పదవీకాలం ముగిసిపోవడంతో, ఎలక్షన్ కమిషనర్లనే సీఈసీలుగా నియమించడం ప్రారంభమైంది.

ఆరేళ్ల పదవీకాలాన్ని కొనసాగించలేని వ్యక్తులను సీఈసీలుగా నియమించే పద్ధతి 1991 చట్టంలోని సెక్షన్ 4ను ఉల్లంఘించడమేనని జస్టిస్ జోసెఫ్ సరిగ్గానే చెప్పారు. ప్రభుత్వం గుర్తించిన నలుగురు వ్యక్తుల్లో ముగ్గురు అప్పటికే రిటైర్ అయ్యారు. ఇక 24 గంటలలోపే ఎలక్షన్ కమిషనర్‌గా ఎంపికైన అరుణ్ గోయెల్ నెల రోజులలోగా రిటైర్ కానున్నారు. అందుచేత, వీరిలో ఎవరూ ఆరేళ్ల కాలం ఈసీ బాధ్యతల్లో ఉండలేకపోయారు.

సీఈసీ పదవికి నియమితుడైన వ్యక్తికి ఆ పదవి బాధ్యతలు నిర్వహణకు సన్నద్ధమవడానికి తగిన సమయం తప్పక ఉండాలి, పైగా తన స్వాతంత్ర్యాన్ని తాను ప్రకటించుకోగలరు. నిర్దిష్ట పదవీకాలం అనేది నియమితుడైన వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేయడమే కాకుండా సంస్కరణలను ప్రారంభించడానికి ప్రేరణ పొందుతాడనీ, మార్పులు తీసుకొస్తూ తనలోని అత్యుత్తమ సామర్థ్యాన్ని వెలికి తీయగలడనీ జస్టిస్ జోసెఫ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వల్పకాలానికి పదవిలో ఉండే వ్యక్తిలో కమిషన్ లక్ష్యాలను పూర్తి చేయడానికి అవసరమైన ఆకాంక్షలు అడుగంటిపోతాయి.

తనకున్న స్వాతంత్ర్యాన్ని నిర్ధారించుకోవడానికే సంబంధిత అధికారిలో ఉండే శక్తి, ఇచ్ఛ కరిగిపోతాయి. సీఈసీకి, ఎలక్షన్ కమిషనర్లకు విడివిడిగా ఆరేళ్ల పదవీకాలం అనేది నియమంగా ఉండాలనీ, 65 సంవత్సరాలకు వారి పదవీ విరమణ అనేది ఒక మినహాయింపు మాత్రమేననీ న్యాయస్థానం పేర్కొంది. ఆరేళ్ల పూర్తి కాలం పనిచేయలేని వ్యక్తులను నియమించడం న్యాయవిధానాన్ని ఓడిస్తుందని జస్టిస్ జోసెఫ్ చెప్పారు.

ఆరేళ్ల పూర్తికాలం ఎన్నికల కమిషన్ అధికారులుగా వ్యవహరించే వ్యక్తులను మాత్రమే ప్రభుత్వం భవిష్యత్తులో నియమిస్తుందని ఆశిద్దాం.

వ్యాసకర్త లా ప్రొఫెసర్, అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ

కాలగర్భంలోకి మా ఇర్రంమంజిల్ కాలనీ

జ్ఞాపకం



హైమవతీ భీమన్న

అది 1966. నాకు ప్రభుత్వ టీచర్‌గా ఉద్యోగం వచ్చిన రోజులు. 1956లో మా నాన్న కొత్తూరి సుబ్బయ్య దీక్షితులు మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చిన తరువాత మేం చాలా రోజులు కాచిగుడా లోనూ, మా నాన్న పోయాక మా అన్నకు కేటాయించబడిన మలక్‌పేట్ కాలనీలోని ప్రభుత్వ క్వార్టరులోనూ ఉన్నాం. నాకు ప్రభుత్వోద్యోగం వచ్చాక, ఇర్రం మంజిల్ కాలనీలో ప్రభుత్వ క్వార్టరు కోసం దరఖాస్తు చేసుకొంటే, ఇర్రం మంజిల్ ప్యాలెస్ కొండల కింది ఒక క్వార్టర్ కేటాయించారు నాకు. కాలనీ గ్రౌండ్ కెదురుగా, వీధి కార్నర్‌లో ఉండి, వెనక ఆవరణలో ఒక కొండ ఉన్న అందమైన క్వార్టర్ అది. ఆ క్వార్టర్ నెంబర్ ఐ.సి. 85.

ఆ క్వార్టర్ మీద కన్ను పడిన కొందరు ఇతర ఉద్యోగులు, 'ఆ క్వార్టర్ తీసుకోకండి. అందులో కొండ మీద దయ్యం ఉంది' అని భయపెట్ట చూశారు. 'మరేం ఫర్వాలేదు లెండి. నేనే ఒక పెద్ద దయ్యాన్ని' అని దానిలో చేరిపోయాను.

మహాకవి, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ డా॥ బోయి భీమన్న 1956లో ఆంధ్ర రాష్ట్రం అవతరించినప్పుడు మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు ప్రభుత్వ అనువాదశాఖ మొదటి డైరెక్టర్‌గా వచ్చారు. 1966లో నా పెళ్ళి బోయి భీమన్నతో జరిగాక, ఆయన నాతో పాటూ ఐ.సి.85 క్వార్టర్‌కు మకాం మార్చారు. అప్పటి నుంచి ఆయన 2005లో మరణించే వరకు, దాదాపు నలభై సంవత్సరాలు మా ఐ.సి.85 క్వార్టర్‌ది ఒక ఘన చరిత్ర.

ప్రభుత్వ క్వార్టర్ల కాలనీలన్నిటిలోనూ తలమానికం లాంటిది ఇర్రం మంజిల్ కాలనీ. హైదరాబాద్ నగరం నడిబొడ్డులో ఉండి, అన్ని వసతులతో సౌకర్యవంతంగా ఉన్న కాలనీ. క్వార్టర్లే కాకుండా, ఒక పెద్ద గ్రౌండ్, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఒక కమ్యూనిటీ హాలు, లైబ్రరీ, క్లబ్– ఇలా ఎన్నో వసతులు. ఒక పక్క పంజగుట్ట మార్కెట్ ఐతే, మరోపక్క చింతల్ బస్తీ, ఖైరతాబాదు. పక్కనే నిజామ్స్ ఆర్థోపెడిక్ హాస్పిటల్, అంటే ప్రస్తుత నిమ్స్. ఏ గేటెడ్ కమ్యూనిటీకీ తీసిపోని కాలనీ ఇది.

తర్వాత, కాలనీ స్థలంలో, స్కూల్ దగ్గర శాసన సభ్యుల క్వార్టర్లు కట్టారు. ఎందరో ప్రముఖులు ఈ క్వార్టర్లలో నివసించారు – తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు గారితో సహా! బోయి భీమన్న 1966 నుంచి 2005లో ఆయన మరణించే వరకు నలభై సంవత్సరాలు ఈ ఇంటిలోనే నివసించారు. ఈ ఇంటితో ఆయనకున్న అనుబంధం మాటలలో చెప్పలేనిది. ఇంటి ఆవరణలో ఆయన చాలా రకాల మొక్కలు నాటి, స్వయంగా సంరక్షించేవారు. ఇంటి వెనకాల పెద్ద కొండకు ఆనుకుని ఉన్న రావి చెట్టు, దాని పక్కనే మామిడి చెట్టు, కాంపౌండ్ వాల్ పొడుగునా ఆయన ఊరి నుంచి తెచ్చి నాటిన నాలుగు కొబ్బరి చెట్లు – వీటన్నిటినీ ఆయన పిల్లలతో సమానంగా సంరక్షించారు.

ఇవే కాకుండా ఎన్నో పళ్ళచెట్లు – జామ, బొప్పాయి, దానిమ్మ, సీతాఫలం, బాదం వంటి వాటితో పాటుగా



కొన్నిసార్లు, వెనక ఆవరణలో ద్రాక్ష, మొక్కజొన్న, చెరుకు కూడా వేశారు. ఇక, పూల చెట్ల సంగతి సరే సరి. బెంగళూరు నుంచి తెచ్చుకున్న మల్లె చెట్లు, చెంబేలీలు, గులాబీలు, కనకాంబరాలు, బంతులు, చేమంతులు, ఆస్టర్లు, డాలియాలు, ఎగ్జోరాలు, రకరకాల క్రోటన్లు– ఎన్నో. వీటన్నిటితో మా క్వార్టర్ ఒక సుందర ఉద్యానంలో పర్ణశాల లాగ ఉండేది. ఇక్కడ చాలా సినిమా షూటింగులు కూడా జరిగేవి.

ప్రతి రోజూ ఆయన మల్లెలు, చెంబేలీలు శివార్పణం, సరస్వత్యార్పణం అంటూ కోసి, శివుడికీ, సరస్వతికీ జంట మొగ్గలు అలంకరించి, మిగిలిన పూలను స్వయంగా మాల కట్టి మాకూ, ఇంటికి వచ్చిన మహిళామణులకూ ఇవ్వడం ఆ రోజుల్లో అక్కడి వారందరికీ సుపరిచితమైన నిత్యకృత్యం. ఇక వేసవి కాలంలో ఆయన మకాం మామిడి చెట్టు కిందే. నాకు ఆవకాయ కోసం మామిడికాయలు కొయ్యడంతో పాటూ, పండిన పళ్ళు చెట్టు నుంచి రాలిన వెంటనే తినేయడం ఇంకొక నిత్యకృత్యం. ప్రతిరోజూ సాయంత్రం ఆయన ఒక కర్ర పట్టుకుని, గేటు ముందు నుంచుంటే, ఆ దారిలో వచ్చి పోయే ప్రతి వాళ్ళూ ఆయనను పలకరిస్తూ పోవడం కాలనీ వారందరికీ ఒక సుపరిచిత దృశ్యం. వీటన్నిటి వర్ణన ఆయన 'కుక్క మొరుగుతూనే ఉంది' అనే కావ్యంలో కనిపిస్తుంది.

కాలనీలో అన్ని ఇళ్ళ వారికీ మధ్య మంచి మంచి స్నేహ సంబంధాలుండేవి. అక్క, అత్త, మామ లాంటి పిలుపులుండేవి. వంటకాలు ఇచ్చి పుచ్చుకోవడం, కలిసి షాపింగులూ, పండగల్లో కలిసి ముగ్గులూ వంటివన్నీ ఉండేవి. మా ఇంటి ముందు గ్రౌండ్‌లో అన్ని జాతీయ పండుగలతో పాటు, ప్రతి పండుగకూ ప్రత్యేక కార్యక్రమాలు కూడా చాలా వైభవంగా జరిగేవి. నేను ఇర్రం మంజిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూడా అధ్యాపకురాలిగా కొంతకాలం పని చేశాను. అక్కడ చదివిన ఎంతో మంది విద్యార్థులూ, విద్యార్థినులూ తర్వాత చాలా ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారు.

ఐ.సి. 85లోనే నలభై ఏళ్ల భీమన్న రచనా వ్యాసంగం కొనసాగింది. ఆయనకు చాలా అవార్డులు, సత్కారాలు, పద్మశ్రీ – పద్మభూషణ్ వంటి గౌరవాలు ఇక్కడే లభించాయి. ఈ నలభై సంవత్సరాల కాలంలో ఎంతో మంది సాహిత్య, కళ, రాజకీయ రంగాల ప్రముఖులు (గుర్రం జాషువా, మర్రి చెన్నారెడ్డి, సి. నారాయణ రెడ్డి, కాళోజీ నారాయణ రావు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, ఇంకా ఎంతోమంది ప్రముఖులు) ఈ ఇంటిని సందర్శించారు. ఆయన వీలునామాలో కూడా తనకు ఎంతో ఇష్టమైన ఇర్రంమంజిల్ కాలనీ ఐ.సి. 85 క్వార్టర్‌ను తనకు కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మరణం తరువాత 2017 వరకు కూడా మా కుటుంబం ఈ క్వార్టర్‌లోనే నివసించాం.

1970ల నుంచి 2000 దశకాల వరకూ పుట్టిన పిల్లలందరికీ ఒక మధురమైన జ్ఞాపకమైన మా ఇర్రం మంజిల్ కాలనీలోని క్వార్టర్లు క్రమేపీ శిథిలమవుతూ, నివాస యోగ్యంగా లేకపోవడం కారణంగా, ప్రస్తుతం ఈ కాలనీ నిమ్స్‌కు కేటాయించబడింది. సుదీర్ఘమైన, సుసంపన్నమైన భీమన్న రచనా వ్యాసంగానికి గుర్తుగా నిలిచిన ఈ ఐ.సి. 85 క్వార్టర్ ఇప్పుడు కూల్చివేతలో ఉంది. భీమన్న స్వయంగా పాతి పోషించుకున్న, కొండకు ఆనుకొని యాభై యేళ్ళ పైబడి ఉన్న రావి చెట్టు, మామిడి చెట్టు, నాలుగు కొబ్బరి చెట్లు నిమ్స్ నిర్మాణంలో కనుమరుగు కాకుండా కాపాడుకోవడం సాధ్యమైతే ఎంత బాగుంటుంది!

వ్యాసకర్త కవయిత్రి, బోయి భీమన్న భార్య

నియంత్రణే మార్గం

ఒక వ్యక్తి తాను పొందిన విజ్ఞానంలో ఒక్క శాతం కూడా తనది కాదు. మొత్తం సమాజాన్నుండి నేర్చుకున్నదే! వేల వేల సంవత్సరాల అనుభవాలే ఆధునిక విజ్ఞానంగా మనకి కనిపిస్తుంది. అనిపిస్తుంది. పశువులు, పక్షులూ, క్రిములు, కీటకాలూ వాటి వాటి సమాజాల నుండి పొందేది ఏమీ ఉండదు. తమ తమ సహజాతయుతమైన జీవన విధానాలతోనే జీవిస్తాయి. అవి ఇతర జీవుల నుండి ప్రత్యేకంగా అంది పుచ్చుకునేదీ, తన అనుభవాన్ని జ్ఞానంగా మార్చుకునేదీ దాదాపు శూన్యం.

కానీ మనిషి అలా కాదు. అంది పుచ్చుకుంటాడు. దాన్ని సమన్వయం చేసుకుంటాడు. విజ్ఞానాన్ని పంచుతాడు. అంటే ఏక కాలంలో అటు పొందుతూ, ఇటు పంచుతూ ఉంటాడు. కానీ...

జ్యోతిర్మయం

మనిషి మనస్సు ఇక్కడే మాయ చేస్తుంది. మాయ పొరను కప్పేస్తుంది. ఈ పొర కప్పుకోగానే దానిలోంచి అహం అనేది పుట్టుకొస్తుంది. ఈ పొర కప్పుకోగానే 'నేను ఇతరుల నుండే పొందాను' అనే విషయం మరచిపోయి... 'నేను ఇతరులకు పంచుతున్నాను' అనేది మాత్రమే గమనంలో ఉండిపోతుంది. ఇదే 'అహం' అంటే! ఈ అహం వల్లే 'నేను', 'నాది', 'నాదే', 'నేనే' అనే భావం పెరిగిపోతుంది. ఈ అహాన్ని బ్రతికించడానికి 'కోరికల్ని ఆహారంగా వేయాలి. ఈ ఆకలి తీరనిది. తెగనిది.

అహం ముదిరిన వ్యక్తిని మనం 'తల ఎగరేస్తున్నాడు' అంటాం. ఈ తల ఎగరేయడాన్ని బుద్ధుడు ఎగరేసిన జెండాతో పోల్చాడు. 'అస్మిమానాన్ని' అంటే నేను అనే భావాన్ని వదులు కోవడం జెండాను దించడంతో సమానంగా చెప్పాడు.

'అస్మిమానం' పోవాలంటే కోర్కెల్ని నియంత్రించుకోవాలి. మనస్సుల్లోంచి కోరికల్ని తుంచేసుకోవాలి. ఎలా? చెట్టు కొమ్మల్ని నరికినట్లు నరికితే మరలా అవి చిగురిస్తాయి. చిలువలు పలువలు వేస్తాయి. ఇంకా ఎక్కువ శాఖలు వేస్తాయి. కోర్కెల్ని అణచుకున్నా అంతే! అణచుకున్న కోర్కెలు ఒక్కసారి అమాంతం విరుచుకు పడతాయి. వెర్రితలలు వేస్తాయి. వేయిస్తాయి. అందుకే బుద్ధుడు కోర్కెల్ని అణచుకోమని చెప్పలేదు. నిరోధించమన్నాడు. అంటే తిరిగి చిలువలు పలువలు వేయకుండా ఉండాలన్నాడు.

ఇతర చెట్ల కొమ్మల్ని కొట్టినా, తలల్ని కొట్టినా తిరిగి విస్తరిస్తాయి. కానీ... తాడి చెట్టు తల కొట్టివేస్తే తిరిగి కొమ్మలు వేయదు. బ్రతకదు. మనలోంచి కోర్కెల్ని కూడా అలాగే తెగతెంచుకోవాలి. అలాంటి వానికే ప్రజ్ఞ ఉదయిస్తుంది. దుఃఖం దూరమ వుతుంది!

– బొర్రా గోవర్ధన్

క్లుప్తంగా...

చెరుకు సుధాకర్‌కు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలి

• జాతీయ గౌడ సంఘాల జేఏసీ డిమాండ్




ఇందిరాపార్కు వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న గౌడ సంఘాల నేతలు

కవాడిగూడ: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత, టీపీసీసీ నాయకుడు చెరుకు సుధాకర్‌గౌడ్‌ను చంపుతామని బెదిరించిన కాంగ్రెస్ సీనియర్ నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ గౌడ సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. సుధాకర్‌గౌడ్ కుమారుడు డాక్టర్ సుహాస్‌గౌడ్‌కు ఫోన్ చేసి అసభ్యపదజాలంతో దూషించడంతోపాటు సుధాకర్‌గౌడ్‌ను హత్య చేయడానికి తమ మనుషులు వంద కార్లలో తిరుగుతున్నారని వెంకట్‌రెడ్డి బెదిరించడం దారుణమన్నారు. సుధాకర్‌గౌడ్‌పై ఎంపీ కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం ఇందిరాపార్కు వద్ద జాతీయ గౌడ సంఘాల జేఏసీ, ఆదర్శ కిరణం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు వంగాల బాలరాజుగౌడ్, వంగ రాములుగౌడ్, ముద్దగోని రాంమోహన్‌గౌడ్, పంజాల జైహింద్‌గౌడ్ మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే తమ జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీ ఇంటిని ముట్టడించడంతోపా టు ఆయనను అడుగడుగునా అడ్డుకొంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు ఉడుతల బాలకృష్ణగౌడ్, గడ్డమీది అనూరాధ, తెలంగాణ, ఏపీ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు సిద్ధార్థగౌడ్ పాల్గొన్నారు.

చంపేస్తామంటున్నారు..

• ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు



బంజారాహిల్స్ (హైదరాబాద్): కొందరు తనను చంపేస్తామంటూ యూట్యూబ్ ద్వారా బెదిరిస్తున్నారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రైవర్స్ యూనియన్ నాయకుడు ఉసిరికాయల సిద్ధార్థగౌడ్ తనపై అసభ్యంగా మాట్లాడడంతో పాటు చంపేస్తామంటూ బెదిరించిన వీడియో యూట్యూబ్‌లో కనిపించిందని ఎంపీ పేర్కొన్నారు. ఎంపీ ఫిర్యాదుతో పోలీసులు సిద్ధార్థగౌడ్‌పై ఐపీసీ సెక్షన్ 504, 506, సెక్షన్ 64(ఐటీ) చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విదేశీ అతిథులొచ్చేశాయ్..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో యూరప్ దేశాల నుంచి వలస వచ్చిన సాధారణ క్రేన్ పక్షులు వలస సందడి చేస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం జీజీ నడ్కుడ గ్రామ సమీపంలోని ఈ ప్రాజెక్టుకు.. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ పక్షులు వలస వచ్చినట్లు ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ తెలిపారు.
– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



తొలితెలుగు విప్లవకవి పాల్కుర్తి సోమనాథుడి నిలయమైన పాలకుర్తి దేవస్థాన సమీపంలో ఏర్పాటైన 12 అడుగుల ఎత్తు, 10.5 టన్నుల బరువైన శిలావిగ్రహం పర్యాటకానికి మణిహారంగా మారింది. ఏపీలోని ఆళ్లగడ్డలో బాలసుబ్రహ్మణ్యం అనే శిల్పితో తయారు చేయించి జనగామ జిల్లా పాలకుర్తికి తరలించారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపాన నిర్మిస్తున్న స్మృతివనంలో దీనిని నిలిపారు.– సాక్షి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, జనగామ

భట్టి పాదయాత్ర @1,365 కిలోమీటర్లు

బోథ్ నియోజకవర్గంలోని పిప్రి గ్రామం నుంచి ఈ నెల 16న ప్రారంభం

- 91 రోజులు, 39 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఏడు ఉమ్మడి జిల్లాల మీదుగా..
- ఖమ్మం నియోజకవర్గంలో జూన్ 15న భారీసభతో ముగింపు
- హాథ్ సే హాథ్ జోడో యాత్రల షెడ్యూల్ ప్రకటించిన కాంగ్రెస్

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ శాసనసభాపక్షం(సీఎల్పీ) నేత మల్లు భట్టివిక్రమార్క భారీ పాదయాత్రకు సిద్ధమయ్యారు. ఏఐసీసీ సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రల్లో భాగంగా రాష్ట్రంలోని 39 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,365 కిలోమీటర్ల మేర ఆయన పాదయాత్ర చేయనున్నారు. ఈ నెల 16 నుంచి జూన్ 15 వరకు 91 రోజులపాటు జరగనున్న ఈ యాత్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభమై ఖమ్మం నగరంలో నిర్వహించే భారీ బహిరంగసభతో ముగియనుంది. ఇందుకు సంబంధించి రూట్‌మ్యాప్ కూడా ఖరారయింది. ఓ వైపు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న యాత్రకు తోడుగా భట్టి మరోవైపు నుంచి యాత్రకు ఉపక్రమించడం గమనార్హం. భట్టి యాత్రకు సంబంధించి గాంధీ భవన్ వర్గాలు శనివారం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 16న సాయంత్రం నాలుగు గంటలకు ఆదిలాబాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బజార్ హత్నూర మండలం పిప్రి గ్రామంలో యాత్ర ప్రారంభం కానుంది. అక్కడి నుంచి ఖానాపూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల వరకు జరుగుతుంది. మంచిర్యాల నియోజకవర్గంలో యాత్ర ముగింపు సందర్భంగా లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ యాత్రకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ హాజరవుతారని సమాచారం. ఈ సభ తర్వాత ధర్మపురి, పెద్దపల్లి, హుజూరాబాద్, హుస్నాబాద్, వర్ధన్నపేట, వరంగల్ (వెస్ట్), స్టేషన్ ఘన్‌పూర్, జనగామ, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్‌నగర్‌ల వరకు యాత్ర షెడ్యూల్‌ను రూపొందించారు. షాద్‌నగర్ వెళ్లే లోపు హైదరాబాద్ పరిసరాల్లో మరో బహిరంగసభ నిర్వహించనున్నారు. ఆ తర్వాత జడ్చర్ల, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, దేవరకొండ, మునుగోడు, నల్లగొండ, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మధిర, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం, ఇల్లెందుల మీదుగా ఖమ్మం వరకు యాత్ర సాగనుంది. ఈ క్రమంలో యాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో మరో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. యాత్రల్లో భాగంగా నిర్వహించనున్న మూడు బహిరంగ సభలకు ఏఐసీసీ నాయకత్వం హాజరయ్యేలా ప్లాన్ చేస్తున్నారు.

ప్రజల ఆశలు, అవసరాలే నా యాత్ర ఎజెండా



యాత్ర షెడ్యూల్‌ను విడుదల చేసిన అనంతరం శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి, టీపీసీసీ నేతలు ఆమేర్ జావెద్, భరత్‌తో కలిసి భట్టి మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లక్ష్యాలు నెరవేరక ప్రజలు నిరాశా నిస్పృహల్లో ఉన్నారని, వారికి ధైర్యం చెప్పి అండగా నిలబడేందుకు యాత్ర చేపట్టామని చెప్పారు. వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అప్పుడు నీళ్లు, నిధులు, నియామకాలనే తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను నెరవేర్చడంతోపాటు ప్రజల ఆత్మగౌరవాన్ని కూడా నిలబెడతామని చెప్పారు. 'మీలో ఒకడిగా మీ మధ్య పాదయాత్ర చేసేందుకు వస్తున్నా. నాతో పాటు నాలుగు అడుగులు వేసి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు ఇవ్వాలని కోరుతున్నా'అని భట్టి అన్నారు. కాగా, తెలంగాణ పోరు యాత్ర పేరుతో తాను బాసర నుంచి నిర్వహిస్తున్న పాదయాత్రను కూడా భట్టి యాత్రలో విలీనం చేస్తున్నట్టు ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చెప్పారు. తనతోపాటు ఉత్తమ్, జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, రాజనర్సింహ భట్టి యాత్రలో భాగస్వాములం అవుతామని చెప్పారు.

చక్కెర పరిశ్రమలు తెరిపించకుంటే గద్దెదిగాలి

- సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి
- ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ ఎదుట చెరకు రైతులతో సమ్మేళనం



చెరకు రైతులతో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

మల్లాపూర్(కోరుట్ల): నిజాం చక్కెర పరిశ్రమలను తెరిపించడం చేతకాకపోతే సీఎం కేసీఆర్ గద్దె దిగాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో రైతులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. హరియాణాలో కంటే జగిత్యాల జిల్లా రైతులు లాభసాటి పంటలు పండిస్తారని చెప్పారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎదుట శనివారం చెరకు రైతులతో నిర్వహించిన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో చెరకు పరిశ్రమలను ప్రభుత్వపరం చేస్తానని చెప్పిన కేసీఆర్.. ఆ తర్వాత వాటిని మూసివేయించారని మండిపడ్డారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీలు ముగిసిన అధ్యాయమని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించి మోసం చేశారని దుయ్యబట్టారు. 'రైతుల సాక్షిగా చెబుతున్నా, కేసీఆర్.. తెలంగాణలో కూడా నీ అధికారం ఇక ముగిసిన అధ్యాయమే'అని రేవంత్ అన్నారు. రూ.3 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో రూ.300 కోట్లతో చక్కెర ఫ్యాక్టరీలు నడిపించలేరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్‌పై కోపంతో బీజేపీ మాయలో పడొద్దని రైతులు, ప్రజలకు సూచించారు. మోదీ మెడలు వంచిన హరియాణా రైతుల స్ఫూర్తితో ఏకతాటిపైకి వచ్చి రైతు ఉద్యమాలు కొనసాగిస్తే చెరకు పరిశ్రమ పునరుద్ధరణ, పసుపుబోర్డు ఏర్పాటు సాధించుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఛత్తీస్‌గఢ్ మోడల్ అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నదీమ్ జావెద్, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జువ్వాడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లల్ని ఆదుకోండి: జగ్గారెడ్డి

సాక్షి, హైదరాబాద్: తల్లిదండ్రుల్లేని అనాథ పిల్లలను ఆదుకోవాలని సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. అనాథ పిల్లలకు ప్రభుత్వమే అమ్మా, నాన్న అవుతుందని 2015, జూన్ 23న సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనను ఆయన గుర్తు చేస్తూ.. అందుకు కట్టుబడి ప్రభుత్వ సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు శనివారం ఆయన లేఖ రాశారు. అనాథ పిల్లలకు రిజర్వేషన్లు కల్పిస్తామని, యాదాద్రి వద్ద రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని, జిల్లాకో గురుకులం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ లేఖలో కోరారు. కేటీఆర్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల మేరకు అనాథ పిల్లలకు స్మార్ట్ కార్డుల జారీ, కేజీ టు పీజీ ఉచిత విద్య, గురుకులాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు, ప్రత్యేక చట్టాన్ని అమల్లోకి తేవాలని సూచించారు.

క్లుప్తంగా...

ఐదేళ్లప్పుడు నాన్నే నాపై లైంగిక దాడి చేశాడు

డీసీడబ్ల్యూ చీఫ్ స్వాతి మలివాల్



న్యూఢిల్లీ: చిన్నతనంలో తనపై కన్నతండ్రే లైంగిక దాడికి పాల్పడినట్లు ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ వెల్లడించారు. నాలుగో తరగతి వచ్చే వరకు ఇలా వేధింపులు కొనసాగాయని చెప్పారు. ఆ గాయమే మహిళా హక్కుల కోసం పోరాడేలా తనను మార్చి వేసిందని చెప్పారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. 'చిన్నతనంలో మా నాన్న నాపై లైంగిక దాడి చేశాడు. నన్ను విపరీతంగా కొట్టేవాడు. జుట్టుపట్టుకుని రక్తం వచ్చేలా గోడకేసి బాదేవాడు. నాలుగో తరగతికి వచ్చే వరకు ఈ వేధింపులు కొనసాగాయి. భయపడి మంచం కింద దాక్కునేదాన్ని. పెద్దయ్యాక మహిళలు, చిన్నారులను వేధించే ఇలాంటి వారికి ఎలా బుద్ధి చెప్పాలి, మహిళల హక్కుల సాధనకు ఎలా సాయపడాలి అని ఆలోచించేదాన్ని'అని అప్పటి అనుభవాలను స్వాతి మలివాల్ గుర్తుకు తెచ్చుకున్నారు. నటి, జాతీయ మహిళా కమిషన్(ఎన్‌సీడబ్ల్యూ) సభ్యురాలు సుందర్ ఖుష్బూ కూడా చిన్న తనంలో తండ్రి లైంగికంగా వేధించినట్లు ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే.

ఇద్దరు అమెరికన్ ఇండియన్లకు... కీలక పదవులు

వాషింగ్టన్: మరో ఇద్దరు భారతీయ అమెరికన్లకు అధ్యక్షుడు జో బైడెన్ యంత్రాంగంలో కీలక పదవులు లభించాయి. ఫ్లెక్స్ సీఈఓ రేవతీ అద్వైతి, నేచురల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్ సీఈఓ మనీశ్ బప్నాలకు వర్తక విధానం, సంప్రదింపుల సలహా కమిటీలో చోటు కల్పించారు. అమెరికా వర్తక విధానాలు, పాలన, అమలు తదితరాలపై ఇది సలహాలు సూచనలు అందిస్తుంది. "అద్వైతి పలు కంపెనీల్లో కీలక బాధ్యతలను అత్యంత సమర్థంగా నిర్వహిస్తూ వచ్చారు. వరుసగా నాలుగేళ్ల ఫార్చ్యూన్ అత్యంత శక్తిమంతులైన మహిళా వ్యాపారవేత్తల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆర్థికవేత్త అయిన బప్నాకు పలు సంస్థల్లో కీలక హోదాల్లో పని చేసిన విశేషానుభవముంది" అని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో పేర్కొంది.

జకార్తా టూ నుసంతర

ఇండోనేసియా రాజధాని జకార్తా నుంచి తరలిపోతోంది. బోర్నియో ద్వీపంలో నుసంతర పేరిట కొత్త రాజధాని నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. దీన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని రేయింబవళ్లు పనులు కొనసాగిస్తోంది. ఈ కొత్త రాజధాని జకార్తాకు ఈశాన్యంగా 2 వేల కిలోమీటర్ల దూరంలో బోర్నియో ద్వీపంలో పచ్చని అటవీ ప్రాంతమైన కాలిమాంటన్‌లో కొలువుదీరనుంది. దీన్ని కాలుష్యరహిత, సతత హరిత నగరంగా రూపొందిస్తున్నారు. అయితే దీనిపై పర్యావరణవేత్తల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొత్త రాజధాని నిర్మాణంతో ఆ ప్రాంతంలో అటవీ సంపద తరిగిపోయి వన్యప్రాణులకు నిలువ నీడ లేకుండా పోతుందని, పర్యావరణంపై తీవ్ర దుష్ప్రభావం పడుతుందని వారంటున్నారు.

\- సాక్షి, నేషనల్ డెస్క్

> కొత్త రాజధాని నుసంతరను అటవీ నగరం కాన్సెప్ట్‌తో ప్రణాళికాబద్ధంగా కడుతున్నాం. 65% ప్రాంతం పచ్చదనానికే కేటాయిస్తున్నాం. 2024 ఆగస్టు 17 స్వాతంత్ర్య దిన వేడుకలను కొత్త రాజధానిలో జరిపేలా సన్నాహాలు చేస్తున్నాం.
>
> \- బాంబాంగ్ సుసాంటొనొ, నుసంతర నేషనల్ కేపిటల్ అథారిటీ చీఫ్

ఇండోనేసియాకు కొత్త రాజధాని
- యుద్ధప్రాతిపదికన నిర్మాణ పనులు
- ఫారెస్ట్ సిటీ కాన్సెప్ట్‌తో కొత్త రాజధాని
- పర్యావరణప్రియుల ఆందోళన

జకార్తా ఇసుకవేస్తే రాలనంత జనాభాతో కిటకిటలాడుతోంది. రాజధానిలో కోటి మందికి పైగా జనాభా నివసిస్తారు. మెట్రోపాలిటన్ ప్రాంతాన్నీ కలిపితే 3 కోట్ల దాకా ఉంటారు. భరించలేని కాలుష్యం రాజధాని వాసుల్ని ఊపిరి పీల్చుకోనివ్వడం లేదు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో జకార్తా అగ్ర భాగంలో ఉంటోంది. ఇక అత్యంత వేగంగా కుంగిపోతున్న నగరాల్లో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. ప్రస్తుత అంచనాల ప్రకారం 2050 నాటికి జకార్తాలో మూడింట ఒక వంతు సముద్రంలో మునిగిపోతుంది. దీనికి తోడు ఇండోనేసియాకు భూకంపాల ముప్పు ఉండనే ఉంది. అన్నింటి కంటే రాజధాని మార్పుకు మరో ముఖ్య కారణం అడ్డూ అదుపు లేకుండా భూగర్భ జలాల వెలికితీయడం. దీనివల్ల వాతావరణంలో మార్పులు ఏర్పడి వరదలు ముంచెత్తుతున్నాయి. వరదల కారణంగా ఏటా 450 కోట్ల డాలర్ల నష్టం వాటిల్లితోంది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని జకార్తా నుంచి బోర్నియోకు రాజధానిని మార్చేయాలని అధ్యక్షుడు జోకో విడొడొ గతేడాది ప్రకటించారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించారు.



జోరుగా సాగుతున్న రాజధాని నిర్మాణ పనులు

పర్యావరణవేత్తలు ఏమంటున్నారు?

కొత్త నగర నిర్మాణ ప్రాంతం అరుదైన వృక్షజాలం, జంతుజాలానికి ఆలవాలం. ఇప్పుడు వాటి ఉనికి ప్రమాదంలో పడనుంది. నగర నిర్మాణానికి చెట్లను కూడా భారీగా కొట్టేస్తున్నారు. రాజధాని కోసం ఏకంగా 2,56,142 హెక్టార్ల అటవీ భూమిని సేకరిస్తున్నారు. ఇవన్నీ పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపేవే. పైగా ఈ అడవుల్లో దాదాపుగా 100 గిరిజన తెగలు నివాసం ఉంటున్నాయి. వారందరికీ పునరావాసం, నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అన్నీ సరిగ్గా అమలయ్యే అవకాశం లేదన్న ఆందోళనలున్నాయి.

కొత్త రాజధాని ఎలా ఉంటుంది?


కొత్త రాజధాని నిర్మాణాన్ని అధ్యక్షుడు విడొడొ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఒక సుస్థిర నగరంలో అందరూ కొత్త జీవితాల్ని ప్రారంభించాలని ఆయన ఆశపడుతున్నారు. ఫారెస్ట్ సిటీ కాన్సెప్ట్‌తో హరిత నగరాన్ని నిర్మించనున్నారు. నగరంలో 65% ప్రాంతంలో ఉద్యానవనాలే ఉంటాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దీన్ని స్మార్ట్ నగరంగా కూడా తీర్చిదిద్దనున్నారు. సౌర విద్యుత్, జల సంరక్షణ విధానాలు, వ్యర్థాల నిర్వహణ వంటివన్నీ కొత్త సాంకేతిక హంగులతో ఉంటాయి. ప్రస్తుతానికి ఐదు గిరిజన గ్రామాలను ఖాళీ చేయించి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. ఈ ఏడాది 184 ప్రభుత్వ భవనాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



గతంలో ఎన్నో దేశాలు పలు కారణాలతో రాజధానుల్ని మార్చాయి...

రాజధానిని మార్చిన దేశాలివే..!

- రాజధాని దేశానికి నడిబొడ్డున ఉండాలన్న కారణంతో బ్రెజిల్ 1960లో రియో డిజనిరో నుంచి బ్రెసీలియాకు మార్చింది.
- 1991లో నైజీరియా లాగోస్ నుంచి అబూజాకు రాజధానిని మార్చుకుంది.
- 1997లో కజకిస్తాన్ కూడా అల్మటి నుంచి నూర్-సుల్తాన్‌కు రాజధానిని మార్చింది. కానీ ఇప్పటికీ అల్మటీయే వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది.
- మయన్మార్ రంగూన్ నుంచి రాజధానిని నేపిడాకు మార్చింది.



అధ్యక్ష భవనం నమూనా

కొత్త రాజధాని నిర్మాణ అంచనా వ్యయం:	3,200 కోట్ల డాలర్లు
రాజధాని నిర్మాణంలో ప్రైవేటు పెట్టుబడులు:	80%
ఈ ఏడాది నిర్మాణం జరుపుకునే భవనాలు:	184
ప్రస్తుతం నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులు:	7 వేలు
తొలి దశలో తరలివెళ్లే ప్రజలు సంఖ్య:	15 లక్షలు
అధ్యక్ష భవనం నిర్మాణం పూర్తయ్యేది:	2024 ఆగస్టు 17 (దేశ స్వాతంత్ర్య దినోత్సవం)
రాజధాని నుసంతర నిర్మాణం పూర్తయ్యేది:	2045 ఆగస్టు 17 (దేశ వందో స్వాతంత్ర్య దినం)

80 ఏళ్లు పైబడ్డ వారికి 'ఇంటి నుంచే ఓటు'

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అమలు: ఈసీ

బెంగళూరు: 80 ఏళ్లు పై బడ్డ వారికి ఇంటినుంచే ఓటేసే అవకాశం కల్పిస్తున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో దీన్ని అమలు చేస్తున్నట్టు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు మూడు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. "80 ఏళ్లు దాటిన వారు కూడా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటేయడాన్నే మేమూ ప్రోత్సహిస్తాం. అలా వెళ్లలేని వారికోసం తొలిసారిగా ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తున్నాం" అని తెలిపారు. "ఇందుకోసం 'సక్షమ్' పేరిట మొబైల్‌యాప్ రూపొందించాం. అందులోకి వెళ్లి ఇంటి నుంచి ఓటేసే ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. ఎన్నికల సిబ్బంది వారింటికి వెళ్తారు. వారిచ్చే ఫామ్ 12డి ద్వారా ఓటేయవచ్చు. మొత్తం ప్రక్రియను వీడియో తీస్తాం. గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటాం" అని వివరించారు. అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు, అఫిడవిట్లు ఆన్‌లైన్‌లోనే దాఖలు చేసేందుకు వీలుగా సువిధ పేరిట మరో మొబైల్ యాప్ రూపొందించినట్టు సీఈసీ వెల్లడించారు. సమావేశాలు, ర్యాలీలకు కూడా దీని ద్వారానే అనుమతి కోరవచ్చన్నారు. అభ్యర్థి గురించి ఓటర్లకు అవగాహన కోసం నో యువర్ క్యాండిడేట్ (కేవైసీ) ఉద్యమం కూడా చేపట్టినట్టు చెప్పారు. "నేరచరిత్ర ఉన్న వారిని అభ్యర్థిగా ఎంచుకునే పార్టీలు అందుకు కారణాలను తమ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఓటర్లకు తెలియజేయాల్సి ఉంటుంది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఇ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు" అన్నారు. కర్ణాటకలో ఎన్నికల తేదీని త్వరలో నిర్ణయిస్తామన్నారు.



3 గంటల ముందే లైట్లార్పితే...

గర్భిణుల్లో మధుమేహానికి చెక్

న్యూఢిల్లీ: గర్భిణులు పడుకోవడానికి కొద్ది గంటల ముందే ఇంట్లో లైట్లను పూర్తిగా ఆర్పేయడమో, బాగా తగ్గించడమో చేస్తే మధుమేహం ముప్పును నివారించవచ్చట. కంప్యూటర్, మొబైల్ స్క్రీన్ల వెలుతురు కూడా ఈ ఆర్పేయాల్సిన లైట్ల జాబితాలోకే వస్తుంది! అమెరికాలోని నార్త్‌వెస్టర్న్ వర్సిటీ తాజా అధ్యయనం ఈ మేరకు తేల్చింది. నిద్రకు ముందు చాలాసేపు లైట్ల వెలుగులో గడిపితే గ్లూకోజ్ నియంత్రణపై ప్రభావం పడుతుందని అధ్యయనానికి సారథ్యం వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మింజీ కిమ్ తెలిపారు. "741 మంది గర్భిణులపై చేసిన ప్రయోగంలో ఇది నిర్ధారణ అయింది. అందుకే వీలైతే గర్భధారణ సమయంలో కంప్యూటర్లు, మొబైల్, టీవీ వాడకానికి పూర్తిగా దూరంగా ఉండటం చాలా మంచిది. కుదరని పక్షంలో కనీసం వాటిని వీలైనంత డిమ్‌గా మార్చుకోవాలి" అని సూచించారు. నిద్రకు ముందు లైట్ల వెలుగులో బాగా గడిపితే పొత్తికడుపు పెరగడం, అధిక రక్తపోటు వంటి సమస్యలకూ దారి తీస్తుందని కూడా హెచ్చరించారు!



వ్యాపారవేత్తలుగా వృత్తి పనివాళ్లు

అదే ప్రభుత్వ లక్ష్యం: మోదీ

న్యూఢిల్లీ: వృత్తి పనివాళ్లకు, చిన్న వ్యాపారాలకు మరింత తోడ్పాటు అందించాల్సిన అవసరముందని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. బడ్జెట్ వెబినార్లలో చివరిదైన 'పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్' పథకంపై ఆయన శనివారం మాట్లాడారు. గ్రామ స్థాయిలో ప్రతి వృత్తినీ విభాగాన్నీ బలోపేతం చేయడం దేశ ప్రగతి ప్రయాణానికి చాలా కీలకమన్నారు. ఇందుకోసం డెడ్‌లైన్లు పెట్టుకుని ఉద్యమ స్ఫూర్తితో పని చేయాల్సిన అవసరముందన్నారు. గొప్పవైన మన పురాతన సంప్రదాయాలను కాపాడటంతో పాటు చిన్న వ్యాపారాలను వాటిలో భాగస్వాములుగా ఉండే వృత్తి పనివాళ్లకు ఇతోధికంగా సాయం అందించడమే పీఎం విశ్వకర్మ సమ్మాన్ పథకం లక్ష్యమని చెప్పారు. సులభ రుణాలు, నైపుణ్య వృద్ధికి అవకాశాలు, సాంకేతిక, డిజిటల్ సాయం, బ్రాండ్ ప్రమోషన్, మార్కెటింగ్, ముడి సరుకు లభ్యత తదితరాల్లో వారికి ఈ పథకం అండగా నిలుస్తుందన్నారు.



వృత్తి పనివాళ్లకు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు అన్ని అవకాశాలూ కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మార్చి 13 నుంచి పార్లమెంటు మలి దశ బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్న నేపథ్యంలో మోదీ శనివారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు.

మోదీ తల్లి స్మృతులపై మైక్రోసైట్

మోదీ మాతృమూర్తి హీరాబెన్ స్మృతుల సమాహారంగా 'మా' పేరిట మైక్రోసైట్ ఆయన అధికార వెబ్‌సైట్‌లో ప్రారంభమైంది. ఇటీవల మరణించిన ఆమెకు నివాళిగా దీన్ని తీర్చిదిద్దినట్టు అధికారులు తెలిపారు. "బిడ్డలకు హీరాబెన్ నేర్పిన విలువలు తదితరాల విశేషాలు సైట్‌లో ఉంటాయి. హీరాబా జీవితం, ఫొటోలు, వీడియోలు, ఆమె వందో పుట్టినరోజు సందర్భంగా మోదీ రాసిన బ్లాగ్, ఆమె మృతిపై పలు దేశాధినేతల స్పందన, నివాళులు కూడా ఉంటాయి" అని వివరించారు.

రూ.600 కోట్ల కుంభకోణం!

'లాండ్ ఫర్ జాబ్స్'పై ఈడీ
- లాలూ కుటుంబీకుల ఇళ్లలో నగలు, నగదు
- ఆధారాలు దొరికాయని వెల్లడి
- దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: ఆర్‌జేడీ చీఫ్, బిహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ కుటుంబసభ్యుల నివాసాల్లో శుక్రవారం జరిపిన సోదాల్లో దొరికిన నగలు, నగదు, వెల్లడైన పత్రాలను బట్టి నేర విస్తృతి రూ.600 కోట్లకు పైగానే ఉంటుందని ఈడీ తెలిపింది. లాలూ కుటుంబసభ్యుల ఇళ్లలో లెక్కల్లో చూపని రూ.కోటి నగదు, రూ.1.25 కోట్ల విలువైన విదేశీ కరెన్సీ, బంగారం, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొంది. వీటితో పాటు, లాలూ కుటుంబసభ్యుల పేరిట ఉన్న సేల్ డీడ్స్, ఆస్తి పత్రాలు దితరాలను స్వాధీనం చేసుకున్నామని, వీటిని బట్టి నేర విస్తృతి రూ.600 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నట్లు శనివారం వెల్లడించింది. వీటిల్లో రూ.350 కోట్లు స్థిరాస్తులు కాగా, రూ.250 కోట్ల మేర బినామీదార్ల పేరిట లావాదేవీలు ఉన్నాయంది. తేజస్వీ యాదవ్ ఆస్తుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ఈడీ.. ఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కాలనీలోని ఏబీ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఉన్న డి-1088 నాలుగంతస్తుల భవనం తేజస్వీదేనని తెలిపింది. ఈ కేసులో ఈ కంపెనీని 'లబ్ధిపొందిన సంస్థ'గా గుర్తించినట్లు వెల్లడించింది. మార్కెట్ విలువ ప్రకారం రూ.150 కోట్లకుపైగా విలువైన ఈ భవనాన్ని తేజస్వీ, ఆయన కుటుంబం కేవలం రూ.4 లక్షలకే పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఇలాంటివే మరో నాలుగు ఆస్తులను గుర్తించామని తెలిపింది. రైల్వే జాబ్స్ ఫర్ లాండ్ కుంభకోణంపై తమ దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణల్లో భాగంగా లాలూ కుటుంబీకులు, వారి సంబంధీకులు రియల్ ఎస్టేట్ వంటి వివిధ రంగాల్లో వేర్వేరు ప్రాంతాల్లో పెట్టిన మరిన్ని పెట్టుబడులను కూడా వెలికితీస్తామని తెలిపింది. లాలూ ముగ్గురు కుమార్తెలు, కుమారుడు బిహార్ డిప్యూటీ సీఎం తేజస్వీయాదవ్‌కు చెందిన వేర్వేరు ప్రాంతాల్లో శుక్రవారం ఈడీ అధికారులు సోదాలు జరిపిన విషయం తెలిసిందే.



సీబీఐ విచారణకు తేజస్వీ గైర్హాజరు

ఇదే కేసులో తేజస్వీ యాదవ్ శనివారం సీబీఐ విచారణకు హాజరు కాలేదు. వ్యక్తిగత కారణాలు చూపుతూ విచారణకు మరో తేదీని నిర్ణయించాలని ఆయన కోరినట్లు అధికారులు తెలిపారు. సీబీఐ సమన్ల ప్రకారం ఈ నెల 4వ తేదీన జరగాల్సిన విచారణకూ తేజస్వీ డుమ్మా కొట్టారు. తేజస్వీ కోరిన విధంగా విచారణకు మరో తేదీని నిర్ణయించే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ ఆర్జేడీ చీఫ్, మాజీ సీఎం లాలూ యాదవ్, ఆయన భార్య మాజీ సీఎం రబ్రీదేవిని సీబీఐ ప్రశ్నించిన విషయం తెలిసిందే. లాలూ రైల్వే శాఖ మంత్రిగా ఉండగా కొందరు అభ్యర్థులకు ఉద్యోగాలిచ్చినందుకు ప్రతిఫలంగా ఉచితంగా లేక తక్కువ ధరకు భూములను పొందినట్లు సీబీఐ ఆరోపణలు చేస్తోంది. లాలూ కుటుంబం ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తోంది. జేడీయూ అగ్రనేత, బిహార్ సీఎం నితీశ్ కుమార్ కూడా తేజస్వీ వాదనను సమర్థించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ప్రయత్నమే సీబీఐ విచారణ అంటూ విమర్శించారు. అయితే, 2017లో నితీశ్..లాలూపై దర్యాప్తు సంస్థలు చేసిన అవినీతి ఆరోపణలను సమర్థిస్తూ మాట్లాడటం విశేషం.

పన్ను వసూళ్లు రూ.13..73 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.13.73 లక్షల కోట్లకు చేరాయి. ఇది పూర్తి ఆర్థిక సంవత్సరానికి సవరించిన లక్ష్యంలో 83.19 శాతానికి సమానమని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) శనివారం వెల్లడించింది. అలాగే అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 16.78 శాతం అధికంగా నమోదు కావడం విశేషం. సీబీడీటీ ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 10 నాటికి స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 22.58 శాతం అధికమై రూ.16.68 లక్షల కోట్లకు ఎగశాయి. ఇందులో రిఫండ్స్ వాటా రూ.2.95 లక్షల కోట్లుగా ఉంది. అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే రిఫండ్స్ 59.44 శాతం ఎక్కువగా ఉండడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వసూలైన నికర ప్రత్యక్ష పన్నులు మొత్తం బడ్జెట్ అంచనాల్లో 96.67 శాతానికి సమానం. వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లే వృద్ధిని నడిపించాయని సీబీడీటీ తెలిపింది. రిఫండ్స్ పోను నికరంగా కార్పొరేట్ ఇన్‌కం ట్యాక్స్ వసూళ్లు 13.62%, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్‌తో కలిపి పర్సనల్ ఇన్‌కం ట్యాక్స్ వసూళ్లు 20.06% వృద్ధి చెందాయి.

అడవిలోకి రెండు చీతాలు విడుదల

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో ఉన్న చీతాల్లో రెండింటిని అటవీ ప్రాంతంలోకి వదిలినట్లు అధికారులు వెల్లడించారు. 2022 సెప్టెంబర్‌లో ఇక్కడికి చేరుకున్న 8 చీతాలను మొదటగా ప్రత్యేకమైన ఎన్‌క్లోజర్లలోకి, అనంతరం హంటింగ్ ఎన్‌క్లోజర్లలోకి తరలించారు. శనివారం మొదట మగ చీతా ఒబన్‌ను, కొన్ని గంటల తర్వాత ఆషా అనే ఆడ చీతాను అడవిలోకి వదిలామని ఫారెస్ట్స్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ జేఎస్ చౌహాన్ చెప్పారు. మిగిలిన వాటిని కూడా నిర్ణీత సమయాల్లో అడవిలోకి విడిచిపెడతామన్నారు. మొన్న ఫిబ్రవరిలో మరో 12 చీతాలను దక్షిణాఫ్రికా నుంచి ఇక్కడికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే.

సిక్కింలో మంచులో చిక్కిన 900 మంది యాత్రికులు

గ్యాంగ్‌టాక్: సిక్కింలో పర్యాటకులు తీవ్రమైన మంచులో చిక్కుకున్నారు. నాథులా, టోంగో లేక్ నుంచి రాజధాని గ్యాంగ్‌టాక్ వైపు శనివారం సాయంత్రం బయలుదేరిన 89 వాహనాలు దట్టమైన మంచులో చిక్కినట్టు అధికారులు చెప్పారు. వీటిలో సుమారు 900 మంది పర్యాటకులు ప్రయాణిస్తున్నారన్నారు. ఆర్మీ సాయంతో వీరిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు. అడ్డంకులను తొలగిస్తుండటంతో ఇప్పటికే 15 వాహనాలు గ్యాంగ్‌టాక్ వైపు బయలుదేరాయని చెప్పారు. కొందరు ప్రయాణికులను దగ్గరల్లోని క్యాంపులకు తీసుకెళ్తామని వెల్లడించారు.

కొత్త ఎయిర్‌ఫోర్స్‌వన్ నమూనా



నయా ఎయిర్‌ఫోర్స్‌వన్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానం సరికొత్తగా, సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోనుంది. ఎయిర్‌ఫోర్స్‌వన్‌గా ప్రస్తుతం 747-200 రకం బోయింగ్‌లను వాడుతున్నారు. ఇవి 1989-1993 మధ్య అధ్యక్షునిగా చేసిన జార్జి హెచ్.డబ్ల్యూ.బుష్ హయాంవి. వీటి స్థానంలో ఆధునీకరించిన రెండు 747-800 రకం విమానాలను ఎయిర్‌ఫోర్స్‌వన్ కోసం బోయింగ్ సంస్థ సిద్ధం చేయనుంది. సరికొత్త హంగులతో తొలి విమానం 2027లో, రెండోది 2028కల్లా అందుతాయి. విమానం వెలుపలి భాగం రంగులను అలాగే ఉంచాలని తాజాగా నిర్ణయించారు. అయితే అధ్యక్షుడు బైడెన్ సూచన మేరకు ప్రస్తుత రాబిన్ ఎగ్ బ్లూ బదులుగా బ్లూ, వైట్ రంగులు వాడతారు. సకల సౌకర్యాలు, ప్రపంచంలోనే అత్యంత హెచ్చు భద్రతతో కూడిన ఎయిర్‌ఫోర్స్‌వన్ విమానాలను బోయింగ్ సంస్థే తయారు చేస్తూ వస్తోంది. ప్రస్తుత విమానాలను మార్చి కొత్తవి తీసుకోవాలని ట్రంప్ హయాంలోనే నిర్ణయించారు. వాటికి రెడ్-వైట్-బ్లూ- రంగులు వేయాలని అప్పట్లో ట్రంప్ ఆదేశించారు. ఇది ఆయన వ్యక్తిగత విమానం డిజైనే! ఈ ముదురు రంగుల వాడకంతో ఖర్చు పెరగడంతోపాటు డెలివరీ ఆలస్యమవుతుందని బోయింగ్ పేర్కొంది. ఈ నేపథ్యంలో రంగు మార్పు వద్దని బైడెన్ నిర్ణయించారు.

చైనా ప్రధానిగా కియాంగ్

నమ్మకస్తునికే బాధ్యతలిచ్చిన జిన్‌పింగ్



బీజింగ్: చైనా ప్రధానిగా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అత్యంత నమ్మకస్తుడైన లీ కియాంగ్ (63) నియమితులయ్యారు. పాలక చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) తీసుకున్న ఈ నిర్ణయానికి నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సు ఈ మేరకు లాంఛనంగా ఆమోదముద్ర వేసింది. లీ పేరును జిన్‌పింగ్ స్వయంగా ప్రతిపాదించారు. అయితే ఆయన ఎన్నిక ఏకగ్రీవం కాకపోవడం విశేషం! మొత్తం 2,936 మంది ఎన్‌పీసీ సభ్యుల్లో ముగ్గురు లీకి వ్యతిరేకంగా ఓటేయగా మరో 8 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. అనంతరం లీ నియామక ఉత్తర్వులపై జిన్‌పింగ్ సంతకం చేశారు. ఆ వెంటనే ప్రస్తుత ప్రధాని లీ కీ కియాంగ్ నుంచి లీ బాధ్యతలను స్వీకరించారు. ఒడిదుడుకులమయంగా ఉన్న చైనా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే గురుతర బాధ్యత ఆయన భుజస్కందాలపై ఉంది. అందుకు చేపట్టబోయే చర్యలను మార్చి 13న మీడియా సమావేశంలో వెల్లడిస్తారని భావిస్తున్నారు. లీకి వ్యాపారవేత్తల పక్షాన నిలుస్తారని పేరుంది. తాజా మాజీ ప్రధాని లీ కి కియాంగ్‌కు కొన్నేళ్లుగా జిన్‌పింగ్‌తో దూరం పెరుగుతూ వచ్చింది. ఒకప్పుడు అధ్యక్ష పీఠానికి పోటీదారుగా నిలిచిన ఆయన ప్రధానిగా తన అధికారాలకు జిన్‌పింగ్ పూర్తిగా కోత పెట్టడంపై అసంతృప్తిగా ఉన్నారు. పదవి నుంచి వైదొలగిన ఆయన రాజకీయాల నుంచి పూర్తిగా రిటైరవుతున్నారు.

24 కోట్ల ముస్లింలను చైనాకు పంపిస్తారా?

ఫరూక్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు

జమ్మూ: దేశాన్ని మత ప్రాతిపదికన విడదీయవద్దని నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా మోదీ ప్రభుత్వాన్ని కోరారు. "దేశంలోని 24 కోట్ల ముస్లింలను ఏం చేయాలనుకుంటున్నారు? సముద్రంలోకి విసిరేస్తారా? లేక చైనాకు పంపిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ సమానావకాశాలను పొందగలిగే రామరాజ్యం కావాలన్నారు. జమ్మూ కశ్మీర్‌లో తొందరగా ఎన్నికలు జరపాలని, రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఈసీని కలిసి కోరాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

భారత్‌పై బిలావల్ ఆక్రోశం

ఐక్యరాజ్యసమితి: కశ్మీర్‌ను పాలస్తీనాతో పోలుస్తూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో మరోసారి నోరుపారేసుకున్నారు. "రెండుచోట్లా పరిస్థితులు ఒక్కటే. రెండు సమస్యలనూ ఐరాస ఇప్పటికీ పరిష్కరించలేదు. కశ్మీర్‌ను ఐరాస ప్రధాన ఎజెండాలోకి తీసుకురాకుండా భారత్ పదేపదే అడ్డుపడుతోంది" అంటూ వాపోయారు. భారత్‌ను గురించి మాట్లాడే క్రమంలో ఒకసారి మిత్రదేశం, మరోసారి పొరుగుదేశం అంటూ ఆయన తడబాటుకు గురయ్యారు.



ఇండోనేసియాలోని జావా సమీప ద్వీపంలో శనివారం మెరపీ అగ్నిపర్వతం బద్దలవడంతో బయటికొచ్చిన లావా, దుమ్ము, ధూళి

సాక్షి హైదరాబాద్

ఆదివారం । 12 । మార్చి । 2023

'బండి'పై కేసులు అమానుషం

సాక్షి, సిటీబ్యూరో: మహిళలపై అత్యాచారాలపై స్పందించని నగర మేయర్ విజయలక్ష్మి.. లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మద్దతుగా రోడ్డెక్కడం విడ్డూరంగా ఉందని మాజీ మేయర్, బీజేపీ నాయకురాలు బండ కార్తీ కారెడ్డి విమర్శించారు. బీజేపీ నేత బండి సంజ య్ తెలంగాణ యాసలో చేసిన వ్యాఖ్యలపై బీఆ ర్ఎస్ నేతలు రాద్ధాంతం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

జేఎన్‌టీయూహెచ్‌లో సదస్సు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్‌లోని బయో టెక్నాలజీ విభాగంలో శనివారం జాతీయ సదస్సు నిర్వహించారు. బయోటెక్నాలజీ విభా గం, భారతీయ మహిళా సైంటిస్టు అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో డాక్టర్ కె.రత్న, ఈసీ మెంబర్, ఐడబ్ల్యూఎస్ఏ ప్రొ. జయలక్ష్మి సదస్సును ప్రారంభించారు. లలితా గురు ప్రసాద్, శర్మిష్టా బెనర్జీ, నబిత, రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, అంజలీదేవి, ప్రొఫెసర్లు శశి కళ, జయశ్రీ, ఎ. ఉమ పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో కారు బీభత్సం

శంషాబాద్: ర్యాష్ డ్రైవింగ్ కారణంగా శంషా బాద్ విమానాశ్రయంలో కారు బీభత్సం సృష్టిం చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శుక్రవారం రాత్రి ఎయిర్‌పోర్టు ప్రధాన రహదారిపై అత్యంత వేగంగా వచ్చిన కారు డివైడర్ మధ్యలో ఉన్న స్తంభాన్ని ఢీకొట్ట డంతో పాటు పక్కనే ఉన్న ప్రకటన బోర్డులను సైతం ఢీకొంది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. కారు డ్రైవర్ శశిధర్‌కు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు.

న్యూస్‌రీల్

సైకిల్ ట్రాక్ రెడీ



సాక్షి, సిటీబ్యూరో: ఔటర్‌రింగ్ రోడ్డు మార్గం లో అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టిన సైకిల్ ట్రాక్ పనులు తుది దశకు చేరుకు న్నాయి. ప్రస్తుతం ట్రాక్‌కు రెండు వైపులా ఆహ్లాదాన్ని పంచే పచ్చదనంతో పాటు, ల్యాం డ్‌స్కేప్ పనులు కొనసాగుతున్నాయి. ట్రాక్‌పై సోలార్ పలకలు ఏర్పాటు చేస్తున్నట్లు హెచ్ ఎండీఏ కమిషనర్ అర్వింద్‌కుమార్ శనివారం ట్విటర్ వేదికగా తెలిపారు. మరో 10 రోజుల్లో సోలార్ పలకలు ఏర్పాటు పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటి అధు నాతన సైక్లింగ్ ట్రాక్ హైదరాబాద్‌లో అం దుబాటులోకి రానున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని 23 కిలోమీటర్ల మార్గంలో ట్రాక్ నిర్మాణం చేప ట్టిన సంగతి తెలిసిందే. పర్యావరణ పరిరక్షణ కోసం సైక్లింగ్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో హెచ్ ఎండీఏ అనుబంధ హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) ఈ నిర్మా ణాన్ని చేపట్టింది. గతేడాది సెప్టెంబర్‌లో మం త్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.100 కోట్ల అంచనాలతో ఈ ప్రాజెక్టును రెండు మార్గాల్లో.. నానక్‌రామ్‌గూడ నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు 8.5 కిలో మీటర్లు, కొల్లూరు నుంచి నార్సింగి వరకు 14.5 కిలోమీటర్ల మార్గంలో చేపట్టారు. 5.3 మీటర్ల వెడల్పుతో, మూడు లైన్లలో ట్రాక్ నిర్మాణపనులు పూర్తయ్యాయి. అన్ని పనులు సకాలంలో పూర్తయితే మార్చి నెలాఖరుకు లేదా ఏప్రిల్ మొదటి వారంలో ట్రాక్‌ను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు.

రైల్వే స్టేషన్లలో జీఎం తనిఖీలు



సాక్షి, సిటీబ్యూరో: దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ శనివారం సికిం ద్రాబాద్, బేగంపేట్ రైల్వేస్టేషన్‌లలో తనిఖీలు నిర్వహించారు.ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఏకే గుప్తా, ఇతర ఉన్నతాధికారులు తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికుల సదుపాయాలను జీఎం పరిశీలించారు. బేగం పేట్ స్టేషన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారు లతో చర్చించారు. ప్రయాణికుల అభిప్రాయా లను తెలుసుకున్నారు. బేగంపేట్ లో ఏర్పాటు చేసిన వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను, రాక్ గార్డెన్‌ను జీఎం సందర్శించారు. సికింద్రాబాద్ స్టేషన్ పునరభివృద్ధి పనులను సమీక్షించారు.

సైక్లింగ్‌ను క్రీడగా స్వీకరించండి

- సర్ గ్రాహం వాట్సన్

సనత్‌నగర్: వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవ డంతో పాటు పర్యావరణ హితానికి తోడ్పాటు నందించే దిశగా ప్రతిఒక్కరూ తమ దైనందిన జీవితంలో సైక్లింగ్‌ను ఒక భాగంగా స్వీకరిం చాలని వరల్డ్ సైక్లింగ్ అలయన్స్ అధ్యక్షుడు సర్ గ్రాహం వాట్సన్ అన్నారు. బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సైక్లింగ్ క్లబ్‌ను శనివారం ఆయన ముఖ్యఅతి థిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల సైకిల్ ర్యాలీని జెండా ఊపి ఆరంభించారు. సైక్లింగ్‌ను ఒక క్రీడగా మలచుకున్న తాను జీవితకాలంలో పొందిన ప్రయోజనాలను, ప్రపంచ సైక్లింగ్ అసోసియేషన్ సారథ్యానికి దారి తీసిన పరి స్థితులను, అనుభవాలను సర్ గ్రాహం వాట్సన్ ఇక్కడి విద్యార్థులతో పంచుకున్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సొసైటీ అధ్యక్షుడు గుస్తీనోరియా మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా హెచ్‌పీఎస్ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అన్ని రకాల వసతులతో క్రీడా మైదానాలను అభివృద్ధి చేశామన్నారు. కార్య క్రమంలో వరల్డ్ సైక్లింగ్ అలయన్స్ తొలి ఉపా ధ్యక్షుడు డాక్టర్ డీవీ మనోహర్, హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్ అధ్యక్షుడు టి.సత్యనారాయణరెడ్డి, హెచ్‌పీఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవ్‌దేవ్ సర స్వత్ తదితరులు పాల్గొన్నారు.



షేక్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మతో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తదితరులు



రాజ్‌భవన్ వద్ద పోలీసుల బందోబస్తు



రాజ్‌భవన్ గోడలకు లేఖలు అంటిస్తున్న బీఆర్ఎస్ మహిళా నేతలు



ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఆందోళన

ఢిల్లీలో ఈడీ.. సిటీలో వేడీ

కవిత విచారణ నేపథ్యంలో గులాబీ శ్రేణుల ఆందోళన

- పలు పోలీస్‌స్టేషన్లలో బండి సంజయ్‌పై ఫిర్యాదు
- ఈడీ ఆఫీసు ఎదుట బీఆర్ఎస్ కార్యకర్తల నిరసన
- బీజేపీకి వ్యతిరేకంగా వెలసిన హోర్డింగులు, పోస్టర్లు

సాక్షి, సిటీబ్యూరో: ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను శనివారం ఈడీ విచా రణ జరిపిన నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో రాజకీయం వేడెక్కింది. నగరంలో ఈడీ ఆఫీస్ ఎదుట బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు బండి సం జయ్ కవితనుద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నగరంలోని పలు చోట్ల ఆందోళనలు మిన్నంటాయి. పలు ప్రాంతాల్లో బండి సంజయ్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నగరంలోని ఈడీ కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనలో ఎమ్మెల్యే దానం నాగేందర్, తలసాని సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు. కవిత జోలికి వస్తే రాష్ట్రం అట్టుడికి పోతుందని, బీజేపీ నేతలను నగరంలో తిరగని వ్వమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కవితపై కేసులు పెట్టిస్తు న్నారన్నారు.

పోలీసులు ఈడీ కార్యాలయం గేట్లు మూసివే శారు. ప్రగతి భవన్‌కు టీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. వివిధ ప్రాంతాల్లో మోదీకి, బీజేపీకి వ్యతిరేకంగా ప్రదర్శనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు మోదీని పది తలల రావణు నిలా చూపుతూ హోర్డింగ్ వెలసింది. ఇందులో మోదీ ముఖంతో పాటు మిగతా తొమ్మిది ముఖాలపై ఈడీ, సీబీఐ, ఐటీ, ఈసీ, డీఆర్ఐ, ఐబీ, ఎన్‌సీబీ తదితరాలను పేర్కొన్నారు. బీజేపీలో చేర కముందు అవినీతి ఆరోపణలున్న వారిపై బీజే పీలో చేరాక ఎలాంటి చర్యలు లేవంటూ పలువురు నేతలతో కూడిన పోస్టర్లు వెలిశాయి. వాటిల్లో ప్రస్తుత కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, అసోం సీఎం హిమంత బిశ్వశర్మ, ఏపీకి చెందిన సుజనాచౌదరి తదితరుల ఫొటోలున్నాయి. ఈడీ,సీ బీఐ దాడులు జరిగాక కొందరు కాషాయరంగు పూసుకొని బీజేపీలో చేరారని పేర్కొనడంతోపాటు దాడులకు ముందు, తర్వాత సైతం కవితకు ఎలాం టి మరక అంటలేదనే అర్థం వచ్చేలా ముద్రించారు. వీటిపై బైబై మోదీ అనే హ్యాష్‌ట్యాగ్‌ను ఉంచారు. కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నగరవ్యా ప్తంగా వివిధ పోలీస్‌స్టేషన్లలో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదులు చేశారు.

రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్తత..

బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా గవ ర్నర్‌కు ఫిర్యాదు చేసేందుకు మేయర్ విజయ లక్ష్మి ,డిప్యూటీ మేయర్ శ్రీలతతోపాటు బీఆ ర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ నేతలు రాజ్‌భ వన్‌కు వెళ్లగా అపాయింట్‌మెంట్ లేదని లోనికి రానీయకపోవడతో ఆందోళన చేపట్టారు. బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ రాసిన లేఖను ప్రహరీ గోడకు, బారికేడ్లకు అంటించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అపా యింట్‌మెంట్ దొరక్కపోవడంతో ట్యాంక్‌బం డ్ వద్దకు చేరుకొని అంబేడ్కర్ విగ్రహానికి విన తిపత్రం అందజేశారు.

ఇక తాయిలాల పర్వం

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఎర
- తమ అభ్యర్థికి ఓటు వేయాలని ఒత్తిడి
- ఒక్కో ఓటుకు రూ.5 వేల వరకు చెల్లింపులు
- రేపు జరగనున్న ఎన్నికలకు అంతా సిద్ధం
- బరిలో నిలిచిన 21 మంది అభ్యర్థులు



సాక్షి, రంగారెడ్డి జిల్లా: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి ఎన్ని కల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. మొత్తం 21 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయం త్రం 4 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు రంగారెడ్డి జిల్లాలో 31, హైదరా బాద్‌లో 22, మేడ్చల్‌లో 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సహాయ ప్రిసైండింగ్ ఆఫీసర్లు, ఎన్నికల సిబ్బంది సహా బ్యాలెట్ పేపర్లు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చారు. ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు.

మందు.. విందు..

ఇప్పటివరకు సభలు, సమావేశాలు, ప్రచారంతో బిజీగా కన్పించిన అభ్యర్థులు.. శనివారం రాత్రి నుంచే తాయిలాలకు తెర లేపారు. మద్యం, మాం సంతో పాటు ఓటుకు నోటు వంటి పంపకాలు కూడా ప్రారంభించారు. ముఖ్యంగా నగర శివా రులోని ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు, ప్రైవేటు అధ్యాపకులు, ఉపాధ్యాయులే టార్గెట్‌గా పంప కాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉపాధ్యా యులకు సాయంత్రం మందు, విందులు ఏర్పాటు చేసి, ప్రైవేటు వారికి ఒక్కో ఓటుకు మద్యం సహా రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు గుట్టుగా చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఎలాగైనా ఓటర్లను మచ్చిక చేసుకుని, ఎన్నికల్లో గెలుపొందాలని భావించి అడ్డదారులు తొక్కుతున్నారు.

కీలకంగా 'ప్రైవేటు' ఓటర్లు

ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 29,655 ఓట్లలో 1,265 ఓట్లు మైనారిటీ గురుకులాల్లో, 802 ఓట్లు తెలంగాణ మోడల్ స్కూళ్లలో ఉన్నాయి. 948 ఓట్లు కేజీబీవీల్లో ఉండగా, 480 కోట్లు జ్యోతిరా వుపూలే గురుకులాల్లో ఉన్నాయి. 6,204 ఓట్లు ప్రభుత్వ పాఠశాలల్లో ఉండగా, 24 ఓట్లు ఎయిడెడ్ పాఠశాలల్లో, 1,112 ఓట్లు సోషల్ వెల్ఫేర్ స్కూళ్లలో ఉన్నాయి. 89 ఓట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో, 236 ఓట్లు టీఎస్‌డబ్ల్యూయూఆర్‌లో ఉన్నాయి. టీడబ్ల్యూ ఆర్ఎస్‌లో 36, యూఆర్ఎస్‌లో 13 మంది ఓటర్లు, జెడ్పీహెచ్ఎస్ స్కూళ్లలో 13,820 మంది ఓటర్లు ఉన్నారు. కేంద్రీయ, ఇతర స్కూళ్లలో మరో 61 మంది ఓటర్లు ఉన్నారు. మరో 4,564 మంది ఓటర్లు ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు, ఇంజినీరింగ్, ఇతర ఇనిస్టిట్యూట్‌లలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు. అభ్యర్థుల గెలుపు ఓటముల్లో కీలక పాత్ర పోషించనుండటం తో బరిలో నిలిచిన వారంతా ఈ ఓటర్లపై ప్రధానం గా దృష్టి సారించారు. వీరిని ప్రసన్నం చేసుకునేం దుకు కొంత మంది డబ్బులు ఆశ చూపున్నారు.

తెర వెనుక ప్రధాన పార్టీల లీడర్లు..

- పార్టీలకతీతంగా జరిగే ఈ ఎన్నికల్లోనూ అధికార, ప్రతిపక్ష పార్టీలు కీలక పాత్ర పోషిస్తు న్నాయి. పోల్ మేనేజ్‌మెంట్‌పై అనుభవం ఉన్న ఆయా పార్టీల నేతలు స్వయంగా రంగంలోకి దిగారు. ప్రత్యక్షంగా ప్రచారంలో పాల్గొనక పోయినా.. పరోక్షంగా వారికి సహకరిస్తు న్నారు. ఆర్థిక వనరు లను సమకూర్చడం మొదలు.. పోల్ మేనేజ్‌మెంట్ వరకు అన్నీ వారే చూసుకుంటున్నారు. ప్రైవేటు యాజమాన్యాలకు స్వయంగా ఫోన్ చేసి తాము సూచించే అభ్యర్థులకు ఓటు వేయించాల్సిందిగా ఆయా కళాశాలల యజమానులపై ఒత్తిడి తెప్పిస్తున్నారు.
- అధికార పార్టీకి చెందిన ఓ మంత్రి సహా మరో ఎమ్మెల్సీ ఇం దులో కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసనీయం గా తెలిసింది. వామపక్ష పార్టీ పెద్దలు స్వయం గా రంగంలోకి దిగి పోటీలో లేని ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలకు స్వయంగా ఫోన్ చేసి తమ అనుబంధ సంఘాల అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరుతు న్నారు. ప్రచార గడువు ముగియడంతో అభ్యర్థులు ప్రస్తుతం వాట్సాప్ గ్రూపులు వేదికగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఉపాధ్యా యుల సమస్యలపై ఇప్పటి వరకు చేసిన పోరా టాలు.. బ్యాలెట్ పేపర్‌లో తమ సీరియల్ నం బర్, తమనే ఎందుకు గెలిపించాలి? గెలుపొం దిన తర్వాత ఉపాధ్యాయుల కోసం ఏం చేయబో తున్నాం? వంటి అంశాలను స్వయంగా రికార్డ్ చేసి ఓటర్లకు షేర్ చేస్తుండటం కొసమెరుపు.

ఏర్పాట్లు పూర్తి: జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్

ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 739 పోలింగ్ అధికారులు, సిబ్బం దిని నియమించినట్లు పేర్కొన్నారు. మొత్తం 137 పోలింగ్ కేంద్రాలు కాగా ఒక్కో పోలింగ్ కేంద్రానికి 137 పి.ఓ లు, 137 ఏ.పి.ఓ లు, 319 ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించారు. మొత్తం 593 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన మెటీరి యల్‌ను తీసుకొని పోవడానికి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ సెంట ర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు నియమితులైన పోలింగ్ అధికా రులు, సిబ్బంది ఆదివారం ఉదయం 8 గంట లకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు రావాల న్నారు. రిసెప్షన్ సెంటర్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు.

ఠాణాలకు భవనాలు కావలెను



గ్రేటర్‌లో 25 కొత్త పోలీసు స్టేషన్ల ఏర్పాటు

- హైదరాబాద్‌లో 13, సైబరాబాద్‌లో 7, రాచకొండలో 5
- పీఎస్‌ల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించాలని లేఖ
- అప్పటివరకు అద్దె భవనాలలో స్టేషన్ల నిర్వహణ
- అనువైన వాటి కోసం పోలీసులు వెతుకులాట

సాక్షి, సిటీబ్యూరో: పునర్ వ్యవస్థీకరణలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌లో కొత్త పోలీసు స్టేషన్లు, డివి జన్లు, జోన్లను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. వాటికి అవసరమైన సదుపాయాలను మాత్రం కల్పించలేదు. ఠాణాల నిర్మాణం కోసం అనువైన స్థలాలను కేటాయించాలని పోలీసు ఉన్నతాధికా రులు ప్రభుత్వానికి లేఖలు రాశారు. అయినప్పటికీ స్థలాలను కేటాయించకపోవటంతో.. అద్దె భవ నాలలో కార్యకలాపాలు నిర్వహించాలని అధికా రులు నిర్ణయించారు. ప్రస్తుతం కార్యాలయాల అద్దెలు పెరిగిన నేపథ్యంలో కొత్త ఠాణాలకు భవ నాల ఎంపిక పోలీసులకు తలనొప్పిగా మారింది.

ప్రభుత్వానికి లేఖ..

పెరిగిన జనాభా, వ్యవస్థీకృత నేరాలు, ఇతర సామాజిక అంశాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో కొత్తగా 13, సైబరాబా ద్‌లో 7, రాచకొండలో 5 పీఎస్‌లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆయా అధికారులకు అవసర మైన భవనాల నిర్మాణం కోసం అనువైన స్థలాలను కేటాయించాలని కోరుతూ మూడు కమిషనరేట్ల పోలీసు ఉన్నతాధికారులు రెవిన్యూ విభాగానికి లేఖలు రాశారు. అప్పటివరకు ప్రైవేటు భవనాలను లీజు ప్రాతిపదికన అద్దెకు తీసుకొని కార్యకలాపాలు సాగించాలని నిర్ణయించారు.

భవనాల కోసం శోధన..

కొత్త ఠాణాల నిర్వహణకు అవసరమైన భవనాల కోసం అధికారులు వెతుకుతున్నారు. ఒక్కో ఠాణాలో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, సెక్టార్ల ఆధారంగా 4 నుంచి 5 మంది ఎస్ఐలు, 40-50 మంది కానిస్టే బుళ్లు, వాహనాలు నిలిపేందుకు అనువుగా ఉండా లి. ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండాలి. కనీస సౌకర్యాలున్న పాత ఠాణాలు, కమ్యూనిటీహాళ్లు, ప్రభుత్వ గృహాలతో పాటు ఫోన్ కాల్ రాగానే వెంటనే స్పందించేలా జనావాసాల మధ్య పీఎస్‌లు ఉండాలనే ఉద్దేశంతో కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో కూడా భవనాల కోసం వెతుకుతున్నామని ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. అనుకూలంగా ఉన్నట్టు భావిస్తే లీజు ప్రాతిపదికను ఆయా భవనంలో ఠాణాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

కుర్చీలు లేక తిరుగుతూ..

కొత్త ఠాణాలతో పాటు మూడు కమిషన రేట్లలో కొత్తగా 12 డివిజన్లు, 4 జోన్లు కూడా ఏర్పాటయ్యాయి. ఏసీపీ, డీసీపీ అధికారులను సైతం ప్రభుత్వం నియమించింది. ఆయా అధికారులకు కూడా కార్యాలయాలు లేవు. పలు డివిజన్లలో ఏసీపీలకు కూర్చునేందుకు కుర్చీలు కూడా లేకపోవటం విడ్డూరం. దీంతో ప్రతి రోజు ఆయా డివిజన్ పరిధిలోని ఏదో ఒక పోలీసు స్టేషన్‌లో నిర్వహణ, రికార్డుల పరిశీలన పేర్లతో ఠాణాల నుంచే విధులను నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. ఓ డివిజ న్‌లో అయితే ఏసీపీ ఇంకా బాధ్యతలు చేపట్ట కపోవటం గమనార్హం.

దర్యాప్తు అధికారులకు సీపీ అభినందనలు

బంజారాహిల్స్: ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రవాసాంధ్రుడు చిగురుపాటి జయరాంను దారుణంగా హత్య చేసిన నిందితుడు రాకేష్ రెడ్డికి జీవిత ఖైదు పడటంలో విశేష కృషి చేసిన ఆ కేసు దర్యాప్తు అధికారులను నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పోలీస్‌కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో అభినందించారు. అడ్డంకులు, బెదిరిం పులు ఎదురైనా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా న్యాయస్థానానికి నిందితుడికి సంబంధించిన శాస్త్రీయ ఆధారాలను సమర్పించి శిక్ష పడటంలో అప్పటి బంజారాహిల్స్ ఏసీపీ, దర్యాప్తు అధికారి కే.ఎస్.రావు, సైఫాబాద్ ట్రాఫిక్ సీఐ రమేష్, జూబ్లీహిల్స్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ ఐలు శివశంకర్, చంద్రశేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూ టర్లను, కోర్టు సిబ్బందిని సత్కరించారు.



సత్కారం పొందిన అధికారులతో సీపీ ఆనంద్

పరీక్షల జ్వరం!

- కరోనా తర్వాత వంద శాతం సిలబస్‌తో పరీక్షలు
- పరీక్షల వేళ జ్వరాల బారిన పది, ఇంటర్ విద్యార్థులు
- మరోవైపు కలవరపెడుతున్న సరికొత్త ఫ్లూ



సాక్షి, సిటీబ్యూరో: విద్యార్థులకు పరీక్షల జ్వరం పట్టుకుంది. కరోనా తర్వాత తొలిసారిగా వంద శాతం సిలబస్‌తో పరీక్షలు జరగనుండటంతో కొం తమంది పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థు లకు జ్వరం పట్టుకుంది. ఇప్పటికే పదో తరగతికి సంబంధించి టెస్టులు, గ్రాండ్ టెస్టులు, మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తి కాగా రెండో ప్రీఫైనల్ పరీ క్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. ఇంటర్ విద్యార్థులు మాత్రం వార్షిక పరీక్షలకు సంసిద్ధమ వుతున్నారు. పాఠశాల స్థాయి పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన వారిపై ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు నుంచి వత్తిడి పెరిగింది. ఈసారి వంద శాతం సిలబస్ పరీక్షలు జరగనుండటంతో పాఠ్య పుస్తకాల్లోని అన్ని అంశాలను టచ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో భోజనం కూడా సరిగా తీసుకోని కారణంగా బలహీన పడి జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికే ఆస్పత్రులకు వస్తున్న వారిలో ఫ్లూ లక్షణాలు బయటపడుతుండటం కల కలం రేపుతోంది.

టెన్షన్.. టెన్షన్..

విద్యార్థులకే కాదు.. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు సైతం టెన్షన్‌కు గురవుతున్నారు. ఇరువురికి నిజంగా 'పరీక్షా' కాలంగా తయారైంది. వీరిలో ఏ ఒక్కరు బ్యాలెన్స్ తప్పినా భవిష్యత్తుపై ప్రభావం పడుతోంది. ఎలాగైనా తమ పిల్లలు అందరికంటే మెరుగైన ఫలితాలు సాధించాలని ఇటు విద్యా సం స్థల యాజమాన్యాలు, అధ్యాపకులు మాత్రమే కాదు చివరకు వారి తల్లిదండ్రులు కూడా ఆశిస్తుం టారు. చదువు విషయంలో ఇంట్లో తల్లిదండ్రుల నుంచి కాలేజీలో అధ్యాపకుల నుంచి ఒత్తిడి పెరు గుతుండటంతో విద్యార్థులు మానసికంగా, శారీర కంగా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించే నిపుణులు కాలేజీల్లో లేకపో వడం విద్యార్థుల పాలిట శాపంగా తయారైంది.

అనారోగ్యాల బారిన..

ఉష్ణోగ్రతలతో వేడి పెరిగి ఉదయం వండిన ఆహారం మధ్యాహ్నం వరకే పాడవుతోంది. దీన్ని తీసుకున్న వారు ఆ తర్వాత వాంతులు, విరే చనాలు, టైఫాయిడ్ జ్వరాల బారినపడుతుంటారు. కీలకమైన పరీక్షల సమయంలో పిల్లలు అస్వస్థతకు గురై.. అనారోగ్యంతో మంచం పడుతుండటం ఇబ్బందిగా మారింది. పరీక్షల గడువు సమీపిస్తుండ టం, అనారోగ్య కారణంగా చదవలేకపో వడం, చది విన అంశాలు గుర్తుండకపోవడం, పరీక్షలో ఫెయిలై తే..తల్లిదండ్రులతో పాటు బంధువులు, ఇరుగు పొరుగువారు చులకనగా చూస్తారనే భయంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నట్లు తెలుస్తోంది.

Education

■ లాస్ట్ ఛాన్స్ 100% పాస్ గ్యారంటీ, ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, P.G., డిప్లొమా, ఏప్రిల్ పరీక్షల్లో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి, ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. ఫోన్ : 6305979755 [H-792989]

Real Estate

■ శంషాబాద్, చేవెళ్ల, పరిగి, షాద్‌నగర్, శంషాబాద్, శాంతూర్, మహబూబ్‌నగర్, భూములు ఓపెన్ ప్లాట్స్, విల్లాస్, ఫామ్ హౌస్, అపార్ట్‌మెంట్స్ అమ్మబడును & కొనబడును. ఫైనాన్స్ సౌకర్యం కలదు. ఫోన్: 8555038708, 9440571029 [H-793293]

■ గుంటూరుసిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6425]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లుకట్టి ఇవ్వబడును, అతితక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్‌ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219. [H-792846]

COMMERCIAL

■ Mehdipatnam Commercial Plot 1050Sq.y. 2 Side Rd. 85' Face, 80'M. Road Prime Location Suitable for Branded Showrooms. Ph : 8309646354 [H-793464]

■ 2040sft Prime Space Sale Panjagutta Contact: 9849021743 [HA-9495]

FLAT FOR SALE

■ CHIKKADPALLY Fully Furnished 2BHK Flat for sale, S/F, 1st Floor, UDS 50 Square Yards, Metro Piller-1123 Ph: 9848110543 / 8885566086 [HA-92437]

■ Shankarpally HMDA 2BHK Flat, 26.5 Lakhs, East Face, 1st Floor, Lift, Car Parking. Ph : 9246538477 [H-787396]

■ Neredmet, Beside Rama krishna Puram Rythu Bazar 2&3 BHK DLX Flats, Occupation 8 Months, Community of 75 Flats. Ph : 9849529518, 9440148865 [HA-92435]

■ SEC-BAD Contonment Quiet Peaceful Pollution Free Location 3BHK Flats Nearing Completion Gated Community Clubhouse Swimmingpool Ph: 8247859501 [H-793343]

■ Location: Madinaguda Near Allwyn X Road, New 2&3 BHK 1217, 1400, 1450 Sft. West Ready, 10 Mtrs from NH9, Rs. 6500 Sft. Neg. Call: 8125456363 [H-793626]

■ Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2 & 3 BHK, 1000sft.-1550 sft. GYM, Function Hall, Play Area, Ready to Occupy Ph: 8790738313, 8008813256. [H-796728]

■ Flats for Sale at Tellapur Gated Community. Occp by Aug 2024. PMC by TATA Projects. Contact : 9063706579 [HA-28957]

FARM LAND FOR SALE

■ SVT ఫాంల్యాండ్స్ & డెవలపర్స్ కేవలం 15లక్షలకే 1/2 ఆరఎకరము శ్రీగంధం మొక్కలతో మరియు 5సం॥లలో 10లక్షలు బై బ్యాక్ అగ్రిమెంట్, ఇది కేవలం మొదటి 50 మందికి మాత్రమే, త్వరపడండి, ఫోన్ : 9177619716 [HA-1076]

HOUSE FOR SALE

■ జవహర్ నగర్, బాలాజీ నగర్ దగ్గర 80 చ॥గ॥ E/F 1 రేకుల ఇల్లు అమ్మకానికి కలదు (Notary) ధర 32 లక్షలు, అన్ని వసతులతో (కరెంట్, వాటర్, ఇంటి పన్ను) ఫోన్ : 9247167420, 8247395026 [H-796871]

■ SRS కన్‌స్ట్రక్షన్స్: ఇల్లు 100% వాస్తు ప్రకారం నాణ్యమైన మెటీరియల్‌తో మీకు నచ్చిన పద్ధతిలో తక్కువ ధరకే నిర్మించి ఇవ్వబడును. ప్లానింగ్, పర్మిషన్, బోరెవెల్, లోన్ సౌకర్యం. ఫోన్ : 9246171832 [H-792988]

■ BHEL, New MIG, Indpdt House 200 Sq. Yards, East Face, 3 BHK, Ph : 94933 15951, 10 am to 7 p.m., Price 2 Cr. Nego, Road No.7 [B-475]

■ Urgent Sale 2bk Ind house 180sy, EF, Narmada Homes, korremula, narapally uppal. 9393755541 [HA-92466]

■ G+1 House For Sale at Bollaram (Near Nizampet) Coming Rents 30000. Price 98 Lakhs. Contact : 9100070707 [H-787394]

■ Chintal Ganesh Nagar, Nr Main Road, Indp house N/F 200.Sq.yrds G+2 + Penthouse, 5500 sft, builtup area, Rents 75,000 P/M, Budget: 2.50Cr Negotiable. Ph: 9966379170 [H-793346]

■ 2BHK Flats & INDP. Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy, Ph: 8885060741, 9700974808. [HA-10349]

■ Munaganoor Hayathnagar 404 Sq. Yds, P.No. 63 & 64 Sy.No. 64, Indp. House E/F & P.No. 68, 196 Sq.yds. S/F Plot For Sale 100% Vastu. Ph: 9010219658, 9059071317 [H-796865]

■ 300 Sq. Yds. Ind. House Kamalapuri Colony Phase-II (Near Srinagar Colony) Rectangle (45x60) Plot G+2 1400 Sft. Each Floor N W Facing, 30' Road, Clear Title. Ph : 9701328462 [HA-10077]

LAND FOR SALE

■ మహేశ్వరం, మన్‌సాన్‌పల్లి, నాగారం, అమీర్‌పేట్, దుబ్బచర్ల, శ్రీశైలం హైవే లోని భూములు, రీ-సేల్ ప్లాట్లు కొనబడును. ఫోన్ : 9966521191 [H-792845]

GAJWEL-PRAGNAPUR
LAND FOR SALE
2 Acres @ Vatipally
Nr.Kondapochamma
Temple, Jagdevpur (M)
9505056295

■ రంగారెడ్డి జిల్లా మాడ్గుల మం॥ కొలుకులపల్లి గ్రా॥ సాగర్ హైవే, విలేజ్ రోడ్ ఫేసింగ్‌తో 1-30 గుంటల భూమి అమ్మబడును సంప్ర. 9177097753. [H-792990]

■ మద్దూర్ గ్రామం, పాములపాడు మండలం, కర్నూలు జిల్లాలో నీటి పారుదల గల వ్యవసాయ భూమి 20.5 ఎకరాలు అమ్మకానికి కలదు. సంప్ర : 82175 81518 [L-794998]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1761]

■ ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, జగ్గంపేట, హైవే 216, హాఫ్ km గుర్రపాలెం, ధారురోడ్ ఆనుకొని లేఔట్‌కు అనువైన భూమి ఎ 5.05 సెంట్లు, ఎకరం 6 కోట్లు అమ్మబడును. 9296107984 [G-6334]

■ 2 Agriculture Lands for Sale. 8.15 Acre Sangareddy Hadnur (V) Per Acre 60 Lakhs Road Bit. 8.25 Acre Bhongir dist. Ramannapet (M), Per Acre 1 Cr. Slightly Nego. Ph : 9701992071 [HA-10370]

LEASE

■ ABIDS, METHODIST Complex Next to SBI Gunfoundry, Shops/ Offices From 270 to 11,000 Sft On Wards for Lease Call: 9502300199 [H-793344]

PLOT FOR SALE

■ అంబర్ పేట - కోహెడ ORR రోడ్డు 1600 గజాల కమర్షియల్ బిట్, బెంగళూరు హైవే, 4 సైడ్స్ రోడ్డు, LRS, ఫుల్ పెయిడ్ పర్మిషన్ కలదు, అవుట్ రేట్, డెవలప్‌మెంట్‌కు కలదు. ఫోన్: 9666537593 [H-787395]

■ గజం రూ. 5499/-కే DTCP లేఔట్‌ను క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ సదుపాయాలతో ఆలేరు (వరంగల్) హైవే దగ్గర ఈరోజే ప్రారంభిస్తున్నాము. 2 గ్రా. గోల్డ్ ఫ్రీ, సైట్ చూడటానికి కాల్ చేయండి : 7730884948 [HA-92597]

■ 121 గజాల ప్లాటు రూ. 60,000/- మాత్రమే, 0% డౌన్ పేమెంట్, ప్రతి నెల EMI రూ. 3600/- మాత్రమే, M/F ఏజెంట్స్ కావలెను. ఫోన్: 8121992446 [HA-92582]

■ విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6300/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1760]

■ JB Infra : విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో High రిటర్న్స్ DTCP ప్లాట్స్ @ 8500/- to 13,000/-. RRR దగ్గరగా సాగర్ హైవేలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 99895 84648 (రాంబాబు) [B-373]

■ HMDA, DTCP లేఔట్ నాగోల్ X రోడ్ నుండి 15 కి॥ తారామతిపేట ORR ఎగ్జిట్ 10 నుండి 3కి॥ బండారావిర్యాలలో కద్తాల్ ఆల్ డెవలప్‌మెంట్స్‌తో ఓపెన్ ప్లాట్లు. ఫోన్ : 8977567543 [HA-10823]

■ యాదాద్రి టెంపుల్ 18కి.మీ. YTDA లేఔట్ ఓపెన్ ప్లాట్లు అన్ని అత్యాధునిక సదు॥ & ఆలేరు DTCP వెంచర్‌లో EMI సౌకర్యం కలదు ఫోన్ : 9010884728 [H-792746]

■ బాంబే హైవే సదాశివపేట్ టౌన్ మినీట్యాంకు బండు దగ్గర గేటెడ్ కమ్యూనిటీలో DTCP అప్రూవ్డ్ అన్ని వసతులు ఉన్న ప్లాట్లు ఇండ్ల ప్రక్కన కలవు. సంప్ర : 9346241415 [H-793387]

■ భువనగిరి హైవేకు దగ్గరిలో గజం: 3999/- స్పాట్ రిజి: ఫార్మ్ ప్లాట్ కొనండి మొక్కలతో ఒక సం.లో డబుల్ అయ్యే అవకాశం. ఫోన్ : 9030601717 [H-796753]

■ 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల ఈక్వల్ EMIతో రాజాపూర్ దగ్గర అన్ని డేవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA(HMDA) లేఔట్లో ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్. Ph: 9949695027 [HA-1082]

■ కంపెనీ డైరెక్ట్ సేల్ ఫాం ల్యాండ్ చ॥గ॥ కేవలం 1600 రూ.లు మాత్రమే విత్ ప్లాంటేషన్ తో ఆలేరు రైల్వే స్టేషన్‌కి 3KMS దూరంలో, నో బ్రోకర్స్ ఫోన్: 9000008168 [HA-5412]

■ కేవలం గజం రూ.7,499/-& 13,999/- రాబోయే మైక్రోసాఫ్ట్ కంపెనీకి దగ్గర్లో DTCP Layout @ షాద్‌నగర్, స్పాట్ రిజిస్ట్రేషన్ R.R.R. లోపల, బ్యాంక్ లోన్ సదుపాయం. సంప్ర: 9032922944. [H-793381]

■ సాగర్ హైవే Nr. ఫార్మాసిటీ & అమెజాన్ డాటా సెంటర్, యాచారం. 100Ft. రోడ్ ఫేసింగ్ తో, HMDA, DTCP & ఫాంల్యాండ్ లేఔట్ లో ఓపెన్ ప్లాట్లు కలవు రెడీ టు కన్‌స్ట్రక్షన్. ఫోన్: 7013272282 [H-793715]

■ Isnapur Near Chitkul (Patancheruvu) Plot for Sale 150 Sq.yds. Per Sq.yds 12000. Ph : 8019255255 [H-796756]

■ Chakripuram, 3Km from ECIL, 200 Sq.Yards, N/F, LRS Paid, 53K/Sq.Yard, Negotiable, Ph. 9849356001 [HA-10281]

■ HMDA & DTCP Approved Plots for sale @ Thokkuguda & Pharmacity. To Know Details, Please call 9121797089 [HA-92558]

■ Residential / Commercial 250 / 1000 yds East Secundrabad, Dairy Farm Road, Opp: Vedvihar, Boinpally, Ph : 9396395773, 8143266055 [HA-5242]

■ Plot for Sale, 241 Sq.yds, East Facing, Full LRS Paid Padmashri Hills Bandlaguda Jagir. Contact: 8522958864 [HA-10364]

■ Bollaram, Rukmini enclave, corner plot for sale 300 yds, LRS full paid, price 59000/- per yard. Ph.9505899055 [HA-592]

@Koheda Near Pedda Amber pet-HMDA (LRS) approved plots of sizes 181, 319, 233, 520 sq yards Contact.9246363369/9666759480 [H-796731]

■ Muthangi Near ORR 267 Sq. yards (60x40) E/N Facing Plot for Sale, LRS Approved, Contact : 8179583254 [HA-10354]

■ Medchal: KLR NJR HMDA Layout Open Plot 200 Sq.Yards East Facing for Sale. Plot No.734, Phase: 2. Contact: 9701154143 [H-787389]

PROPERTY FOR SALE

■ 374 sqyards Gplus 1 House near to collector Office and NIT clg Hanamkonda 7989106048 [HA-10309]

TO-LET

■ Machabollaram, Opp: Water Tank, Newly constructed 2bhk flats 100% vastu, 24hrs Manjeera water rent / sale 9177837855 [HA-92569]

■ PG Accommodation Near Mehdipatnam for Working Women only Two persons Excluding food Also day Care Available From 9-6pm Ph: 6309664242 [H-793629]

Services

■ Accounting Services we will Providing All P/F Time Accounting Services Weekly, Monthly Basis Data updating in Tally, GST, TDS, ESI, PF, IT Returns, All Regi. Ph : 6301867107. [H-793604]

BUSINESS SERVICE

■ ఫండ్స్ ఏర్పాటు చేయబడును చారిటబుల్ ట్రస్ట్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్లు / సొసైటీలకి C.S.R. ఫండ్స్, డొనేషన్స్ ఇప్పించబడును. ఫోన్ : 9851595954 [H-796752]

■ మీ బంగారుపై (92%) బ్యాంకుల్లో గానీ, ముత్తూట్, మణప్పురం ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నచో మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సంప్ర॥ 8247630166 [H-793386]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792829]

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 9494995999 [H-787442]

BUSINESS OFFER

■ తక్కువ పెట్టుబడితో నెలకు 20వేల నుండి 50వేల వరకు సంప్రాదించాలను కుంటున్నారా M/F సేల్స్‌మెన్స్ కావలెను. వివరాలకు సంప్ర: 9177923958, 9440094170 [H-787488]

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన, LED's, TVs, AC's Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/బిజినెస్ లోన్స్ ఫైనాన్స్ సౌకర్యం. ఫోన్: 9100729447 [HA-3022]

■ ఇంటి నుండి పార్ట్ టైం చిన్న పెట్టుబడితో, ఇతరులకు ఉపాధిని & ప్రజలకు ఆరోగ్యాన్ని, కల్పించే బిజినెస్. స్త్రీ/పురుషులకు అవకాశం www.fitnessfoods.co ఫోన్: 9494949937/ 24 [H-793726]

■ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల లో ఉన్న Open Plot, అగ్రికల్చర్ ల్యాండ్స్, బిల్డింగ్‌లపై 50పై INT లోన్ ఇవ్వబడును. ఫోన్:8143276569, 7396116099 [H-792747]

FOR SALE

■ Boutique for Sale, Vasanth Nagar, KPHB with Counter, Cutting Table & 4 Machines in 450sft Shop. Ph: 8008900467 [H-787388]

INVESTMENT

■ భూమి పైన పెట్టుబడి పెట్టే వారికి సువర్ణ అవకాశం, యాదగిరి గుట్టకి దగ్గరలో 242Sq. కొనండి. ప్రతినెలా అద్దె పొందండి. ఫోన్ : 9182282332. [H-787450]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10367]

■ Maxlife టర్మ్, పెన్షన్ & జీవిత బీమా నెలకు 2 కోట్ల లైఫ్ కవర్ 1090. కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ రోజుకు 17 కరోనా ఓమిక్రాన్ పాలసీ. ఫోన్ : 9000008169 [HA-5413]

మీ ముద్దుల చిన్నారుల జన్మదిన వేడుకనాడు శుభాశీస్సులు తెలియజేయండి
Happy BirthDay!
మీ ప్రకటన కలర్‌లో కేవలం రూ.750/-లకే హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో ప్రచురించబడును.
(ఈ ఆఫర్ 5 సం॥లోపు చిన్నారులకు మాత్రమే)
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.
సాక్షి క్లాసిఫైడ్స్ 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34. సంప్ర: 9912225453

TAX CONSULTANT

■ It Returns, GST, Firm, Labour, Food Licence, Pvt Ltd, Trade Mark Reg, Trade Licence, Home Loans, Business Loans 9121204476 [H-793289]

HEALTH CARE

■ మీరు చాలా సంవత్సరాల నుండి B.P/ Sugar, కిడ్నీ సమస్యలు, నరాల బలహీనత, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు, డయాలసిస్ లాంటి సమస్యలతో బాధ పడుతున్నారా? ఈ సమస్యలన్నింటికి మందులు వాడకుండా నయం కావాలనుకుంటున్నారా? సంప్ర: 6301728778 [H-793574]

PERSONAL CARE

CHANGE OF NAME

■ ఆర్తి రమేష్ తెంభారే భర్త కౌస్తుభ్ పటేల్ జననం: 7 డిసెంబర్ 1990, నివాసం: ఇ-304, వెర్టెక్స్ పనాచి, కోకాపేట్‌కు చెందిన నేను నార్సింగి, హైదరాబాద్ వద్ద 8 మార్చి, 2023 తేదిగల అఫిడవిట్ ప్రకారం నా పేరును ఆర్తి పటేల్‌గా మార్చుకున్నాను. [WB-57443]

■ నేను, మౌనిక దంపా D/o వెంకట రామి రెడ్డి దంపా, R/o ప్లాట్ నెం. 13, డంపాస్ రెసిడెన్సీ, ప్రగతి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500090, భవిష్యత్తులో అన్ని ప్రయోజనాల కోసం నా పేరును దుంప మౌనిక రెడ్డి గా మార్చుకున్నాను. [DA-7582]

■ I, Jangam Kavitha W/o. Jangam Ramu R/o. 5-959, Chinnana Thota, Old Alwal, Secunderabad - 500010, T.S. have Changed my Name from Jangam Kavitha Rani to Jangam Kavitha for all records purposes. [HA-92600]

■ I, Binu Yadav W/o. Sanjay Yadav Qrtr No. 198/06 Sarwatra New Map. Hyd-500011, T.S., my Name is wrongly Recorded in 10th Class Certificate as KM Binoo. also Intermediate Certificates recorded as SMT Binoo Devi and my husband service recorded as Beenu Yadav, my correct name is Binu Yadav in my husband service record No. 14428329K, Rank BHM (GNR) [H-796821]

■ I, Bakhtawar Qutub W/o Mohammed Ayoub Khan, Age 25Years, R/o Langar Houz, Hyderabad, has changed my name from Bakhtawar Qutub to Shaista Bakhtawar Qutub, vide Affidavit number 7605, dated 09-03-2023 before notary by K. Satyanarayana. [HA-10301]

■ (Shakeena Daneel) D/o Bathula John Daniel born on 28/4/2000 residing at 6-14 Bichkunda 503306 changed my name to (Bathula Shekinah) [WB-58009]

■ I, Devkathe Balaji Rao R/o. 4-7-155/11/5, Rambagh, Attapur, R.R. T.S. Have Changed my name Balaji Rao S/o. Piraji Rao to Devkathe Balaji Rao S/o. Devkathe Peeraji Rao. [H-797601]

OLD AGE HOME

■ వృద్ధులను, పేషెంట్లను, చిన్నపిల్లలను చూసుకొనుటకు, కేర్ టేకర్స్‌ను, వంట/ఇంటి పనులను చూసుకొనుటకు సామర్థ్యము కలిగిన వారిని మీ ఇంటికి పంపబడును. రాయల్ సర్వీసెస్. సంప్ర: 8841347827 [H-793290]

■ రత్న చంద్రన్ సర్వీసెస్: పేషెంట్స్ కేర్ బెడ్ రిడన్ పెరాల్సిస్, కోమా, వృద్ధులకు, వృద్ధాశ్రమముల కు, హాస్పిటల్లో ICU అటెండర్ గా అల్జిమేరియా, బేబీకేర్ కు సంప్రదించండి : 9769244048 [HA-92516]

■ అరుణోదయ ఓల్డేజ్‌హోమ్ తార్నాక నందు వృద్ధులకు & Paying Guest కు అతి తక్కువ ధర లో Singles Sharing Rooms తో ఇంటి భోజనం కలదు. Ph: 7794030847/ 9703893158 [H-796817]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్యం, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-793524]

LOST

■ I, Grace Sulochana W/o Golla Ravi Kumar, Residing 3-609/150, Flat No. 102, Ram Krishna Residency, Anand Nagar Colony, Khairathabad, Hyd-500004. I have Lost my Sale Deed Document no. 552/1995, SRO Punjagutta, Flat No. 302 of Anand Nagar Colony, Khairathabad while shifting house if found Call 9966099997 [HA-13706]

TOURS & TRAVELS

■ కాశీయాత్ర, గంగానది పుష్కరాలు 17/4, 15రో॥ 17యా॥ ఏసీ స్లీపర్ బస్, టిఫిన్, భోజనం, 26,500, 10/5 చార్‌ధామ్ యాత్రా, 15 రో॥ 12 యా॥, మా టూర్స్: Ph 6304230161, 9493652100 [H-796754]

■ 15/5, 5/6 బద్రీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి, 5/7, 7/7 అమర్‌నాథ్, వైష్ణవీ, ప్రతి 10 టికెట్ల బుకింగ్‌పై 2గ్రా గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్ : 8121682275, 9849747093. [H-793529]

■ 8/4/23, 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకాలు, 35 యా॥ 17రో॥, 20/5/23 బద్రీ, కేదార్‌నాథ్, 14 రో॥, 8/6/23 కాశీలో 9 ని॥ 13 రో॥, 8/6/23 కాశీ, నేపాల్, ముక్తినాథ్ 14 రో॥, 9/6/23 శ్రీలంక యాత్ర. సంప్ర: భాస్కర రావు ఫోన్: 9848486847 [H-793528]

■ సురేష్ టూర్స్: రామేశ్వరం జూన్ 23, గోవా ఆగస్టు 18, కర్ణాటక జులై 29, ట్రైన్ రిజర్వేషన్ + వసతి + ఫుడ్ సౌకర్యం. సంప్ర: 9440734701, 7702108471 [H-793340]

■ మహర్షి యాత్రలు (i) 1/4 మహారాష్ట్ర 11 రోజులు, (ii)19/4 నేపాల్-ముక్తినాథ్, కాశి (iii) 16రోజుల చార్ధామ్ 11/5 & 25/5 & 10/6, (iv) 29/6 అమర్నాథ్, వైష్ణోదేవి, నవదుర్గలు 17రోజులు, శర్మ 8019821107 [G-6308]

■ S.V.Tours & Travels చార్‌దామ్, వైష్ణోదేవి, అమర్‌నాథ్, తమిళనాడు, 5 రోజులు/ కర్ణాటక, అస్సాం, కాల్: రానాజీ: Ph: 6301578513, 7997819622 [H-793630]

TV REPAIR

■ TV World. LED, LCD TV Repair, LG, Samsung, Sony, Panasonic, MI, VU, 1Plus, Realme. All TV Service, Ramanthapur Ph : 8978978032. [H-787393]

Wanted

■ వృద్ధులను, పేషెంట్లను, చిన్నపిల్లలను చూసుకొనుటకు, వంట/ఇంటి పనులను చూసుకొనుటకు సామర్థ్యము కలిగిన ఆయాలు, అటెండర్లు, వర్కర్స్ అర్జెంట్‌గా కావలెను (స్త్రీ/పు) 24గం॥లు సంప్ర: 8841347827, రాయల్ సర్వీసెస్, హైదరాబాద్. [H-793291]

■ ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్ నాగోల్‌లో రిసెప్షనిస్టు F(2), Exp అకౌంట్స్ M & F(2), డిజి-మార్కెట్ M/F(5), ఆఫీస్ వర్కర్స్ F(3), టెలికాలర్స్ 10(F), జీతం + ఇన్సెంటివ్ Ph: 9849998688 [H-793631]

■ మల్లాపూర్, తార్నాక, Hydలో ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు ఆడపనిమనిషి కావలెను, మంచి జీతం, భోజనం+వసతి, కొంచెం శారీరక వైకల్యం ఉన్న పర్వాలేదు. ఫోన్: 9849837483 [H-796818]

■ SR R/E మార్కెటర్స్ & డెవలపర్స్ కం. కి ఓపెన్ ప్లాట్స్ అపార్ట్‌మెంట్స్ సేల్ చేయుటకు అనుభవం గల టెలి కాలర్స్, టీం లీడర్స్ AGMS, GMS కావలెను @ హస్తినాపూర్. సంప్ర: 8466888744, 8688895377 [H-796820]

■ మెహిదీపట్నం లోని మా ఆఫీస్ మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్, టెలి కాలర్స్ కావలెను. జీతం : 10వేలు+ కమీషన్. సంప్ర: 6309278165 [H-796755]

■ గోమాత భక్తులలో కావలసిన వారికి 5000/-ల నుండి 1000000ల రూ.లు అంచెలంచెలుగా అప్పు ఏర్పాటు చేసి జీతం లేదా కమీషన్ పొందు వివరాలకు సంప్ర: 9502907465 [H-793725]

■ లేడీ టెలీ కాలర్స్,లేడీ రిసెప్షనిస్టులు, మేనేజర్స్ అర్జెంట్‌గా కావలెను. MCA/MBA/ M.Tech/B.Tech. డిగ్రీ/ఇంటర్/ఎనీ క్వాలిఫై, జీతం: 25 వేలు ఆ పైన. డైరెక్ట్: 7799682256 [HA-2661]

■ ప్రముఖ బ్యాంక్ DSA లో పని చేయుటకు (లేడీ) టెలి కాలర్స్ కావలెను. Qly: 10th- డిగ్రీ, జీతం: 8K-12K+ ఇన్సెంటివ్స్, రాధిక థియేటర్ బ్యాక్ సైడ్, A.S. రావ్ నగర్, ECIL. ఫోన్ : 9030029292, 9866829292 [H-793388]

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డ్రైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-792844]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10366]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీవార్డెన్స్, లేడీసూపర్‌వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph : 9391036931 / 9246585901 [HA-10360]

■ వెంటనే కావలెను, సేల్స్ చేయుటకు లేడీస్ & జెంట్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డిస్ట్రిబ్యూటర్స్ అన్ని ఏరియాలలో TS & AP లో కావలెను, శాలరీ: 1 లక్ష ఆపైన Ph: 7901373777, 9885690883 [H-792831]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792835]

■ నార్సింగి(మంచిరేవుల)లో ఒక ఇంట్లో వంట చేయడానికి ఒక మహిళా శాఖాహార వంటమనిషి కావలెను. ఫోన్ నంబర్. 9866041844. [H-793572]

■ ఉన్నతి ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు Tally, MS-Office, లైఫ్ స్కిల్స్‌లలో ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ఇవ్వబడును. వయస్సు: 18-30సం. ఫోన్: 8977000761, 9030646371 [HA-92347]

■ 24గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు అర్జెంటుగా 18-50 సం॥లోపు స్త్రీలు కావలెను. ఆకర్షణీయ జీతం: 15-18వేలు, రూం+భోజనం. Ph: 9398165519 [H-793332]

■ టోలిచౌకిలోని ప్రముఖ కంపెనీ కొరకు కట్టింగ్, ప్యాకింగ్ హెల్పర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. జీతం: 9గం -9000/-, 12గం -12000/-, సంప్ర: 9951629777, 9059423396 [HA-13869]

■ ప్రముఖ మ్యారేజ్ బ్యూరో నందు పనిచేయుటకు లేడి టెలీకాలర్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్, రామంతాపూర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్ : 9581566072 [HA-10346]

■ RS ఉత్తరిక చిట్ ఫండ్ Pvt. Ltd., తార్నాక బ్రాంచ్ లో సేల్స్ మేనేజర్స్, సాలరీ 25K+ఇన్సెంటివ్స్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్, సాలరీ 20K+ ఇన్సెంటివ్స్ (M/F) కావలెను. ఫోన్ : 9948797272. [H-793288]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్‌లో వృద్ధులను చూసుకొనుటకు, పేషెంట్ కేర్, కేర్‌టేకర్స్, స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 18000/- రూము + భోజన సౌకర్యం, ఏజెంట్ కమిషన్ 5K ఇవ్వబడును. Ph: 9390427694 [H-778976]

■ ప్రముఖ R/E కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు సేల్స్ ఆఫీసర్, సేల్స్ మేనేజర్, P/F టైం, నె॥ 30K & Above సంపాదన, No. Age & Qualification, Ph: 8309210029 [H-792947]

■ హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పనికు రెసి॥ బేబీకేర్ టేకర్స్, రెసి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం స్త్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793526]

■ శ్రీ కృష్ణా ఓల్డేజ్ హోమ్‌కేర్ Hydలో పెద్ద వారికి, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కావలెను. జీ: 16000/- రూం+ మీల్స్ ఫ్రీ. (ఏజెంట్ కమీషన్ కలదు). సంప్ర: 9000448989 [H-793525]

ప్రమాద బీమా చెక్కు పంపిణీ

బంజారాహిల్స్: దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ. రెండు లక్షల ప్రమాద బీమాను విజయవంతంగా అమలు చేస్తున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ కు చెందిన బీ ఆర్ఎస్ కార్యకర్త గుంటి నాగరాజు గత ఏడాదిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు పార్టీ కల్పించిన ప్రమాద బీమా రూ.రెండు లక్షలు మంజూరయ్యాయి. ఈ చెక్‌ను క్యాంప్ కార్యాలయంలో మృతుడి భార్యకు అందచేశారు. కార్యకర్తలకు తాను ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు కష్టం వస్తే సీఎం కేసీఆర్ భరోసాగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నగేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దానం

నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠాలో ముగ్గురి అరెస్టు



దూద్‌బౌలి: నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లను తయారు చేసి విక్రయిస్తున్న ముఠాలోని ముగ్గురిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 52 నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. శనివారం చార్మినార్ ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ఏసీపీ రుద్రభాస్కర్ వివరాలు వెల్లడించారు. చాంద్రాయణగుట్టకు చెందిన మహ్మద్ ఖలీముద్దీన్ (45), రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ ఫెరోజ్ అలియాస్ అఫ్రోజ్ (44)లు నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసి విక్రయిస్తుండగా 2022లో బాలాపూర్, పహాడీషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా వీరంతా కార్వాన్ మారుతినగర్‌కు చెందిన ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ అబ్దుల్ బాసిత్ అలియాస్ బాసిత్ (35)తో జతకట్టి మరోసారి నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లను విక్రయించడం ప్రారంభించారు. దీనిపై ఫిర్యాదు అందడంతో..ఈ నెల 10వ తేదీన ఖలీముద్దీన్ వట్టెపల్లి బహార్ ఫంక్షన్ హాల్ వద్ద నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లను అందజేస్తున్నాడనే విశ్వసనీయమైన సమాచారం మేరకు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఫలక్‌నుమా పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మహ్మద్ ఖలీముద్దీన్, మహ్మద్ ఫెరోజ్, అబ్దుల్ బాసిత్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 52 నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా ఈ కేసులో మరో నిందితురాలు శివాని పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచ్
249/3RT, 1వ అంతస్తు,
ఎస్ఆర్ నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038.

ఇ. వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా/భౌతికంగా స్వాధీనతలోకి తీసుకోబడినదని, అది దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల నుండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు** బకాయిల రాబట్టుకునేందుకు దిగువ తెలిపిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

1. **రుణగ్రహీత పేరు మరియు చిరునామా :** మెసర్స్ సాయి బాలా ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ, ఇ.నం. 15-7-279/4, ధర్తిమాత టెంపుల్ దగ్గర, ముస్లింగంజ్ బ్రిడ్జి దగ్గర, పెట్రోల్ పంప్ ఎదురుగా, బేగంబజార్, హైదరాబాద్, తెలంగాణ - 500 012, **2) ఠాకూర్ భగవాన్ సింగ్, పార్ట్‌నర్, తండ్రి కిషన్ సింగ్,** ఇ.నం. 3-14-36/18/31/5, 1వ అంతస్తు, వివేక్ నగర్, రామంతాపూర్, అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ - 500 013, **3) శ్రీమతి విద్యా ఠాకూర్, పార్ట్‌నర్, భర్త కిషన్ సింగ్,** ఇ.నం. 3-14-36/18/31/5, 1వ అంతస్తు, వివేక్ నగర్, రామంతాపూర్, అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ - 500 013 మరణించిన **లేట్ శ్రీపతి రవీందర్ తండ్రి శ్రీపతి చలం** యొక్క ఎస్టేట్, తనఖా పెట్టిన వ్యక్తి / గ్యారంటార్, **4) శ్రీమతి శ్రీపతి వరలక్ష్మి, (మరణించిన వారి భార్య),** ఫ్లాట్ నం. 203, ఇ.నం. 4-1-101/16-203, తిరుమల నివాస్ అపార్ట్‌మెంట్, స్ట్రీట్ నం. 4, భవాని నగర్, నాచారం, ఎంఎం జిల్లా, పిన్ - 500 076, **5) శ్రీ శ్రీపతి నంద కిషోర్ (మరణించినవారి కుమారుడు),** ఫ్లాట్ నం. 203, ఇ.నం. 4-1-101/16-203, తిరుమల నివాస్ అపార్ట్‌మెంట్, స్ట్రీట్ నం. 4, భవాని నగర్, నాచారం, ఎంఎం జిల్లా, పిన్ - 500 076.
   రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం అందుకుగాను స్థిర సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతుంది : 28.02.2023 నాటికి రూ. 47,61,332.84 పైనలు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో.
   విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
   శ్రీపతి రవీందర్ తండ్రి శ్రీపతి చలం (గ్యారంటార్)కు చెంది ఉండి తెలంగాణ, సికింద్రాబాద్, మహాత్మాగాంధీ రోడ్ వద్ద గల మున్సిపల్ నం. 1-7-27 నుండి 34 మరియు 1-7-206 నుండి 228 గ.ల ఆవరణలోని దక్షిణంవైపు గ్రౌండ్ ఫ్లోర్‌పై 23.13 చ.మీ.లు లేదా 249 చ.అ.ల విస్తీర్ణం గల షాప్ నం. 24 గల పూర్తి ఆస్తి ఆవరణలోని 1/2 అవిభాజ్య వాటా యావత్తు. **సరిహద్దులు :** తూర్పు : కవర్డ్ పాసేజ్, పశ్చిమం : షాప్ నం. 25, ఉత్తరం : షాప్ నం. 33, దక్షిణం : సరోజినీ దేవి రోడ్.
   రిజర్వు ధర : రూ. 36,00,000/- బయానా : రూ. 3,60,000/- బిడ్ డాక్యుమెంట్ : రూ. 50,000/-

2. **రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) చంద్రశేఖర్ రుద్రాక్ష,** ర్యాడికల్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం. 502, ఎంజినీర్ ఎస్టేట్స్, మోడల్ హౌస్ ప్రక్కన, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ-500 082. 2) చంద్రశేఖర్ రుద్రాక్ష, ఇ.నం. 2-2-124/292, శ్రీరాజ్ నిలయం, సాయిరెడ్డి నగర్, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్-500 010, **3) సహ-రుణగ్రహీత : కందుకూరి మౌనిక భర్త చంద్రశేఖర్ రుద్రాక్ష,** ఇ.నం. 2-2-124/292, శ్రీరాజ్ నిలయం, సాయిరెడ్డి నగర్, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్ - 500 010.
   రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం అందుకుగాను స్థిర సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతుంది : 28.02.2023 నాటికి రూ. 47,61,332.84 పైనలు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో.
   విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
   తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి మండలం, టెంపుల్ అల్వాల్, శ్రీనివాస్‌నగర్ కాలనీ వద్దగల పృథ్విక రెసిడెన్సీలోని 440 చ.గ.లలోని 22 చ.గ.ల యుడిఎస్‌తో పాటు పార్కింగ్ మరియు కామన్ ఏరియాతో సహా 1000 చ.అ.ల బిల్టప్ ఏరియాతో సర్వే నం. 90 మరియు 92, ఫ్లాట్ నం. 151 మరియు 152, ఇ.నం. 5-49/ 151 మరియు 7-1-15/2 గల 4వ అంతస్తు, నం. 402 గల నివాస ఫ్లాట్ యావత్తు. **సరిహద్దులు :** ఉత్తరం : ఖాళీ, దక్షిణం : ఫ్లాట్ నం. 401, తూర్పు : కారిడార్, పశ్చిమం : ఖాళీ.
   రిజర్వు ధర : రూ. 44,55,000/- బయానా : రూ. 4,45,500/- బిడ్ డాక్యుమెంట్ : రూ. 50,000/-

3. **రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1) శ్రీ చైతన్య ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహించువారు దాని మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ వనపర్తి వెంకటేశం,** సర్వే నం. 268, మాసాయి పేట్ గ్రామం, వెల్దుర్తి మండలం, మెదక్‌జిల్లా - 502 255, మేనేజింగ్ పార్ట్‌నర్ : **2) శ్రీ వనపర్తి వెంకటేశం తండ్రి శ్రీ రామ చంద్రయ్య, నివాసం :** ఇ.నం. 1-3-71/9/1, భారత్ గ్యాస్ ఎదురుగా, ఫతేనగర్, మెదక్ టౌన్, మెదక్ జిల్లా, తెలంగాణ - 502 110, పార్ట్‌నర్స్ - కమ్ - తనఖాపెట్టిన వ్యక్తులు : **శ్రీ నాచారం రమేష్ తండ్రి శ్రీ వెంకట కృష్ణ, నివాసం :** ఇ.నం. 2-5-40, బిగ్ బజార్ లోకాలిటీ, మెదక్ టౌన్, మెదక్ జిల్లా - 502 110, **4) శ్రీ ఎర్రమల్లి సుధాకర్ తండ్రి శ్రీ అంజయ్య, నివాసం :** ఇ.నం. 3-8-12, మెదక్ టౌన్‌లోని జూనగడ్డ లోకాలిటీ, మెదక్ జిల్లా, తెలంగాణ - 502 110.
   రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం అందుకుగాను స్థిర సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతుంది : 28.02.2023 నాటికి రూ. 4,17,54,502/- తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో.
   విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
   i) మెదక్ జిల్లా - 502 335, వెల్దుర్తి మండలం, మాసాయిపేట్ (గ్రా.) వద్ద గల 1.30 ఎకరాల విస్తీర్ణం గల సర్వే నం. 268లోని శ్రీ చైతన్య ఇండస్ట్రీస్‌కి చెందిన ఫ్యాక్టరీ భూమి, ప్లాంట్ మరియు మెషినరీ. **సరిహద్దులు :** ఉత్తరం : చందాయిపేట్ రోడ్, దక్షిణం : సిహెచ్. సిద్ధిరాములు మరియు ఇతరుల వ్యవసాయ భూమి, తూర్పు : మాణిక్‌రెడ్డి వ్యవసాయ భూమి, పశ్చిమం : నేషనల్ హైవే రోడ్ నం.7.
   రిజర్వు ధర : రూ. 3,36,92,500/- బయానా : రూ. 33,69,250/- బిడ్ డాక్యుమెంట్ : రూ. 1,00,000/-
   ii) శ్రీ నాచం రమేష్‌కు చెందిన, మొయ్యానగర్, సరూర్‌నగర్, , ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500035 వద్దగల సర్వే నం.7లోని ఫ్లాట్ నం.22/4/బిలో నిర్మించిన "సాయి తిరుమల నివాస్ అపార్ట్‌మెంట్స్"లో 1081 చ.అ. విస్తీర్ణం గల మొదటి అంతస్తు (సెల్లార్ మరియు గ్రౌండ్‌ఫ్లోర్ పైన), Mpl నం.11-13-1099/2/102, నివాస ఫ్లాట్ నం.102 మరియు **భూమి సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం.22/7, **దక్షిణం:** 40 అ. వెడల్పు రోడ్డు, **తూర్పు:** శ్రీ పన్నాలాల్ మరియు శ్రీ చంపాలాల్‌కు చెందిన ఫ్లాట్ నం.22/4/బి పోర్షన్, **పశ్చిమం:** ఫ్లాట్ నం.22/5; **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం.103, **దక్షిణం:** మెట్లు, ఫ్లాట్ నం.101, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ.
   రిజర్వు ధర: రూ. 43,24,000/- బయానా: రూ. 4,32,400/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.50,000/-
   iii) **శ్రీ యెర్రమల్లి సుధాకర్**కు చెందిన, మొయ్యానగర్, సరూర్‌నగర్, , ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500035 వద్దగల సర్వే నం.7లోని ఫ్లాట్ నం.22/4/బిలో నిర్మించిన "సాయి తిరుమల నివాస్ అపార్ట్‌మెంట్స్"లో 1081 చ.అ. విస్తీర్ణం గల గ్రౌండ్‌ఫ్లోర్, Mpl నం.11-13-1099/2/2, నివాస ఫ్లాట్ నం.జి2 మరియు **భూమి సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం.22/7, **దక్షిణం:** 40 అ. వెడల్పు రోడ్డు, **తూర్పు:** శ్రీ పన్నాలాల్ మరియు శ్రీ చంపాలాల్‌కు చెందిన ఫ్లాట్ నం.22/4/బి పోర్షన్, **పశ్చిమం:** ఫ్లాట్ నం.22/5; **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నం.జి-3, **దక్షిణం:** మెట్లు, **తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఖాళీ.
   రిజర్వు ధర: రూ. 43,24,000/- బయానా: రూ. 4,32,400/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.50,000/-
   iv) **శ్రీ వై. సుధాకర్**కు చెందిన, మెదక్ టౌన్, మండలం మరియు జిల్లా, అరబ్‌గల్లీ, పాత బస్టాండ్ బుస్సాగడ్డ వైపున, కోట రోడ్డు సమీపాన గల శ్రీ లక్ష్మి నిలయంలోని 235.55 చ.గజాల విస్తీర్ణం గల ఇ.నం.3-8-12 కలిగిన నివాస ఇల్లు మరియు **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** శ్రీ కే. రాములు మరియు శ్రీ గొట్ల వెంకయ్యకు చెందిన ఇల్లు, **తూర్పు:** 3 అ. వెడల్పు సేరి అన్‌వార్స్ శ్రీ కే. లక్ష్మయ్యకు చెందిన ఇల్లు, **పశ్చిమం:** శ్రీ బస్వరాజ్ ఇల్లు
   రిజర్వు ధర: రూ. 56,75,000/- బయానా: రూ. 5,67,500/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.50,000/-

4. **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. మెసర్స్ బోటిమ్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. శ్రీనివాస్ రావు,** నమోదిత కార్యాలయం నం: 8-2-596/5/బి/2/ఎ, ఫ్లాట్ నం.జి-1, హంజా ఎన్‌క్లేవ్, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034 మరియు ఫ్యాక్టరీ: డి-57/ఎ, ఫేజ్-1, ఐడీఏ, జీడిమెట్ల, హైదరాబాద్ - 500055; **మేనేజింగ్ డైరెక్టర్: 2. శ్రీ వై. శ్రీనివాస్ రావు (ఎండీ),** ఫ్లాట్ నం.503, సాయి అప్సెరం అపార్ట్‌మెంట్స్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072; **గ్యారంటార్లు సహిత తనఖాదారులు: 3. శ్రీ ఉప్పలపాటి ఉదయ్‌శేఖర్, తండ్రి యు. హరినాథ్ బాబు,** ఫ్లాట్ నం.301, తిరుమల నిలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072; **4. శ్రీమతి రూపాల లక్ష్మి భర్త శ్రీ ఆర్. ఆనంద్‌బాబు,** ఫ్లాట్ నం.303, వసంత్ ఎన్‌క్లేవ్, చంద్రనగర్ కాలని, చింతల్, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా.
   సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయించి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ బకాయి: 28.02.2023 నాటికి **రూ.2,71,55,862.42 పైసలతో** పాటు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు
   విక్రయించబడుతున్న సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరణ
   సెక్యూర్డ్ ఆస్తి వివరాలు (యజమాని పేరుతో సహా) :
   ఆస్తి 1: శ్రీ ఉప్పలపాటి ఉదయ్‌శేఖర్కు చెందిన, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, దుండిగల్ గ్రామపంచాయతీ, నాగులూరు గ్రామం వద్దగల సర్వే నం.183/భాగం మరియు 184/భాగంలోని 200 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ ఫ్లాట్ నం.64 మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం.65, దక్షిణం: ఫ్లాట్ నం.63, తూర్పు: ఫ్లాట్ నం.47, పశ్చిమం: 33 అ. వెడల్పు రోడ్డు.
   రిజర్వు ధర: రూ.6,00,000/- బయానా: రూ. 60,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.50,000/-
   ఆస్తి 2: శ్రీమతి రూపాకుల లక్ష్మికి చెందిన, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్, వెంకటేశ్వర కాలనీ వద్దగల బ్లాక్ నం.6, సర్వే నం.247 మరియు 248లోని 250 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ ఫ్లాట్ నం.61/భాగం మరియు 62 మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం.46 మరియు 45, దక్షిణం: 20 అ. వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నం.63, పశ్చిమం: ఫ్లాట్ నం.61/భాగం
   రిజర్వు ధర: రూ.30,50,000/- బయానా: రూ. 3,05,000/- బిడ్ ఇంక్రిమెంట్: రూ.50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 12.04.2023 ఉ.11:00 గం. నుండి మ. 2:00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటోమెటిక్ పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్ www.mstcecommerce.com

బయానా దాఖలుకు చివరి తేది: వేలం జరిగే సమయం వరకు

పైన తెలిపిన ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 03.04.2023న ఉ.1.00 గం. నుండి సా.5.00 గం. మధ్య

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం **https:"www.unionbankofindia.co.in", https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కోసం దర్శించండి **https:www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp.** ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: **డీలింగ్ ఆఫీసర్స్: క్ర.సం.1, 2 కొరకు శ్రీ కే.వి. సతీష్‌బాబు, సీనియర్ మేనేజర్ (మొబైల్ నం.9989764785), క్ర.సం.3 కొరకు శ్రీ డి.వి. రాఘవ, సీనియర్ మేనేజర్ (మొబైల్ నం.8978841599), క్ర.సం.4 కొరకు శ్రీ పి. లక్ష్మణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ లేదా అధీకృత అధికారులు** 249/3R.T, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ, **మొబైల్ నం.9866610083, 9490470679**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

తేది: 09.03.2023, ప్రదేశం: హైదరాబాద్ — **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్**

క్లుప్తంగా

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ బూత్‌లు సిద్ధం

బంజారాహిల్స్: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజక వర్గాల్లో ఒక్కో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ నియోజక వర్గానికి సంబంధించి బంజారాహిల్స్ రోడ్ నం. 13లోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో, జూబ్లీహిల్స్ నియోజక వర్గానికి సంబంధించి యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ ఆర్డీఓ పరిధిలో ఈ రెండు పోలింగ్ బూత్‌లు కొనసాగనున్నాయి.

సమతుల్య ఆహారంతో ఆరోగ్యం పదిలం

వెంగళరావునగర్: ప్రతి ఒక్కరూ సమతుల్యమైన ఆహారం తీసుకుంటే రోగాలు దరిచేరవని, తద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఎర్రగడ్డ ఆయుర్వేద వైద్య కళాశాల ఆడిటోరియంలో శనివారం రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం (న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో 'ఆహారవిధి' పేరిట ఒక రోజు సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఆయుర్వేద వైద్య నిపుణులు మాట్లాడుతూ, సరైన సమయంలో క్రమపద్ధతిలో ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. శాఖాహారం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య నిపుణులు ఆచార్య అనుపమ్ (జైపూర్), కాశీనాథ్ (జైపూర్), సత్యపాల్ శర్మ(ఢిల్లీ) పలు సూచనలు చేయగా, ఆయుర్వేద కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ, సదస్సు కో ఆర్డినేటర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మితో సొంతింటి కల సాకారం

- సొంత జాగా ఉన్న పేదలకు రూ. 3 లక్షల ఆర్థిక సాయం
- నియోజకవర్గానికి 3 వేల మందికి అవకాశం
- హర్షం వ్యక్తం చేస్తున్న బడుగులు



బంజారాహిల్స్ రోడ్ నం.3లోని గుడిసెలు

వెంకటేశ్వరకాలనీ: సొంత జాగా ఉన్న పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా రూ. 3 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో బడుగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంలోనైనా ఒక గూడు నిర్మించుకుందామని ఖైరతాబాద్ నియోజక వర్గంలోని పేదలు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు రాగానే సంబంధిత అధికారులు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

- ఈ పథకం అమలుపై సమగ్ర పర్యవేక్షణ జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి సైతం కలెక్టర్లే స్థలాలు కేటాయించగా జీహెచ్ఎంసీ వాటి నిర్మాణం చేపట్టింది.
- గృహలక్ష్మి పథకంలో కూడా రెవెన్యూ అధికారులు సర్వే చేసిన అనంతరం అర్హుల జాబితాను జీహెచ్ఎంసీకి అప్పగించనున్నారు.
- రాజకీయ జోక్యం లేకుండా నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో అసలైన లబ్ధిదారులకు ఈ పథకం అందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
- ఏ ప్రాంతంలో ఎంత మంది పేదలున్నారు, వారి ఆర్థిక పరిస్థితులేంటి అనే అంశాలపై సంబంధిత అధికారులు సర్వే చేయనున్నారు.
- ఈ పథకం కింద ఖైరతాబాద్ నియోజక వర్గంలో 3 వేల మందికి.. ఒక్కొక్కరికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం మూడు విడతల్లో అందనుంది.
- గృహలక్ష్మి పథకం కింద ప్రస్తుతం ఒక్కో నియోజక వర్గానికి 3 వేల మందికి ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించగా.. సొంతింటి కోసం కలలు కంటున్న వేలాది మందిని ఎలా సంతృప్తిపర్చాలన్నది ప్రజాప్రతినిధులకు మింగుడు పడటం లేదు.
- ఇప్పటికే దళిత బంధు పథకంలో కొందరికే లబ్ధి చేకూర్చారని చాలా మంది ఆందోళనలో ఉండగా, తాజా గృహలక్ష్మి పథకంలో ఒకరికి లబ్ధి చేకూర్చి 50 మందిని విస్మరిస్తే దీని ప్రభావం వచ్చే ఎన్నికల్లో చూపిస్తుందేమోనని ఆందోళన వ్యక్తమవుతోంది.
- ఒక్క ఖైరతాబాద్ నియోజక వర్గంలోనే గూడు లేని పేదలు 75 వేల మందికిపైగానే ఉన్నారు. దశాబ్ద కాలంగా ఇంటికోసం వివిధ పథకాల్లో వీరంతా నమోదై ఉన్నారు. వీరందరికీ ఇళ్లు ఎలా కేటాయిస్తారు అన్నది వేచి చూడాల్సి ఉంది.
- అయితే వీలైనంత ఎక్కువ మందికి ఆర్థిక సాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్న ప్రజాప్రతినిధులు ఈ మేరకు సీఎం నుంచి మరో హామీ రాబట్టేందుకు యత్నిస్తున్నారు.
- ఖైరతాబాద్ నియోజక వర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ఎక్కడికక్కడ ఆగిపోయి లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కనీసం గృహలక్ష్మి పథకంలోనైనా తమకు లబ్ధి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు
- గత నాలుగైదేళ్లుగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో 60 శాతానికి పైగా పేదలు తమకు సొంతింటిని కేటాయించాలనే దరఖాస్తులు ఈ నియోజక వర్గం నుంచి అందజేశారు. ఈ నెలాఖరులోగా గృహలక్ష్మి పథకంపై స్పష్టమైన మార్గదర్శకాలు వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

గోవధ నిషేధ చట్టం తీసుకురావాలి

లిబర్టీ: గోవధను నిషేధిస్తూ కేంద్రం చర్యలు తీసుకోవాలని భారతీయ ధార్మిక సేవా సమితి అధ్యక్షుడు కేవీఎస్ శర్మ విజ్ఞప్తి చేశారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా గోవధను నిషేధిస్తూ చట్టం తేవాలన్నారు.

బీజేపీని ప్రజలు తరిమికొడతారు: దానం



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే నాగేందర్ తదితరులు



బండి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి తదితరులు

పంజగుట్ట: తెలంగాణ ఆడపడుచు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని ఖైరాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. కవితను ఉద్దేశించి బండి చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా శనివారం పంజగుట్ట కూడలిలో నిరసన వ్యక్తం చేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పంజగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ . మహిళలను గౌరవించడం తెలియని వ్యక్తి ఓ పార్టీ అధ్యక్షుడిగా ఉండటం దురదృష్టకరమన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీని ప్రజలు తరిమికొడతారని, ఇప్పటి నుంచే బీజేపీ అంతం ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మన్నె కవిత, సంగీత, ఖైరతాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేయర్ క్యాంపు ఆఫీస్ వద్ద..

బంజారాహిల్స్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ చీఫ్ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం బంజారాహిల్స్ రోడ్ నం.12లోని క్యాంపు కార్యాలయం వద్ద గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, మహిళా కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేసి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఎమ్మెల్యే మాగంటి ఆధ్వర్యంలో...

రహమత్‌నగర్: మహిళ అని కూడా చూడకుండా ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మండి పడ్డారు. బండి వ్యాఖ్యలను నిరసిస్తూ ఎస్పీఆర్‌హిల్స్‌లో ఆయన దిష్టిబొమ్మను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దహనం చేశారు. బండిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మన్సూర్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సుబ్బరాజు, మహిళా అధ్యక్షురాలు ధనూజ పాల్గొన్నారు.

ఎస్ఆర్‌నగర్ పీఎస్‌లో ఫిర్యాదు:

బండి సంజయ్‌పై బోరబండ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్ తదితరులు శనివారం ఫిర్యాదు చేశారు. బండిపై కేసు నమోదు చేయాలని ఇన్‌స్పెక్టర్ సైదులును కోరారు.

క్షమాపణ చెప్పాలి:

వెంగళరావునగర్: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం యూసుఫ్‌గూడ చౌరస్తాలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే కవితకు, మహిళా లోకానికి బండి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం యూసుఫ్‌గూడ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్, నర్సింగ్‌దాస్, మహిళా నాయకులు ఆదిలక్ష్మి, మాధవి, అరుణ, అమ్మాజీ, నూర్జహాన్ పాల్గొన్నారు.

రోడ్డు నియమాలపై అవగాహన



బంజారాహిల్స్‌లో ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న శ్రీకృష్ణ గ్రూప్ ఉద్యోగులు

బంజారాహిల్స్: జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే విధంగా బంజారాహిల్స్‌లోని శ్రీకృష్ణ గ్రూప్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సోషల్ డ్రైవ్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శని వారం బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని సిగ్నల్ వద్ద శ్రీకృష్ణ గ్రూప్‌లో పని చేస్తున్న 50 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. హెల్మెట్ ధరించడంతో పాటు సీటు బెల్టు పెట్టుకోవాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భద్రతా సూచిక బోర్డులు, ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. శ్రీకృష్ణ గ్రూప్ తొలిసారిగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహించిందని గ్రూప్ సీహెచ్ఆర్ఓ రాజ్ చౌహాన్ తెలిపారు.

'శ్రీచైతన్య, నారాయణ'ల గుర్తింపు రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ డిమాండ్

హిమాయత్‌నగర్: విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులవుతున్న శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకుడు నరేష్ మాట్లాడుతూ, ర్యాంకుల కోసమని విద్యార్థులను మానసికంగా వేధించడం వల్ల వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన శ్రీ చైతన్య , నారాయణ కళాశాలలను తక్షణమే రద్దుచేసి వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. తల్లిదండ్రులు ఎవ్వరూ తమ పిల్లల్ని ఈ కళాశాలల్లో చేర్పించి వారి ప్రాణాలను కోల్పోవద్దని నరేష్ విజ్ఞప్తి చేశారు.

మా జీవనోపాధిని కాపాడండి

విజయారెడ్డికి కాటికాపర్ల వినతి



విజయారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాటికాపరులు

పంజగుట్ట: ఎన్నో సంవత్సరాలుగా తాము శ్మశాన వాటికలో కాటికాపరి వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రభుత్వం ఇప్పుడు టెండర్ ద్వారా వేరే వారికి ఈ పనిని కట్టబెట్టాలని చూస్తోందని, తమను ఆదుకోవాలని పంజగుట్ట శ్మశానవాటిక కాటికాపరులు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మురళితో కలిసి టీపీసీసీ ప్రధానకార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. తమకు ఈ పనితప్ప వేరేది తెలియదని, ప్రభుత్వం టెండర్ విధానం అమలులోకి తెస్తే తాము ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. టెండర్లు పిలవకుండా పాత కమిటీలనే ప్రోత్సహిస్తూ తమ వృత్తిని కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకొనేలా చూడాలని వారు విజయారెడ్డిని కోరారు.

రేపటి నుంచి అంధుల క్రికెట్ ట్రోఫీ

పంజగుట్ట: బీఎస్ రెడ్డి నగర్‌లోని ఏవైఆర్ గ్రౌండ్స్‌లో ఈ నెల 13వ తేదీ నుంచి జాతీయ అంధుల నగేష్ క్రికెట్ ట్రోఫీని నిర్వహిస్తున్నట్టు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జాన్ డేవిడ్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇందుకు సబంధించిన కరపత్రాన్ని అసోసియేషన్ తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, అనిల్ రెడ్డి, ఇండియన్ బ్లైండ్ క్రికెట్ కెప్టెన్ అజయ్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 21 వరకు ఛండీఘడ్, మధ్యప్రదేశ్, జబల్‌పూర్‌ల్లో 28 టీంలతో లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యాయన్నారు. అందులో గెలిచిన 8 టీంలకు ఈ నెల 13 నుంచి క్వార్టర్‌ఫైనల్స్, సెమీఫైనల్స్, 17న ఫైనల్స్ జరుగుతాయన్నారు.

ఉత్సాహంగా ఉమెన్స్ డే వేడుకలు



పాల్గొన్న వివిధ రంగాలకు చెందిన మహిళలు

బంజారాహిల్స్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం జూబ్లీహిల్స్‌లోని బీయండ్ లైట్స్‌లో ఘనంగా జరిగాయి. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో పేరుగాంచిన మహిళలను ఘనంగా సత్కరించారు. వ్యాపార రంగంలో మహిళలు రాణిస్తున్న తీరుపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో పలువురు మహిళలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. యూరోపియన్ బ్రాండ్స్ టెక్నికల్ లైటింగ్ ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీయాండ్ లైట్స్ ఫౌండర్ మయాంక్ నిర్వహించిన ఈ వేడుకల్లో నమ్రతా భక్తాని, షీనా కౌర్, హస్తా మహేశ్వరి, మేఘ, హన్నా, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విద్యావ్యాప్తికి సావిత్రీబాయి అవిరళ కృషి

రహమత్‌నగర్: సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఎస్పీఆర్ హిల్స్‌లో సావిత్రీబాయి ఫూలే వర్ధంతిని నిర్వహించారు. రాష్ట్ర శ్రామిక మహిళా నాయకురాలు వాణి హాజరై సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్త్రీ విద్యా వ్యాప్తి కోసం సావిత్రీబాయి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు స్వామి, పాదుపు సంఘాల అధ్యక్షురాలు సమాధానం, సువర్ణ, బుజ్జమ్మ, రమాదేవి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

'లేపాక్షి'లో రాయితీపై విక్రయాలు

బంజారాహిల్స్: ఆంధ్రప్రదేశ్ హస్తకళా అభివృద్ధి సంస్థ జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్‌లోని లేపాక్షి హస్తకళల ఎంపోరియంలో ఎంపిక చేసిన వస్తువులపై రాయితీని కల్పిస్తోందని బ్రాంచ్ మేనేజర్ ఎం. దిల్లేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ బాల సుబ్రహ్మణ్యరెడ్డి, ఈడీ ఎం.విశ్వ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు 10 నుంచి 40 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నామన్నారు. తమ వద్ద ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలు, తిరుపతి చెక్కతో చెక్కిన నగిషీలు, ఇత్తడి వస్తువులు, చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన

బంజారాహిల్స్: ఓరియెంట్ స్పెక్ట్రా ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు విశేష స్పందన లభించిందని ఆ సంస్థ నిర్వాహకుడు ఎన్.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. విదేశాల్లో చదువుకోవాలి అనుకునే విద్యార్థులకు 40 మంది విదేశీ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు అక్కడి వర్సిటీల్లో లభిస్తున్న సేవల గురించి వివరించారని తెలిపారు. ఇప్పటి వరకు తమ సంస్థ తరఫున 15 వేల మంది విద్యార్థులను ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపించామని ఆయన వెల్లడించారు.

ఎస్సీ ఉపకులాలకు చైర్మన్ పదవి ఇవ్వాలి



మంత్రి కొప్పులకు వినతి పత్రం ఇస్తున్న ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు

బంజారాహిల్స్: అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పదవిని ఈ సారి ఎస్సీ ఉపకులాలకు కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. ఈ మేరకు సమితి నాయకులు బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి మాట్లాడుతూ, వచ్చే నెల 14న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పదవిని ఈసారి తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా మంత్రి ఈ విషయంపై తమకు హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 22 లక్షల జనాభా కలిగిన ఎస్సీ 57 ఉపకులాలకు ఇన్నేళ్లుగా కనీస గుర్తింపు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. అంబేడ్కర్ ఆశయాల ప్రకారం దళితులకు అందాల్సిన అవకాశాలను దళితుల్లో అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాలకు ఇవ్వకుండా ఒకటి, రెండు కులాలకే ప్రతిసారి అవకాశం ఇవ్వడం అన్యాయమన్నారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు నిరగొండ బుచ్చన్న, రాయిల లక్ష్మీనర్సయ్య చిందు, తులసీదాస్ గైక్వాడ్, శివశంకర్ మాల జంగం, దివాకర్, మడపతి నాగయ్య, పవన్, శ్రీకాంత్, శంకర్ ఉన్నారు.

'డబుల్' ఇళ్ల స్థలంలో అక్రమ నిర్మాణాలు

ఇద్దరు బస్తీ నేతలపై కేసు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నం. 46లోని అంబేడ్కర్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం జీహెచ్ఎంసీకి కేటాయించిన స్థలాన్ని కొందరు గుడిసెవాసులు చదును చేసి అక్కడ వ్యక్తిగత ఇళ్లు నిర్మించుకునేందుకు యత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా షేక్‌పేట మండల తహసీల్దార్ కె.రామకృష్ణ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అంబేడ్కర్‌నగర్ బస్తీలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టగా స్థానికులు కొందరు ఆ స్థలంలో ఇటీవల నిర్మాణాలు చేపడుతున్నారని, తాము ఆపాలని ఎన్నిమార్లు చెప్పినా వినిపించుకోకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి బీఆర్ఎస్ నేత వై.అశోక్, నాగరాజుతో పాటు స్థానికులపై చర్యలు తీసుకోవాలంటూ ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 447 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో....

ఫిలింనగర్ దీన్‌దయాళ్‌నగర్ బస్తీని ఆనుకొని ఉన్న బాల్‌రెడ్డినగర్‌లో వంద గజాల ప్రభుత్వ స్థలాన్ని వినాయకనగర్ బస్తీకి చెందిన నేత బాల్‌రెడ్డి కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని షేక్‌పేట మండల తహసీల్దార్ రామకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఐపీసీ సెక్షన్ 447, 427 కింద కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... దీన్‌దయాళ్‌నగర్ బస్తీ నుంచి వినాయకనగర్ బస్తీకి వెళ్లేదారిలో వట్టికుంట ప్రభుత్వ స్థలం ఉందని, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 3.2 గుంటల ఈ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశామన్నారు. అయితే బాల్‌రెడ్డి అనే వ్యక్తి బోగస్ డాక్యుమెంట్లు తయారు చేసి ఖరీదైన వంద గజాల స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని పేర్కొన్నారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశ్రామిక రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి



లక్డీకాపూల్: పారిశ్రామిక రంగంలో మహిళల భాగస్వామ్యం మరింతగా పెరగాలని కోవె జాతీయ, తెలంగాణ చాప్టర్ అధ్యక్షురాళ్లు మధు త్యాగి, జ్యోత్స్నలు ఆకాంక్షించారు. ఆ దిశగా చైతన్యం కల్పించి విద్యార్థుల్లో బిజినెస్ స్టార్టప్ ఆలోచనలను పెంపొందించేందుకు పోటీలు ఏర్పాటు చేశామన్నారు. శనివారం బేగంపేటలోని పర్యాటక భవన్‌లో మహిళా పారిశ్రామికవేత్తల సమాఖ్య (కోవె) తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవె సభ్యత్వం కలిగిన కళాశాలలకు చెందిన విద్యార్థినులకు మహిళా పారిశ్రామికవేత్తలు శీర్షికన పోటీలు నిర్వహించారు. స్టార్టప్ ఐడియాలు ప్రధాన అంశంగా ఈ పోటీలు సాగాయి. ఈ పోటీల్లో చివరి రౌండ్ వరకు 15 మంది విద్యార్థులు వచ్చారు. ఫైనల్స్‌లో విజేతలుగా నిలిచిన వారిని తెలంగాణ చాప్టర్ అధ్యక్షురాలు జ్యోత్స్న చెరువు సన్మానం చేశారు. కార్యక్రమంలో చాప్టర్ ఉపాధ్యక్షురాలు చేతన్ జైన్, ప్రియాంక కోహ్లి, సుశీల చింతల, కె.అనిల్ కుమార్, డాక్టర్ ఎస్. గ్లోరీ స్వరూప పాల్గొని బిజినెస్ స్టార్టప్‌లపై అవగాహన కల్పించారు.

క్లుప్తంగా...

నేను ఒక్క కాపులకే నాయకుడిని కాదు

- బీసీలకు అధికారం రావాలని పంతం పట్టా: పవన్‌కల్యాణ్



సాక్షి, అమరావతి: తాను ఒక్క కాపులకే నాయకుడ్ని కాదని, ఒక కులం పరిధిలోనే ఆలోచించేలా పెరగలేదని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ చెప్పారు. శనివారం మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీసీ నేతల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సమావేశంలో కొందరు నాయకులు కాపులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరమేంటని మాట్లాడటంపై ఆయన స్పందిస్తూ.. ఈ అంశాన్ని కాపుల నేతలతో సమావేశమైనప్పుడు వారి దృష్టికి తీసుకెళతానని చెప్పారు. బీసీలు ఎన్నికలప్పుడు రూ. 2 వేలకు ఓటును అమ్ముకుంటున్నారంటే వారికి ఆత్మాభిమానం లేక కాదని, ఆర్థిక పరిపుష్టి లేక అలా చేస్తున్నారని పవన్ అన్నా రు. బీసీలకు ఆర్థిక పరిపుష్టి ఏర్పడాలని, అందుకోసం ఆ కులాలకు అండగా ఉంటానని అ న్నారు. 'బీసీలకు అధికారం రావాలని నేను పంతం పట్టా. బీసీలతో కలిసి అధికారం పంచుకోవాలని కాపు నాయకులకూ చెబుతా' అని అన్నారు. ఎన్నికల సమయంలో బీసీలు కులాల వారీగా విడిపోకుండా బీసీ అభ్యర్థిని అందరూ కలిసి ఎందుకు గెలిపించుకోరని ప్రశ్నించారు. బీసీల సమస్యలపై ఒక రోజు రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తే తాను అండగా ఉంటానని, లేదంటే ఒక్క రోజు దీక్ష చేద్దామని చెప్పారు.

కాపులంతా కాపు సంక్షేమ సేనలో లేరు

పవన్ కల్యాణ్‌కు కాపు ఐక్య వేదిక బహిరంగ లేఖ

సాక్షి, అమరావతి: రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలగి, 80 ఏళ్ల వయస్సులో కాపు సంక్షేమ సేనను స్థాపించిన చేగొండి హరిరామ జోగయ్య భ్రాంతి నుంచి జనసేన బయట పడాలని కాపు ఐక్య వేదిక సూచించింది. కాపులంతా కాపు సంక్షేమ సేనలో లేరని స్పష్టం చేసింది. ఈ మేరకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు కాపు ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ రావి శ్రీనివాస్ తదితరులు శనివారం బహిరంగ లేఖ రాశారు. 'జోగయ్యను నమ్మి చిరంజీవి పాలకొల్లులో ఓడిపోయారు. బీసీ, దళిత నాయకులను కలుస్తున్నట్టే కాపు సంఘాల నాయకులను మీరు ఎందుకు కలవడంలేదు? కాపు సంఘాల నాయకులను కలిస్తే కులం కార్డు వచ్చేస్తుందని భావిస్తే.. జోగయ్య నేతృత్వంలోని కాపు సంక్షేమ సేనను కలవడం వల్ల కులం కార్డు రాదా' అని కాపు ఐక్య వేదిక నేతలు ఆ లేఖలో పవన్‌ను ప్రశ్నించారు.

తోడు దొంగలు

▶ మొదటి పేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ల శాఖ గత ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో సోదాలు నిర్వహించింది. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు, చిట్ ఫండ్ చట్టానికి విరుద్ధంగా ఆ సంస్థ అక్రమాలకు పాల్పడుతున్నట్టు గుర్తించింది. ఆ తనిఖీల్లో మార్గదర్శి చిట్ ఫండ్స్ బ్రాంచి మేనేజర్లు స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులకు ఏమాత్రం సహకరించ లేదు. దాంతో అధికారులు హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో గత ఏడాది డిసెంబర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మరిన్ని అక్రమాలు వెలుగు చూశాయి. చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ చందాదారుల హక్కులకు విఘాతం కలిగిస్తున్నారని ఆధారాలతో సహా నిర్ధారించారు. సంస్థ యాజమాన్యం తమ స్వప్రయోజనాల కోసం అక్రమాలకు పాల్పడుతోందని నిగ్గు తేల్చారు. దాంతో చందాదారుల హక్కుల పరిరక్షణ, రిజర్వ్ బ్యాంక్ నిబంధనలను అమలు చేయడం కోసం ఈ వ్యవహారాన్ని సీఐడీకి నివేదించారు. విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, పల్నాడు, కర్నూలు, అనంతపురం జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్లు ఈ మేరకు సీఐడీకి లిఖిత పూర్వకంగా సీఐడీ విభాగానికి ఫిర్యాదు చేశారు. దాంతో మార్గదర్శి చిట్ ఫండ్స్‌పై సీఐడీ కేసు నమోదు చేసింది. సీఐడీ అధికారులు విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, అనంతపురంలోని మార్గదర్శి చిట్ ఫండ్స్ కార్యాలయాల్లో శనివారం సోదాలు నిర్వహించి మేనేజర్లను ప్రశ్నించారు. సోదాలు మొదలుపెట్టగానే నరసరావుపేట, ఏలూరు బ్రాంచి మేనేజర్లు పరారవ్వడం గమనార్హం. ఈ సోదాల్లో సీఐడీ అధికారులు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం కూడా సోదాలు కొనసాగించనున్నారు.

రికార్డుల నిర్వహణలో గూడు పుఠాణి

- మార్గదర్శి చిట్‌ఫండ్స్ కార్యాలయాల్లో తాము గుర్తించిన అక్రమాలపై స్టాంప్స్– రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు మరింత లోతుగా పరిశీలించారు. మార్గదర్శి సంస్థ సమర్పించిన ఆర్థిక నివేదికల (ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్స్)పరిశీలనకు ఓ చార్టడ్ అకౌంటెంట్‌ను నియమించడం ద్వారా పలు అక్రమాలను గుర్తించారు.
- చిట్టీల వారీగా లాభనష్టాల ఖాతా, బ్యాలెన్స్ షీట్‌లను సక్రమంగా నిర్వహించడం లేదు.
- బ్యాలన్స్ షీట్‌లో నోట్ నంబర్ 7 కింద రూ.459.98 కోట్లు చూపించారు. కానీ పరిశీలించగా ఆ మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్టు నిర్ధారణ అయ్యింది.
- మార్గదర్శి చిట్‌ఫండ్స్ సంస్థకు మూడు అనుబంధ కంపెనీలు ఉన్నట్టుగా బ్యాలన్స్ షీట్ నోట్ నంబర్ 40లో పేర్కొన్నారు. మార్గదర్శి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్–చెన్నై, మార్గదర్శి చిట్స్ (కర్ణాటక) ప్రైవేట్ లిమిటెడ్–బెంగళూరు, ఉషా కిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్–హైదరాబాద్‌లను అనుబంధ కంపెనీలుగా చూపించారు. నిధులను నిబంధనలకు విరుద్ధంగా తరలించేందుకే ఇలా చేశారు. మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థ ఆ మూడు అనుబంధ కంపెనీల్లో రూ.1,05,80,000 పెట్టుబడి పెట్టినట్టు బ్యాలన్స్ షీట్‌లో చూపించారు. కానీ ఆ కంపెనీల షేర్ హోల్డర్స్ జాబితా పరిశీలించగా.. ఒక్క ఉషా కిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లోనే 88.5 శాతం వాటాతో రూ.2 కోట్లు పెయిడ్ అప్ క్యాపిటల్‌గా పెట్టుబడి పెట్టినట్టు నిర్ధారణ అయ్యింది.
- చిట్ ఫండ్ కంపెనీలు ఇతర వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టడం చిట్ ఫండ్ చట్టం–1982కు విరుద్ధం. కానీ మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు ఉన్న మూడు అనుబంధ కంపెనీలు అదే తరహా వ్యాపారంలో ఉన్నట్టుగా చూపించారు. కానీ ఉషాకిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ చిట్‌ఫండ్ వ్యాపారంలో లేదు. ఇది నిబంధనలకు విరుద్ధం. ఆ కంపెనీలో మార్గదర్శి చిట్ ఫండ్స్ 88.5 శాతం వాటా ఉంది. అంటే ఆ కంపెనీలో నిర్ణయాధికారం మార్గదర్శి సంస్థదే.

అక్రమ డిపాజిట్లు

మార్గదర్శి ఫైనాన్షియర్స్ దశాబ్దాలుగా అక్రమ డిపాజిట్లు సేకరిస్తూ వచ్చింది. ఆ సంస్థ కార్యాలయాల్లోనే 'మార్గదర్శి డిపాజిట్స్' అనే పేరుతో భారీగా అక్రమ డిపాజిట్లను సేకరించింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో దీనిపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేశారు. అప్పట్లో రిజర్వ్ బ్యాంక్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించింది. దాంతో తాము తప్పు చేశామని రామోజీరావు లిఖిత పూర్వకంగా అంగీకరిస్తూ డిపాజిట్‌దారులకు వారి డిపాజిట్ మొత్తాలను వెనక్కి ఇచ్చేస్తున్నట్టు ప్రకటించారు. దాంతో మార్గదర్శి చిట్ ఫండ్స్ ఇక డిపాజిట్ల సేకరణను నిలిపి వేసిందని అంతా భావించారు. కానీ గుట్టుచప్పుడు కాకుండా ×రశీదు×ల రూపంలో అక్రమ డిపాజిట్లు వసూలు చేస్తున్నట్టుగా స్టాంప్స్–రిజిస్ట్రేషన్ల శాఖ ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో బహిర్గతమైంది.



ఏలూరు మార్గదర్శి కార్యాలయంలో అధికారుల తనిఖీలు

మార్గదర్శి అక్రమాలు ఇవీ..

- చందాదారులు నెలవారీ మొత్తం చెల్లించకపోయినా, వాయిదాల మొత్తం చెల్లించకపోయినా ఆ ఖాతాలను మార్గదర్శి చిట్‌ఫండ్స్ పేరుతో చూపించారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ఆ చీటీలను ఇతర వ్యక్తుల పేరుతో మార్పు చేశారు. ఇది నిబంధనలకు విరుద్ధం.
- చందాదారులు పాడిన చిట్ మొత్తాన్ని వారికి వెంటనే చెల్లించడం లేదు. ఆ మొత్తంపై 4 శాతం నుంచి 5 శాతం వరకు చందాదారునికి వడ్డీ చెల్లిస్తామని చెబుతూ ఓ రశీదు ఇస్తున్నారు. అంటే మార్గదర్శి సంస్థ ఆ చిట్ మొత్తాన్ని డిపాజిట్‌గా స్వీకరిస్తున్నట్టే. ఇది రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు విరుద్ధం. చిట్ ఫండ్ కంపెనీలు డిపాజిట్లు స్వీకరించడాన్ని చట్టం నిషేధించింది. అయినప్పటికీ మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా 'ప్రత్యేక రశీదు'ముసుగులో డిపాజిట్లు సేకరించింది.
- మార్గదర్శి చిట్‌ఫండ్స్ తమ ఆదాయ, వ్యయాల ఖాతాలు, ఆస్తి, అప్పుల నివేదికలు, పెట్టుబడుల నివేదికలను వెల్లడించకుండా గోప్యంగా ఉంచింది. ఇది చిట్ ఫండ్ చట్టంలోని సెక్షన్ 28 రెడ్‌విత్ 24 నిబంధనలకు విరుద్ధం.
- మార్గదర్శి చిట్ ఫండ్స్ కార్యాలయాల నుంచి భారీగా నిధులను మార్గదర్శి ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. ఆ నిధులను మార్గదర్శి యాజమాన్యం మార్కెట్ రిస్క్ అత్యధికంగా ఉండే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిగా పెట్టింది. ఇది చిట్ ఫండ్ చట్టానికి విరుద్ధం.

నేడు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని కేంద్ర కార్యాలయం పిలుపు

సాక్షి, అమరావతి: మార్చి 12న (నేడు) వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్తలు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ జెండాలు ఎగుర వేయాలని, దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు రంగులు వేసి, పూలమాలలతో అలంకరించాలని తెలిపింది. పలు సేవా కార్యక్రమాలతో వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించింది. వైఎస్సార్‌సీపీ 12 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12వ తేదీన 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టనుంది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఎన్నో సవాళ్లను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దాదాపు అన్ని హామీలు అమలు చేయడమే కాక, చెప్పని వాటితో పాటు, అనేక సంక్షేమ – అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజక పరిపాలన సాగిస్తోంది.

ఆత్మగౌరవానికి ప్రతీక

- సవాళ్లనే సోపానాలుగా మల్చుకున్న వైఎస్సార్‌సీపీ
- 12 ఏళ్లలో తిరుగులేని శక్తిగా ఆవిర్భావం
- నేడు 13వ వసంతంలోకి అడుగులు
- విప్లవాత్మక కార్యక్రమాలతో వైఎస్ జగన్ ప్రజారంజక పాలన
- సంక్షేమాభివృద్ధి పథకాలతో రాష్ట్రం పరుగులు

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

మార్గదర్శి చిట్‌ఫండ్‌కు కమిషన్ వడ్డింపు

చిట్స్ మొత్తం చెల్లింపులో జాప్యం చేసినందుకు..

గుంటూరు లీగల్: చిట్స్‌కు సంబంధించిన వాయిదాల నగదును పూర్తిగా చెల్లించినప్పటికీ, ఆ చిట్స్ పూర్తయిన తరువాత ఆ మొత్తం చెల్లింపులో జాప్యం చేసినందుకుగానూ నష్టపరిహారం చెల్లించాల్సిందేనని మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను గుంటూరు జిల్లా వినియోగదారుల కమిషన్ ఇటీవల ఆదేశించింది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీహెచ్ సుబ్బారావు 2007 సెప్టెంబర్ 27న మార్గదర్శి చిట్‌ఫండ్‌లో రెండు చిట్స్‌కు చందాదారుడిగా చేరాడు. ఒక్కో చిట్ విలువ రూ.2,50,000. యాభై నెలల కాల వ్యవధి. సుబ్బారావు రెండు చిట్స్‌కు పూర్తిగా నగదు చెల్లించాడు. 2010 అక్టోబర్ 20న చిట్ కాలవ్యవధి పూర్తయింది. దీంతో సుబ్బారావు తన డబ్బులు కోసం మార్గదర్శి చిట్‌ఫండ్ కార్యాలయంలో సంప్రదించాడు. సాంకేతిక కారణాలవల్ల డబ్బులు చెల్లించలేకపోతున్నట్లు సిబ్బంది తెలిపారు. దాదాపు తొమ్మిదేళ్ల పాటు బాధితుడు కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది. అనంతరం బాధితుడి అకౌంట్‌లో నగదు జమచేసినట్లుగా 2019 నవంబర్ 2న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మార్గదర్శి సిబ్బంది తెలిపారు. తొమ్మిదేళ్ల తరువాత నగదు చెల్లించినందున ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలని సుబ్బారావు కోరాడు. దీనికి తమ హెడ్డాఫీసు ఒప్పుకోవడంలేదని చిట్‌ఫండ్ సిబ్బంది తెలిపారు. సర్వీసు లోపం కింద నష్టపరిహారం ఇప్పించాలని ఫిర్యాదు సుబ్బారావు గుంటూరు జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. అసలు కమిషన్‌కు ఈ కేసును విచారించే అధికార పరిధి లేదని 'మార్గదర్శి'వాదించగా కమిషన్ దానిని తిరస్కరించింది. 2010 నుంచి 2019 వరకు ఐదు లక్షలకు 12 శాతం వడ్డీ చెల్లించాలని, మానసికంగా హింసించినందుకుగానూ రూ.2 లక్షలు నష్టపరిహారం, కోర్టు ఖర్చులు కింద రూ.10 వేలు చెల్లించాలని మార్గదర్శి చిట్‌ఫండ్‌ను ఆదేశిస్తూ జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు టి.సునీత, కమిషన్ సభ్యులు కె. విజయలక్ష్మి, గుంటకల పున్నారెడ్డి తీర్పు చెప్పారు.

అనాథ బాలలకు ప్రభుత్వ భరోసా

ఆర్థికంగా, సామాజికంగా అభాగ్యులైన వారికి నెలకు రూ.4 వేలు

సాక్షి, అమరావతి: ఏపీలో మహిళా శిశు సంక్షేమానికి అనేక చర్యలు చేపడుతున్న ప్రభుత్వం అనాథలు, అభాగ్యులైన బాలలకు సైతం కొండంత భరోసా ఇస్తోంది. తల్లిదండ్రులను కోల్పోయిన వారు, తల్లిదండ్రులకు దూరమైన వారు, అనేక రకాల బాధిత పిల్లల విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య అవసరాలతో పాటు సంరక్షణ, పునరావాసం కల్పించడంలో పెద్ద మనస్సుతో వ్యవహరిస్తోంది. ఇందుకోసం స్పాన్సర్‌షిప్, పోస్టర్ కేర్ వంటి పథకాల ద్వారా అర్హులైన బాలలు ఒక్కొక్కరికి నెలకు రూ.4 వేలు సహాయం అందిస్తోంది. తాజాగా స్పాన్సర్‌షిప్ పథకం ద్వారా రాష్ట్రంలో 7,253 మంది పిల్లలకు ఏడు నెలలకు రూ.19,56,20,000, పోస్టర్ కేర్ ద్వారా మరో 20 మందికి 9 నెలలకు రూ.7,20,000 విడుదల చేసినట్టు ఏపీ మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జి సంచాలకుడు బి.రవిప్రకాశ్‌రెడ్డి తెలిపారు. స్పాన్సర్‌షిప్ పథకంలో ఆర్థికంగా, సామాజికంగా బలహీనమైన బాలల విద్య, పోషకాహారం, ఆరోగ్య అవసరాల కోసం నెలకు రూ.4 వేలు ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే పోస్టర్ కేర్ పథకంలో పిల్లల సంరక్షణ, పునరావాసం కోసం నెలకు రూ.4 వేలు ఆర్థిక సాయం అందిస్తారు.

ఏపీలో 16 నుంచి వర్షాలు



సాక్షి, విశాఖపట్నం: ఈసారి వేసవిలోనూ వర్షాలు పలకరించనున్నాయి. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు ఏపీలో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్రంపైకి తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీస్తున్నాయి. నాలుగు రోజుల్లో ఈ గాలులు దిశ మార్చుకుని దక్షిణ దిశ నుంచి వీచే అవకాశం ఉంది. దీని ప్రభావం 4 రోజులపాటు ఉండనుంది. ఫలితంగా 16 నుంచి 20 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ శనివారం నాటి బులెటిన్‌లో తెలిపింది.

నగర వార్తలు

అశ్లీల వీడియోలను షేర్ చేస్తున్న విద్యార్థిపై కేసు

బంజారాహిల్స్: చిన్నారులకు సంబంధించిన అశ్లీల చిత్రాలను ఇతరులకు పంపిస్తున్న విద్యార్థిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం.13లోని అంబేడ్కర్‌నగర్ బస్తీకి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కొంత కాలంగా బాలికలకు సంబంధించిన అసభ్యకర వీడియోలు, ఫొటోలను డౌన్‌లోడ్ చేసి ఇతరులకు షేర్ చేస్తున్నాడు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు అతడిపై ఐపీసీ సెక్షన్ 354, 293, పోక్సో యాక్ట్, 67(బి) ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని సెల్‌ఫోన్ సీజ్ చేశారు.

వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం



అబిడ్స్: మురికివాడలు, బస్తీల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలోని పూల్‌బాగ్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి వైద్య శిబిరాలు దోహదపడతాయన్నారు. యువ నాయకుడు తలసాని సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ శిబిరంలో 40 రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ దూత్ తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

అంబర్‌పేట: తనను గెలిపిస్తే అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి పరిధిలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాస్‌ముదిరాజ్ పేర్కొన్నారు. బుర్జుగల్లీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిని గత కార్యవర్గ కమిటీ విస్మరించిందని ఆయన ఆరోపిచారు. శనివారం ఓటర్లను కలిసి తమ ప్యానల్ సభ్యులకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ప్యానల్ ప్రతినిధులు సంజీవచారి, అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వేదికపై అద్భుత 'కళ'

- 'వరల్డ్ ఆర్ట్ దుబాయ్' ఎగ్జిబిషన్‌లో హైదరాబాదీ షేక్ నఫీస్ చిత్రకళ
- మస్క్యులర్ డిస్ట్రోఫీతో బాధపడుతున్న కళాకారిణి
- అద్భుతాల సృష్టికి వైకల్యం అడ్డు కాదని నిరూపించిన నఫీస్



పెయింటింగ్ వేస్తున్న షేక్ నఫీస్



దుబాయ్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన నఫీస్ పెయింటింగ్స్

సాక్షి, సిటీబ్యూరో: హృదయంలో కళాత్మకత, చేసే పనిలో అంకితభావం ఉంటే ఏ కళకైనా, కళాకారునికైనా కీర్తి, ఖ్యాతి దరి చేరతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ విషయాన్ని నగరానికి చెందిన దివ్యాంగ కళాకారిణి షేక్ నఫీస్ మరోసారి నిరూపించింది. ప్రతిష్టాత్మక వరల్డ్ ఆర్ట్ దుబాయ్ వేదికగా హైదరాబాదీ కుంచె నుంచి జాలువారిన చిత్రాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. మస్క్యులర్ డిస్ట్రోఫీ(కండర క్షీణత) వ్యాధితో బాధ పడుతూ ముప్పై ఏళ్లుగా చీకటి గదికే పరిమితమైన షేక్ నఫీస్ నిబద్ధతతో తాను ప్రాణం పోస్తున్న కళ తనను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. కండరాల క్షీణతతో బాధపడుతున్న నఫీస్ ప్రతిభ 2018లో వెలుగులోకి వచ్చింది. మొదటగా రాష్ట్ర స్థాయిలో, ఆ తర్వాత జాతీయ స్థాయిలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌లో తన ప్రతిభను చాటింది. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 2018లో రవీంద్రభారతిలో, 2021లో దేశ రాజధాని ఢిల్లీ వేదికగా నఫీస్ చిత్రాలను ప్రదర్శించి వైకల్యం దేహానికే తప్ప ఎంచుకున్న లక్ష్యానికి కాదని నిరూపించింది.

అంతర్జాతీయ వేదికపై ప్రదర్శన..

ఈ సారి అంతర్జాతీయ స్థాయిలో దుబాయ్ వేదికగా గత నాలుగు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్న వరల్డ్ ఆర్ట్ దుబాయ్ ఎగ్జిబిషన్‌లో నఫీస్ చిత్రాలను ప్రదర్శించే అవకాశం లభించింది. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో సారంగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. తన కృషిని ప్రపంచానికి చాటేందుకు మొదటి నుంచి కృషి చేస్తున్న సామాజికవేత్త ఖాజా అఫ్రిది ఆమె చిత్రాలను వరల్డ్ ఆర్ట్ దుబాయ్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా అఫ్రిది మాట్లాడుతూ.. నాలుగు గోడలకే పరిమితమైన నఫీస్ కళను నలుగురికి చూపించాలనే తన సంకల్పం నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేదికపై లక్షలాది మంది అంతర్జాతీయ స్థాయి కళా ప్రేమికులు నఫీస్ చిత్రాలను ప్రశంసిస్తున్నారని తెలిపారు. ఈ ప్రదర్శనను షేక్ నఫీస్ నగరం నుంచి వర్చువల్‌గా తిలకించి తన కళకు, కృషికి ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి సంబరపడుతుందని పేర్కొన్నారు.

ఖాదీ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

సనత్‌నగర్: ఖాదీని ప్రోత్సహించడమంటే మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడమేనని మాజీ స్పీకర్ మధుసూదనాచారి అన్నారు. వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో బేగంపేట బ్రాహ్మణవాడీలోని స్వామి రామానంద తీర్థలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శనను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉంచిన ఖాదీ వస్త్రాలను ఆయన తిలకించారు. అనంతరం వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ వాణీదేవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ.. ప్రకృతికి అనుగుణంగా దుస్తులను తయారు చేయడం గొప్ప కళగా అభివర్ణించారు. చీరాంబరాలను అగ్గిపెట్టెల్లో ఎగుమతి చేసిన కళా నైపుణ్యం మన సొంతం అన్నారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లుగా ఎదగాలని, అందుకోసం మరింతగా కళా నైపుణ్యం పెంపొందించుకోవడంతో పాటు ప్రభుత్వాలు సైతం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఖాదీ కళాకారులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందేలా చూస్తానన్నారు. భవిష్యత్తు తరాలకు భారతీయ ఖాదీ గొప్పతనాన్ని తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ నెల 31 వరకు వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, దయానంద్, స్వామి రామానంద తీర్థ మెమోరియల్ కమిటీ ఫౌండర్ చైర్మన్ పీవీ ప్రభాకర్‌రావు, వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వస్త్ర ప్రదర్శనను తిలకిస్తున్న మధుసూదనాచారి, ఎమ్మెల్సీ వాణీదేవి తదితరులు

నగరంలో నేడు..

- బుల్లితెర పెద్ద పండుగను నేడు సాయంత్రం 5 గంటలకు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహిస్తారు.
- తెలంగాణ స్టేట్ మైనార్టీ సంక్షేమ కార్యక్రమంపై మధ్యాహ్నం 12.30 గంటలకు హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో సమావేశం జరుగుతుంది.
- వినూత్న ఉత్పత్తుల ప్రదర్శనతో తెలంగాణ యువత కార్నివాల్ ఉదయం 10 గంటలకు ఎల్‌బీ స్టేడియంలో జరుగుతుంది.
- తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు మధ్యాహ్నం 2 గంటలకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహిస్తారు.
- సోషలిజం ఎందుకు, గ్రీన్ మేనిఫెస్టో విడుదల అంశాలపై సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటలకు బంజారాహిల్స్ రోడ్ నెం.1లోని లమాకాన్‌లో కార్యక్రమం ఉంటుంది.


అరుదైన వ్యాధులపై అవగాహన కల్పించాలి



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, చిన్నారులు

లక్డీకాపూల్: అత్యంత అరుదైన వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు దాతలు సాయం చేయాలని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు. శనివారం నిమ్స్‌లో అత్యంత అరుదైన వ్యాధుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రేర్ డిసీజ్ పేషెంట్ సపోర్ట్ గ్రూప్, లైసోసోమల్ స్టోరేజీ డిజార్డర్స్ సపోర్ట్ సొసైటీ(ఎల్ఎస్‌డీఎస్ఎస్), సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నొస్టిక్స్(సీడీఎఫ్‌డీ), నిమ్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. అరుదైన వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన నిమ్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప మాట్లాడుతూ.. లైసోసోమల్ స్టోరేజీ డిజార్డర్ అత్యంత అరుదైన, జన్యులోపంతో సంభవించే వ్యాధి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సగటున 7వేల మందిలో ఒకరికి ఈ సమస్య వస్తుందన్నారు. ఈ వ్యాధి నివారణకు రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు ఖర్చవుతుందని ఆయన అన్నారు. నగరంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ రేర్ డిసీజెస్ ఏర్పాటు చేయడం ముందడుగుగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్ రాధా రమాదేవి, ఎల్ఎల్‌డీఎస్ఎస్ అధ్యక్షుడు మన్‌జీత్ సింగ్, సీడీఎఫ్‌డీ డివిజన్ హెడ్ డాక్టర్ అశ్విన్ దలాల్ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ ప్లాజాలో 'హ్యాండ్లూమ్ ఎక్స్‌పో



ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న హ్యాండ్లూమ్స్ కమిషనర్ వెంకటేశం

ఖైరతాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో–2023 నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో శనివారం ప్రారంభమైంది. హ్యాండ్లూమ్స్ కమిషనర్ పి.వెంకటేశం ఎక్స్‌పోను ప్రారంభించారు. చేనేత, మర మగ్గాలను ఉపయోగించి తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు ఎక్స్‌పోలోని స్టాళ్లలో అందుబాటులో ఉంచారు. ఈ సంవత్సరం దేశం నలుమూలల నుంచి 153 సొసైటీలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. తెలంగాణ, మహారాష్ట్ర, యూపీ, మధ్యప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సొసైటీలు నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోలో స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని వెంకటేశం కోరారు. ఈ నెల 24 వరకు ఎక్స్‌పో అందుబాటులో ఉంటుంది. ఈ ఉత్పత్తులపై రాయితీ కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

'బండి సంజయ్‌ను అరెస్టు చేయండి'

అబిడ్స్: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను వెంటనే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా, ప్రసన్న డిమాండ్ చేశారు. సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ సత్తయ్యకు బండి సంజయ్‌పై వారు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన ఎంపీ సంజయ్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.




డిన్నర్‌కు వెళ్తే ఎలుక కొరికింది

- మెక్‌డొనాల్డ్స్‌లో బాలుడిని గాయపరిచిన ఎలుక
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలుడి తండ్రి

కుత్బుల్లాపూర్: కుటుంబంతో కలిసి మెక్‌డొనాల్డ్స్‌లో డిన్నర్‌కు వెళ్లగా తన కుమారుడిపై 'ఎలుక' దాడి చేసి గాయపర్చిందని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నెల 9న సావియో హెరిక్స్ అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి పేట్‌బషీరాబాద్ హైటెన్షన్ రోడ్డులోని మెక్‌డొనాల్డ్స్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో ఓ ఎలుక అకస్మాత్తుగా వచ్చి అక్కడ కూర్చున్న సావియో కుమారుడు డ్వైనే హెరిక్స్(8) ప్యాంట్‌లోకి వెళ్లి ఎడమ కాలు తొడ భాగంలో కొరికి గాయపర్చింది. దీంతో బాలుడి తండ్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి నిర్వహణ విషయంపై నిలదీశాడు. ఈ విషయంపై అదే రోజు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేసిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

క్లుప్తంగా...

తొమ్మిదేళ్లలో తొమ్మిది ప్రభుత్వాలను కూల్చారు



సాక్షి, హైదరాబాద్: తొమ్మిదేళ్ల పాలనలో తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను మోదీ ప్రభుత్వం కూల్చివేసిందని, డబ్బులతో ప్రతిపక్షాలను చీల్చడం.. లొంగనివారిపై ఈడీ, సీబీఐ చేత దాడులు చేయిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. శనివారం జరిగిన సీపీఐ రాష్ట్ర సమితి ముగింపు సభలో కూనంనేని ప్రసంగించారు. విపక్షాలను, ప్రశ్నించే వారిని ఇబ్బంది పెట్టడం, విపక్ష ప్రభుత్వాలను కూలదోయడం మోదీ పాలన అని విమర్శించారు. ఒక వ్యక్తికి అనుకూలంగా నిబంధనలు మార్చి అదానికి ఆరు ఎయిర్‌పోర్టులు ఇచ్చిన మోదీ.. దేశాన్ని అవినీతిమయంగా మార్చారన్నారు. సుజనా చౌదరిపై రూ. ఆరు వేల కోట్ల కేసు ఏమైందని, సుజనా చౌదరి, సీఎం రమేశ్ బీజేపీలో చేరగానే వారి కేసులన్నీ మాయమైపోయాయని ధ్వజమెత్తారు. 'బీజేపీకో హటావ్, దేశ్‌కో బచావ్'నినాదంతో అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14 నుంచి మే 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలలో పాదయాత్రలు చేస్తామని తెలిపారు. ధరణిలో చోటు చేసుకున్న లోపాలను సరిచేయాలని, కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కూనంనేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సంజయ్ వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి 13న 'చలో రాజ్‌భవన్'

సాక్షి, హైదరాబాద్: పారిశ్రామికవేత్త అదానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మధ్య బంధాన్ని బహిర్గతం చేసేందుకు ఈనెల 13న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'చలో రాజ్‌భవన్'కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మిట్టకంటి ఆర్.జి.వినోద్‌రెడ్డి వెల్లడించారు. ప్రజా సంపదను కొల్లగొడుతున్న మోదీ ప్రభుత్వం అదానీ లాంటి కార్పొరేట్లకు లబ్ధి చేకూరుస్తున్న వైనాన్ని ఈ ఆందోళన ద్వారా ప్రజలకు తెలియజేస్తామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ కుటుంబమే మోదీ సర్కారు లక్ష్యం



సాక్షి, హైదరాబాద్: కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుందని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. శనివారం ఆయన ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. బీజేపీ ప్రభుత్వం నీచ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రం కక్ష సాధిస్తోందని ఆరోపించారు. దేశంలో ముస్లింలను ఆర్థికంగా వెలివేయాలని బీజేపీ ఎంపీలు పిలుపునిచ్చారని ఆయన ఆరోపించారు.

'బీసీల ఎదుగుదలకు సహకరించండి'

సాక్షి, హైదరాబాద్: బీసీలు దుబాయ్ కేంద్రంగా అంతర్జాతీయంగా తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి, ఇతర దేశాలకు ఎగుమతి చేసుకోవడానికి అవసరమయ్యే వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేసేవిధంగా ప్రత్యేకమైన విభాగాన్ని తీసుకురావాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ అమన్ పురిని కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని కాన్సులేట్‌లో అందజేశారు. గల్ఫ్ కార్మికుల్లో 80 శాతానికిపైగా బీసీ కులాల నుంచి వచ్చినవారే ఉన్నారని, ఈ కార్మికశక్తి మూలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లు గణనీయంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కాన్సులేట్‌లోని వీసా వ్యవహారాలు, వ్యాపార, వాణిజ్య విభాగాల అధికారులను కలిసి బీసీలు, చేతివృత్తిదారులు దుబాయ్ వేదికగా అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించడానికి, సహకార సంఘాలుగా, ఫెడరేషన్లుగా ఏర్పడి తమ ఉత్పత్తులను తామే ఎగుమతి చేసుకోవడానికి కావలసిన సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం మీడియాకు తాము సమర్పించిన వినతిపత్రాన్ని విడుదల చేశారు.

'సీపీఎస్ రద్దుకు పోరాడితేనే ఓటు'

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగస్వామ్య పింఛన్ పథకం (సీపీఎస్) రద్దు కోసం పోరాడే నాయకులకే ఓటేసి గెలిపించాలని సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాముక కమలాకర్, చీటి భూపతిరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా సీపీఎస్ రద్దు కోసం పోరాడుతున్నా.. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ నిర్వాకంతో ఉద్యోగులు నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.



ఈడీ కార్యాలయం లోపలికి వెళ్లేముందు పిడికిలి ఎత్తి కార్యకర్తలకు అభివాదం చేస్తున్న కవిత



ఈడీ విచారణ అనంతరం ఢిల్లీలోని తన నివాసానికి వచ్చిన కవితకు దిష్టి తీస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్త

పిడికిలి ఎత్తి లోపలికి.. | థమ్సప్‌తో బయటికి..

ఢిల్లీలో ఈడీ విచారణకు హాజరైన కవిత..
- సంఘీభావంగా పెద్ద సంఖ్యలో వచ్చిన బీఆర్‌ఎస్ శ్రేణులు
- తుగ్లక్‌రోడ్, ఈడీ కార్యాలయం పరిసరాల్లో హల్‌చల్
- 144 సెక్షన్ అమల్లో ఉన్నా గుమిగూడిన నేతలు, కార్యకర్తలు
- ఉదయం 11 గంటల నుంచి రాత్రి ఎనిమిది వరకు ఉత్కంఠ

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరైన నేపథ్యంలో ఢిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. శనివారం ఉదయం కవిత విచారణకు హాజరయ్యే ముందు నుంచీ విచారణ పూర్తయి రాత్రి బయటికి వచ్చేదాకా ఉత్కంఠ కొనసాగింది. ఆమెను ఈడీ అరెస్టు చేస్తుందనే ప్రచారంతో ఆందోళనలో ఉన్న బీఆర్‌ఎస్ శ్రేణులు.. రాత్రి ఎనిమిది గంటలకు ఈడీ కార్యాలయం నుంచి కవిత బయటికి రావడంతో ఊపిరి పీల్చుకున్నాయి. పిడికిలి ఎత్తి అభివాదం చేస్తూ ఈడీ విచారణకు వెళ్లిన కవిత.. పూర్తయ్యాక థమ్సప్ చిహ్నాన్ని చూపిస్తూ బయటికి రావడం గమనార్హం.

భారీగా నేతలు, కార్యకర్తల క్యూ

కవిత ఈడీ విచారణకు వెళ్లేముందే ఢిల్లీ తుగ్లక్‌రోడ్‌లోని సీఎం కేసీఆర్ నివాసంతోపాటు తెలంగాణభవన్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈడీ విచారణను ఎదుర్కొనే అంశంపై మంత్రులు, న్యాయవాదులతో కవిత సీరియస్‌గా చర్చలు జరపగా.. ఆమె అరెస్ట్ ప్రచారం నేపథ్యంలో మద్దతుగా వచ్చిన కార్యకర్తలు హడావుడి సృష్టించారు. దీంతో అధికారులు తుగ్లక్‌రోడ్‌లో, ఈడీ కార్యాలయం పరిసరాల్లో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి కేటీఆర్, పలువురు న్యాయవాదులు శుక్రవారం రాత్రి నుంచి తుగ్లక్‌రోడ్ నివాసంలోనే ఉండగా.. శనివారం ఉదయం ఏడున్నర గంటలకు మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎంపీలు కేకే, నామా నాగేశ్వర్‌రావు, బీబీ పాటిల్, వెంకటేశ్ నేత, వద్దిరాజు రవిచంద్ర, మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గువ్వల బాలరాజు, గణేశ్ గుప్తా, పైలట్ రోహిత్‌రెడ్డిలతోపాటు వందలాది మంది కార్యకర్తలు కవితకు మద్దతుగా అక్కడికి చేరుకున్నారు. వారందరికీ అక్కడే అల్పాహారం ఏర్పాటు చేశారు. మరోవైపు ఢిల్లీలో పరిణామాలపై సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులతో ఆరా తీశారు.

పిడికిలెత్తి అభివాదం చేస్తూ..

తుగ్లక్‌రోడ్ ఇంటికి వచ్చి నేతలందరినీ పలకరించిన కవిత.. పిడికిలి ఎత్తి అభివాదం చేస్తూ, విక్టరీ సంకేతం చూపుతూ 10.58 గంటలకు ఢిల్లీ పోలీసుల భద్రత మధ్య ఈడీ కార్యాలయానికి బయల్దేరారు. ఆమె వెంట భర్త అనిల్, న్యాయవాదులు ఉన్నారు. బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు కవితకు మద్దతుగా నినాదాలు చేస్తూ వాహనం ముందు నడిచారు. పోలీసులు జోక్యం చేసుకొని వారిని కట్టడి చేయాల్సి వచ్చింది. ఈడీ కార్యాలయానికి చేరుకున్నాక కవిత పిడికిలి ఎత్తి అభివాదం చేస్తూ ఒక్కరే లోపలికి వెళ్లారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఈడీ కార్యాలయం గేటు వరకు వెళ్లి వెనక్కి వచ్చారు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో ఈడీ కార్యాలయం నుంచి కవిత బయటికి వచ్చారు. థమ్సప్ చిహ్నాన్ని చూపుతూ కారు ఎక్కి ఇంటికి వెళ్లారు. ఈ సమయంలో ఆమె కారును చుట్టుముట్టిన నేతలు, కార్యకర్తలు 'ఆప్ సంఘర్ష్ కరో.. హమ్ తుమ్హారే సాత్ హై'అంటూ బిగ్గరగా నినాదాలు చేశారు.

మంగళ హారతులతో స్వాగతం

నేరుగా తుగ్లక్‌రోడ్‌లోని ఇంటికి వెళ్లిన కవితకు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు ఘన స్వాగతం పలికారు. మహిళా నేతలు గుమ్మడికాయతో దిష్టితీసి, మంగళ హారతులు పట్టారు. తర్వాత కేటీఆర్, హరీశ్‌లతో కవిత భేటీ అయి.. విచారణ తీరును వివరించారు. సీఎం కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కవిత, కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు రాత్రి 10 గంటల సమయంలో ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి అర్ధరాత్రి తర్వాత హైదరాబాద్‌కు చేరుకున్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశాయి.

ఉదయం నుంచి రాత్రి దాకా టెన్షన్!

కవితకు మద్దతుగా పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి రావడంతో తుగ్లక్‌రోడ్, ఈడీ కార్యాలయం పరిసరాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తుగ్లక్‌రోడ్‌లో ఉదయం 7 గంటల నుంచే 100 మందికిపైగా పోలీసు సిబ్బందిని, సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ) బలగాలను మోహరించారు. కవిత ఈడీ విచారణకు బయల్దేరుతున్న సమయంలో బీఆర్‌ఎస్ శ్రేణులు కొంతసేపు హల్‌చల్ చేయగా పోలీసులు బారికేడ్లు పెట్టి నిలువరించారు. ఈడీ కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. అన్నివైపులా బారికేడ్లు పెట్టారు. అయినా 30–40 మంది నేతలు ఈడీ కార్యాలయం వద్ద తిరుగుతూ హల్‌చల్ చేశారు. వారి లో కొందరు మీడియాతో మాట్లాడే ప్రయ త్నం చేయగా పోలీసులు ఆపి అక్కడి నుంచి పంపించేశారు. కేంద్ర, ఢిల్లీ ఇంటెలిజెన్స్ సిబ్బంది రంగంలోకి దిగి అక్కడి పరిణామాలపై ప్రభుత్వాలకు నివేదించినట్టు తెలిసింది.



ఈడీ విచారణకు వెళ్లేముందు ఢిల్లీలోని కవిత నివాసం వద్ద ఆమెకు మద్దతుగా నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



కవిత విచారణ సందర్భంగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు

ప్రశ్నలతో ఈ'ఢీ'

▶ మొదటి పేజీ తరువాయి

సాగింది. ఈ కుంభకోణానికి సంబంధించి ఇప్పటికే సేకరించిన ఆధారాలు, అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా.. కవిత నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నించారు. ప్రతి అంశాన్ని విడివిడిగా ప్రస్తావిస్తూ, వాంగ్మూలాలతో, ఆధారాలతో సరిపోల్చుకుంటూ.. కవిత చెప్పిన సమాధానాలను రికార్డు చేసుకున్నారు. చివరిగా ఈ నెల 16న మరోసారి విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు.

11 గంటలకు మొదలై..

శనివారం ఉదయం 11 గంటలకు కవిత ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆమెను జాయింట్ డైరెక్టర్, మహిళా డిప్యూటీ డైరెక్టర్, ముగ్గురు అసిస్టెంట్ డైరెక్టర్లతో కూడిన ఈడీ బృందం విచారించినట్టు తెలిసింది. ఇండోస్పిరిట్స్ ఎల్1 దరఖాస్తు విషయంలో సమస్యలు వస్తే అరుణ్ పిళ్లై ద్వారా తనకు తెలియజేయాలని.. తనస్థాయిలో పరిష్కరిస్తానని సమీర్ మహేంద్రుకు కవిత తెలిపారని ఈడీ చార్జిషీటులో పేర్కొన్న నేపథ్యంలో.. ఈ అంశంపై ప్రధానంగా ప్రశ్నించినట్టు తెలిసింది. ''ఢిల్లీ మద్యం పాలసీలో మీ పాత్ర ఎంత వరకు ఉంది? మీ స్థాయిలో ఏం చేశారు? అరుణ్ పిళ్లై, శ్రీనివాసరావు, బుచ్చిబాబు, విజయ్‌నాయర్ తదితరులు ఇచ్చిన స్టేట్‌మెంట్లలో మీ గురించి చెప్పిన అంశాలపై మీ వివరణ ఏంటి'' అని ఆరా తీసినట్టు సమాచారం. వీటన్నింటినీ ఒక్కో అంశాన్ని ప్రస్తావిస్తూ పూర్తి స్థాయి వివరణ తీసుకున్నట్టు తెలిసింది. ''హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్, ఢిల్లీ ఒబెరాయ్ మైడెన్స్‌లలో జరిగిన సమావేశాల్లో ఏం మాట్లాడారు? మద్యం విధానం రూపకల్పనలో మార్పులు, చేర్పులపై ఆప్ అగ్రశ్రేణి నేతలతో ఏమైనా చర్చించారా? కిక్‌బ్యాక్‌ల రూపంలో రూ.100 కోట్లు వెనక్కి రావడానికి, లాభాల్లో ఆప్‌కు ముడుపులు ఇవ్వడానికి కుదిరిన ఒప్పందం ఏమిటి?'' అని ప్రశ్నించినట్టు తెలిసింది. ఈ కుంభకోణంలో సౌత్ గ్రూపునకు ఫ్రంట్ మన్‌గా ఉన్న అరుణ్ పిళ్లై కవితకు బినామీయేనా అనే కోణంలోనూ విచారించినట్టు సమాచారం.

ఆప్ నేతలతో చర్చించారా?

సౌత్ గ్రూపు ఓ కార్టెల్‌గా ఏర్పాటై ఎల్1 లైసెన్సు, రిటైల్ జోన్లు తీసుకోవడంలో ఆప్ నేతలతో జరిగిన చర్చల్లో కవిత పాత్ర ఏమైనా ఉందా? అనే కోణంలో ఈడీ అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్టు తెలిసింది. వాట్సాప్ చాట్‌ల ద్వారా సమీర్ మహేంద్రు, మాగుంట రాఘవ, కవితలకు ఇండో స్పిరిట్స్‌లో 33 శాతం చొప్పున వాటా అనుకుంటున్నామని విజయ్‌నాయర్ వాంగ్మూలంలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ప్రశ్నించినట్టు సమాచారం. ఆడిటర్ బుచ్చిబాబు స్టేట్‌మెంట్ ఆధారంగా.. ''మద్యం విధానం రూపకల్పన సమయంలో ఢిల్లీ సీఎం, ఢిల్లీ డిప్యూటీ సీఎంలతో ఉన్న రాజకీయ అవగాహన ఏంటి? పాలసీ అనుకూలంగా ఉంటే ఇస్తానన్న ముడుపులు ఎంత? ఏ విధంగా ఆ మొత్తం ఢిల్లీకి తరలించారు? హైదరాబాద్‌లోని నివాసంలో భర్తతో కలిసి సమీర్ మహేంద్రుతో ఏయే అంశాలు చర్చించారు? అరుణ్ పిళ్లైతో చేస్తున్న వ్యాపారాలేమిటి? ఢిల్లీ మద్యం వ్యాపారంలో పిళ్లై పేరిట పెట్టుబడి ఎంత?'' అని ఆరా తీసినట్టు తెలిసింది. ఇక మద్యం విధానం రూపకల్పన సమయంలో రెండు ఫోన్లు మార్చడాన్ని ప్రస్తావిస్తూ.. ఆ ఫోన్లను ధ్వంసం చేశారా? ఎవరికైనా ఇచ్చారా? అనే కోణంలో విచారించినట్టు సమాచారం.

కవిత ఫోన్‌పై రాని స్పష్టత!

విచారణ మధ్యలో కవిత ప్రస్తుతం వినియోగిస్తున్న ఫోన్ ఇవ్వాలని ఈడీ అధికారులు కోరగా నివాసంలో ఉందని ఆమె చెప్పినట్టు సమాచారం. ఆ ఫోన్ తెప్పించాలని అధికారులు కోరగా.. కవిత తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో ఫోన్ తెప్పించి ఇచ్చినట్టు తెలిసింది. అధికారులు ఆ ఫోన్‌ను క్లోనింగ్ చేసుకుని, తిరిగి ఇచ్చినట్టు సమాచారం.

సింగిల్‌గానే విచారణ

అరుణ్ పిళ్లైతో కలిపి కవితను విచారించనున్నట్టు ఈడీ వర్గాలు తొలుత వెల్లడించాయి. కానీ శనివారం ఎమ్మెల్సీ కవిత ఒక్కరినే విచారించినట్టు తెలిసింది. తాను కవితకు బినామీనంటూ కోర్టుకు ఈడీ సమర్పించిన వాంగ్మూలం నకిలీదని అరుణ్ పిళ్లై.. తాజాగా కోర్టును ఆశ్రయించారు. దీనితో పిళ్లైతో కలిపి కవితను విచారించలేదని సమాచారం. అయితే ఇప్పటికే కస్టడీలో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాను కలిపి ఈ నెల 16న కవితను విచారించనున్నట్టు తెలిసింది.

పిళ్లై పిటిషన్‌పై కౌంటర్ వేయండి

లిక్కర్ కేసులో తన వాంగ్మూలాన్ని వెనక్కి తీసుకోవడానికి అవకాశం ఇవ్వాలంటూ అరుణ్ పిళ్లై దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 13లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని రౌజ్ అవెన్యూ కోర్టు ఆదేశించింది. తన వాంగ్మూలాన్ని మార్చి, దానిపై సంతకం చేయాల్సిందిగా ఈడీ అధికారులు బలవంతం చేశారని పిళ్లై తన పిటిషన్‌లో ఆరోపించారు.



హైదరాబాద్‌లో బైబై మోదీ పేరిట వెలసిన పోస్టర్లు

కేటీఆర్–కిషన్‌రెడ్డి ట్వీట్ వార్

- 'మిలియన్ మార్చ్'కు పన్నెండేళ్లంటూ కేంద్ర మంత్రి ట్వీట్
- నాడు రాజీనామా చేయకుండా పారిపోయిందెవరో?!: కేటీఆర్





సాక్షి, హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం చేసిన ఓ ట్వీట్‌పై రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. 'ఎన్నో ఆశలు, ఆకాంక్షల నడుమ నిర్బంధాలు, అడ్డంకులు, అరెస్ట్‌లను అధిగమించి లక్షలాది మందితో నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు పన్నెండేళ్లు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచిన ఆ ఘట్టం నేటికీ నా కళ్లలో మెదులుతూనే ఉంది' అని కిషన్‌రెడ్డి ట్వీట్ చేశారు. 'కేసీఆర్ నియంతృత్వ పాలనలో మిలియన్‌మార్చ్‌కు, అందులో పాల్గొన్న వారికి కనీస గుర్తింపు కరువైంది. కల్వకుంట్ల కుటుంబానికి తప్ప 'మార్చ్'కు కారణమైన నేతలు, ఉద్యమంలో అసువులుబాసిన అమరులు, విమోచన దినోత్సవానికి గుర్తింపు లేదు. ప్రజల ఆకాంక్షలను నీరుగార్చేలా, తెలంగాణ ప్రజల కళ్లలో కడగండ్లు మిగిల్చేలా కేసీఆర్ పాలన సాగిస్తున్నారు. నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆడబిడ్డలకు రక్షణలేదు. కేసీఆర్ పాలనలో ఇదీ రాష్ట్ర దౌర్భాగ్యస్థితి' అని కిషన్‌రెడ్డి ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

పనికొచ్చే పనులు చేయండంటూ కేటీఆర్ ట్వీట్

'తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా పారిపోయిన ఎమ్మెల్యే ఎవరో చెప్పండి చూద్దాం'మంటూ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నలు సంధించారు. 'తల్లిని చంపి బిడ్డను ఇచ్చిండ్రు' అని తెలంగాణ పుట్టుకనే పలుమార్లు అవమానించిన మోదీ, గుజరాతీ బాసుల చెప్పులు మోసే బీజేపీ సన్నాసులకు తెలంగాణ ప్రగతి అర్థం కాదంటూ కిషన్‌రెడ్డి ట్వీట్‌కు బదులిచ్చారు. మోదీ వ్యాక్సిన్ కనిపెట్టిండనే ఫేకుడు మాటలు మాని పనికొచ్చే పనులు చేయండంటూ హితవు పలికారు.

లిక్కర్ స్కాంపై ఫిర్యాదు చేసింది మేమే

ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్‌ఖేరా

సాక్షి, హైదరాబాద్: లిక్కర్ స్కాంపై ఫిర్యాదు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, తమ పార్టీ పోరాటం కారణంగానే ఈ స్కాంలో కదలిక వచ్చిందని ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్‌ఖేరా అన్నారు. లిక్కర్ స్కాంలో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ, ఈ స్కాంలో నిందితులకు ఎందుకు మద్దతు తెలుపుతుందని ఆయన ప్రశ్నించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు హర్కర వేణుగోపాల్‌లతో కలసి మీడియాతో మాట్లాడుతూ తమ పోరాటం కారణంగానే సీబీఐ కవిత ఇంటికి వచ్చి విచారణ జరిపిందని అన్నారు. 'శంషాబాద్‌లో దిగగానే బీఆర్‌ఎస్ పోస్టర్లు కనిపిస్తున్నాయి. ఈ పోస్టర్‌లలో కేవలం కవిత మాత్రమే కనిపిస్తున్నారు. బీఆర్‌ఎస్‌లో ఇంకో మహిళా నాయకురాలు లేరా? కవితకు మహిళల సాధికారత ఇప్పుడు గుర్తుకు వచ్చిందా?' అని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు మహిళల హక్కుల గురించి కవిత ఎన్ని పోరాటాలు చేశారో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. తెలంగాణలో తప్ప ఇతర రాష్ట్రాల్లో బీఆర్‌ఎస్ పక్షాన సర్పంచ్ కూడా గెలవడని, అలాంటి పార్టీలతో కాంగ్రెస్ పార్టీకి జరిగే నష్టమేమీ లేదని వ్యాఖ్యానించారు. మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల డబ్బులు కొల్లగొట్టి ఎన్నికల కోసం డబ్బులు సిద్ధం చేసుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, బీజేపీతో పోరాడుతున్నామంటూ బీఆర్‌ఎస్ కలరింగ్ ఇస్తోందని విమర్శించారు.



మీడియాతో మాట్లాడుతున్న పవన్ ఖేరా. చిత్రంలో మాణిక్‌రావ్ ఠాక్రే

ప్రజల్లోకి కాంగ్రెస్ కార్యక్రమాలు

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ఠాక్రే

సాక్షి, హైదరాబాద్: అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన మేలుతో పాటు.. పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే సోషల్‌మీడియా కార్యకర్తలను కోరారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాల వైఫల్యాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో చర్చకు తేవాలని సూచించారు. టీపీసీసీ సోషల్ మీడియా కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చైర్మన్ మన్నె సతీశ్‌రెడ్డి అధ్యక్షతన శనివారం గాంధీభవన్‌లో జరిగింది. సమావేశంలో ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి పవన్‌ఖేరా, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి, టీపీసీసీ ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ సోషల్‌మీడియా కమిటీని బలోపేతం చేయాలని సూచించారు.

దర్యాప్తు సంస్థలను | భయపెట్టాలనుకున్నారు

బీజేపీ నేత తరుణ్‌ఛుగ్

సాక్షి, హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పాత్రపై స్పష్టమైన ఆధారాలు బయటపడటంతో సీఎం కేసీఆర్ గడగడలాడి పోతున్నారని బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్రపార్టీ ఇన్‌చార్జి తరుణ్‌ఛుగ్ ఎద్దేవా చేశారు. దర్యాప్తు సంస్థలను భయపెట్టి, అడ్డుకోవాలని సీఎం కేసీఆర్ చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదన్నారు. ఈడీ విచారణలో నిజం నిగ్గుతేలుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. లిక్కర్ స్కాంలో నిజాలు బయటకు వస్తుండటంతో దిక్కుతోచని బీఆర్‌ఎస్ నేతలు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ నిరసనలు చేస్తున్నారని, అయితే నిజాలను దాచిపెట్టలేరని పేర్కొన్నారు. ఈ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అరుణ్‌పిళ్లై తాను కవిత బినామీని అని, ఆమె తరఫున లావాదేవీలు నిర్వహించినట్టు విచారణ సంస్థ ఎదుట అంగీకరించారని తరుణ్‌ఛుగ్ గుర్తుచేశారు. ఈ అక్రమ దందాకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకే కవితను ఈడీ విచారణకు పిలిచిందని, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు ఏమీ లేక బీఆర్‌ఎస్ దర్యాప్తు సంస్థలను తప్పుబడుతూ అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై కేసీఆర్ మౌనం వహించడంలోనే అసలు విషయం బట్టబయలు అవుతోందన్నారు. సౌత్‌గ్రూప్‌లో కవిత భాగస్వామా కాదా , లిక్కర్ పాలసీని నిర్ణయించే చర్చల్లో కవిత పాల్గొన్నారా లేదా? మొత్తం స్కాంలో 33 శాతం భాగస్వామ్యం నిర్ణయమైందా లేదా? అన్న ప్రశ్నలకు కవిత లేదా కేసీఆర్ కుటుంబసభ్యుల వద్ద సమాధానాలు లేవన్నారు.



సంజయ్‌కి స్వీట్ తినిపిస్తున్న తరుణ్‌ఛుగ్. చిత్రంలో విజయశాంతి, జితేందర్‌రెడ్డి, పొంగులేటి తదితరులు

బండి సంజయ్‌కు పార్టీ నేతల అభినందనలు

సాక్షి, హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తిచేసుకున్న బండి సంజయ్‌కు రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ తరుణ్‌ఛుగ్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాత్రి నగరంలో సంజయ్‌కు శాలువా కప్పి అభినందించారు. ఇంకా సంజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తమిళనాడు సహ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, విజయశాంతి, గరికపాటి మోహన్‌రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, రాష్ట్ర నాయకులు కొంపెల్లి మోహన్‌రెడ్డి, లంకల దీపక్‌రెడ్డి, అశోక్ తదితరులున్నారు.

అంతర్రాష్ట్ర నేరస్తుడు సూరినేని ఉపేందర్ అరెస్టు

సాక్షి, హైదరాబాద్: ఆన్‌లైన్ ఫారెక్స్ ట్రేడింగ్, రియల్ ఎస్టేట్‌లో భూముల కొనుగోలుతో అధిక లాభాలంటూ ఆశచూపి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలువురిని మోసగించిన అంతర్రాష్ట్ర నేరస్తుడు సూరినేని ఉపేందర్‌ను పోలీసులు ఈనెల 10న అరెస్టు చేశారు. 2020లో కరీంనగర్ జిల్లా వీణవంక మండలానికి చెందిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తెలంగాణ సీఐడీ విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఉపేందర్, మరికొందరితో కలసి మోసాలకు పాల్పడినట్టు గుర్తించారు. తిరుపతి, విశాఖ, బెంగళూరుల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరిట ప్రజల నుంచి డబ్బులు దండుకున్నట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఉపేందర్‌ను అరెస్టు చేసిన సిబ్బందిని డీజీ మహేశ్‌భగవత్ అభినందించారు.

స్పోర్ట్స్



పృథ్వీరాజ్‌కు కాంస్యం

దోహాలో జరుగుతున్న వరల్డ్ కప్ షాట్‌గన్ షూటింగ్‌లో భారత ఆటగాడు పృథ్వీరాజ్ కాంస్య పతకం గెలుచుకున్నాడు. పురుషుల ట్రాప్ ఈవెంట్ ఫైనల్లో అతను 20 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో ఒగుజాన్ టుజున్ (టర్కీ–33 పాయింట్లు), కోవార్డ్ హోలీ (బ్రిటన్–30 పాయింట్లు)కు స్వర్ణ, రజతాలు దక్కాయి. మరో వైపు మహిళల విభాగంలో శ్రేయాన్సి సింగ్ పతకావకాశాలు కోల్పోయింది. సెమీఫైనల్‌కు అర్హత సాధించిన శ్రేయాన్సియ ఆఫై ముందంజ వేయడంలో విఫలమైంది.

ఐపీఎల్‌కు జాయ్ రిచర్డ్సన్ దూరం



ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జాయ్ రిచర్డ్సన్ గాయం కారణంగా ఈ సీజన్ ఐపీఎల్‌నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న అతను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పటికే రిచర్డ్సన్ భారత్‌తో వన్డే సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. 2023 సీజన్‌లో అతను ముంబై ఇండియన్స్ తరఫున బరిలోకి దిగాల్సింది. ఐపీఎల్‌లో అతను గత ఏడాది పంజాబ్ కింగ్స్ తరఫున ఆడాడు. రిచర్డ్సన్ 36 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆసీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

చెలరేగిన మరిజన్, షఫాలీ



మరిజన్

- ఢిల్లీ మెరుపు విజయం
- 10 వికెట్లతో గుజరాత్ చిత్తు

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అసాధారణ విజయం సాధించింది. బౌలింగ్‌లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మరిజన్ కాప్ (5/15), బ్యాటింగ్‌లో షఫాలీ వర్మ (28 బంతుల్లో 76 నాటౌట్; 10 ఫోర్లు, 5 సిక్సర్లు) చెలరేగారు. దీంతో ఢిల్లీ 10 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై జయభేరి మోగించింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 105 పరుగులు చేసింది. లోయర్ ఆర్డర్‌లో కిమ్ గార్త్ (37 బంతుల్లో 32 నాటౌట్; 3 ఫోర్లు) ఇన్నింగ్స్ టాప్ స్కోరర్‌గా నిలిచింది. హర్లీన్ డియోల్ (14 బంతుల్లో 20; 4 ఫోర్లు), జార్జియా వేర్‌హామ్ (25 బంతుల్లో 22; 2 ఫోర్లు) కాస్త మెరుగ్గా ఆడారు. ఢిల్లీ మీడియం పేసర్ మరిజన్ (4-0-15-5) బెంబేలెత్తించింది. శిఖాపాండేకు 3 వికెట్లు దక్కాయి. బ్యాటింగ్ ఆర్డర్‌లోని తొలి 4 వికెట్లను మరిజనే పడగొట్టింది. దీంతో 28 పరుగులకే గుజరాత్ 5 వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ నష్టపోకుండా కేవలం 7.1 ఓవర్లలో 107 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు షఫాలీ, కెప్టెన్ మెగ్ లానింగ్ (15 బంతుల్లో 21 నాటౌట్; 3 ఫోర్లు) అజేయమైన ఓపెనింగ్ భాగస్వామ్యంతో జట్టుకు అలవోక విజయం అందించారు. గార్డ్‌నెర్ వేసిన 4వ ఓవర్లో షఫాలీ, లానింగ్ కలిసి 4, 4, 6, 1, 4, 4లతో 23 పరుగులు రాబట్టడం విశేషం. షఫాలీ 19 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసుకుంది.



షఫాలీ

డబ్ల్యూపీఎల్‌లో నేడు

ముంబై x యూపీ వారియర్స్

రాత్రి గం. 7:30 నుంచి

స్పోర్ట్స్ 18 చానెల్‌లో,
జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

శుబ్‌మన్ వంతు

- శతకం బాదిన గిల్
- తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 289/3
- రాణించిన కోహ్లి
- బోర్డర్ గావస్కర్ ట్రోఫీ చివరి టెస్టు




గిల్

అహ్మదాబాద్: భారత్, ఆస్ట్రేలియా మధ్య ఆఖరి టెస్టు పరుగుల కరువును తీర్చడమే కాదు... సెంచరీల దరువుతో సాగుతోంది. మోదీ స్టేడియంలో వరుసగా మూడో రోజూ శతకం నమోదైంది. భారత ఓపెనర్ శుబ్‌మన్ గిల్ (235 బంతుల్లో 128; 12 ఫోర్లు, 1 సిక్స్) మూడంకెల స్కోరు చేయడంతో భారత్ దీటైన జవాబిస్తోంది. శనివారం ఆట నిలిచే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 99 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. ఇంకా 191 పరుగులు వెనుకబడినప్పటికీ భారత్ చేతిలో 7 వికెట్లుండటం సానుకూలాంశం. అన్నింటికి మించి చాన్నాళ్ల తర్వాత విరాట్ కోహ్లి (128 బంతుల్లో 59 బ్యాటింగ్; 5 ఫోర్లు) టెస్టుల్లో అర్ధసెంచరీతో ఆకట్టుకోవడం భారత శిబిరంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

రోహిత్ నిరాశ

ఓవర్‌నైట్ స్కోరు 36/0తో ఆట కొనసాగించిన భారత ఇన్నింగ్స్‌ను ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓపెనర్లు రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ 11 ఓవర్లపాటు నడిపించారు. అయితే క్రీజ్‌లో నిలదొక్కుకొని భారీ స్కోరు చేసేలా కనిపించిన దశలో కెప్టెన్ రోహిత్ (58 బంతుల్లో 35; 3 ఫోర్లు, 1 సిక్స్) అవుటై నిరాశగా పెవిలియన్ చేరాడు. కునెమన్ ఈ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని విడదీశాడు. తర్వాత గిల్, పుజారా కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. 90 బంతుల్లో గిల్ అర్ధసెంచరీ పూర్తయింది. కెప్టెన్ స్మిత్ స్పిన్నర్లు, పేసర్లను అదేపనిగా మార్చినా లాభం లేకపోయింది. 129/1 స్కోరు వద్ద లంచ్ విరామానికి వెళ్లగా, తొలిసెషన్‌లో భారత్ వికెట్ నష్టానికి 93 పరుగులు చేయగలిగింది.



కోహ్లి

కోహ్లి అర్ధసెంచరీ

క్రీజులో పాతుకుపోయినప్పటికీ పుజారాతో పాటు శుబ్‌మన్ కూడా అనవసర షాట్ల జోలికెళ్లకుండా బ్యాటింగ్ చేశారు. ఈ సెషన్‌లో ఇద్దరు నింపాదిగా ఆడటంతో పరుగుల వేగం మందగించింది. కానీ ఆసీస్ శిబిరాన్ని గిల్–పుజారా జోడి నిరాశలో ముంచింది. ఇదే క్రమంలో గిల్ 194 బంతుల్లో టెస్టుల్లో రెండో శతకాన్ని సాధించాడు. ఈ ఏడాది జోరుమీదున్న గిల్ ఈ రెండున్నర నెలల్లోపే ఐదో సెంచరీ (మూడు ఫార్మాట్‌లలో కలిపి) సాధించడం విశేషం. మరో వైపు పుజారా (121 బంతుల్లో 42; 3 ఫోర్లు) అర్ధ సెంచరీకి చేరువవుతున్న దశలో మర్ఫీ అతన్ని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. పుజారా రివ్యూ చేసినా లాభం లేకపోయింది. దీంతో రెండో వికెట్‌కు 113 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కోహ్లి క్రీజులోకి రాగా 188/2 స్కోరు వద్ద టీ బ్రేక్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఆఖరి సెషన్‌లో గిల్, కోహ్లిలు తమదైన శైలిలో ఆస్ట్రేలియా బౌలర్లను ఎదుర్కొన్నారు. ఇద్దరు కలిసి మూడో వికెట్‌కు 58 పరుగులు జతచేశాక జట్టు స్కోరు 245 పరుగుల వద్ద లయన్... శుబ్‌మన్ సుదీర్ఘ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. అతన్ని ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. గిల్ నిష్క్రమించినప్పటికీ మూడో సెషన్‌లో భారత్‌కు ఇబ్బంది ఎదురు కాలేదు. జడేజా, కోహ్లిల జోడీ కుదురుకోవడంతో ఈ సెషన్‌లోనే 101 పరుగులు వచ్చాయి. ఈ క్రమంలోనే విరాట్ 107 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. గతేడాది దక్షిణాఫ్రికా పర్యటనలో అర్ధసెంచరీ తర్వాత మళ్లీ ఇంతకాలానికి అతను ఫిఫ్టీ బాదాడు. ఈ 14 నెలల వ్యవధిలో ఇంటా బయటా 8 టెస్టులాడిన విరాట్ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయాడు. ఆట నిలిచే సమయానికి కోహ్లి, జడేజా (16 బ్యాటింగ్; 1 సిక్స్) క్రీజులో ఉన్నారు.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 480

భారత్ తొలి ఇన్నింగ్స్: రోహిత్ (సి) లబుషేన్ (బి) కునెమన్ 35; గిల్ (ఎల్బీ) (బి) లయన్ 128; పుజారా (ఎల్బీ) (బి) మర్ఫీ 42; కోహ్లి బ్యాటింగ్ 59; జడేజా బ్యాటింగ్ 16; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం** (99 ఓవర్లలో 3 వికెట్లకు) 289. **వికెట్ల పతనం:** 1-74, 2-187, 3-245. **బౌలింగ్:** స్టార్క్ 17-2-74-0, గ్రీన్ 10-0-45-0, లయన్ 37-4-75-1, కునెమన్ 13-0-43-1, మర్ఫీ 22-6-45-1.

డరైల్ మిచెల్ సెంచరీ



క్రైస్ట్‌చర్చ్: శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో న్యూజిలాండ్ అనూహ్యంగా స్వల్ప ఆధిక్యం అందుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 162/5తో ఆట కొనసాగించిన కివీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులకు ఆలౌటైంది. ఫలితంగా ఆ జట్టుకు 18 పరుగుల ఆధిక్యం దక్కింది. డరైల్ మిచెల్ (193 బంతుల్లో 102; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీ సాధించగా, మాట్ హెన్రీ (75 బంతుల్లో 72; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. అసిత ఫెర్నాండో 4 వికెట్లు పడగొట్టగా, లహిరు కుమారకు 3 వికెట్లు దక్కాయి. అనంతరం శ్రీలంక మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 83 పరుగులు చేసింది. ఏంజెలో మాథ్యూస్ (20 బ్యాటింగ్), ప్రభాత్ జయసూర్య (2 బ్యాటింగ్) క్రీజ్‌లో ఉన్నారు. ప్రస్తుతం లంక 65 పరుగులు మాత్రమే ముందంజలో ఉన్న నేపథ్యంలో మ్యాచ్ ఆసక్తికర స్థితికి చేరింది.

ఫైనల్లో అంకితా రైనా

బెంగళూరు: ఐటీఎఫ్ మహిళల ఓపెన్ టోర్నీలో భారత అమ్మాయి, నాలుగో సీడ్ అంకితా రైనా ఫైనల్లోకి ప్రవేశించింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో అంకిత 6-1, 6-1 స్కోరుతో భారత్‌కే చెందిన రుతుజ భోస్లేపై ఘనవిజయం సాధించింది. నేడు జరిగే ఫైనల్లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన టాప్ సీడ్ బ్రెండా ఫ్రుహ్‌విర్తోవాతో తలపడుతుంది. సెమీస్‌లో 15 ఏళ్ల ఫ్రుహ్‌విర్తోవా 7-6 (7/2), 6-2 తేడాతో దలీలా జకుపోవిచ్ (చెక్ రిపబ్లిక్)ను ఓడించింది. ఐటీఎఫ్ మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్‌లో భాగంగా ఈ టోర్నమెంట్ జరుగుతోంది.

భారత అమ్మాయిల ఓటమి

వైట్ ట్రి సిటీ (వియత్నాం): ఆసియాన్ కప్ అండర్–20 మహిళల ఫుట్‌బాల్ క్వాలిఫయింట్ టోర్నమెంట్‌లో భారత్ కథ ముగిసింది. రెండో రౌండ్ చేరేందుకు తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ విజయం సాధించలేకపోయింది. ఆతిథ్య వియత్నాంతో జరిగిన ఈ పోరును భారత్ 1–1తో డ్రా చేసుకుంది. భారత్ తరఫున బాబినా దేవి 12వ నిమిషంలో, వియత్నాం తరఫున ట్రాన్ హట్ 45+2వ నిమిషంలో గోల్స్ చేశారు. ఇరు జట్లు 3 మ్యాచ్‌ల తర్వాత 7 పాయింట్లతో సమంగా ఉన్నా... వియత్నాంతో పోలిస్తే గోల్ వ్యత్యాసంలో ఒక గోల్ తక్కువగా ఉన్న భారత్ నిష్క్రమించింది.

దక్షిణాఫ్రికా ఘన విజయం

జోహన్నెస్‌బర్గ్: వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2–0తో క్లీన్‌స్వీప్ చేసింది. శనివారం ముగిసిన రెండో టెస్టులో దక్షిణాఫ్రికా 284 పరుగుల భారీ తేడాతో విండీస్‌పై ఘన విజయం సాధించింది. 391 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 35.1 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది. జోషువా డిసిల్వ (34)దే అత్యధిక స్కోరు. సఫారీ బౌలర్లలో గెరాల్డ్ కొయెట్జీ, సైమన్ హార్మర్ చెరో 3 వికెట్లు పడగొట్టగా... రబడ, కేశవ్ మహరాజ్ చెరో 2 వికెట్లు తీశారు. అంతకు ముందు 287/7తో నాలుగో రోజు ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో 321 పరుగులకు ఆలౌటైంది. బవుమా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలవగా, ఎయిడెన్ మార్క్‌రమ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు దక్కింది. తొలి టెస్టులో దక్షిణాఫ్రికా 87 పరుగుల తేడాతో నెగ్గింది.

సినిమా

ఆస్కారం ఎవరికంటే..

- 'నాటు నాటు..'కి చాన్స్ ఎక్కువ





ఎన్టీఆర్, రామ్‌చరణ్

ఆస్కార్ సంబరానికి సమయం ఆసన్నమైంది. ఈ నెల 12న (భారతీయ కాలమానం ప్రకారం 13వ తేదీ) లాస్ ఏంజిల్స్‌లో 95వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరగనున్న సంగతి తెలిసిందే. 23 విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. ఆస్కార్ రేస్‌లో ఉన్న చిత్రాల్లో 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రం అత్యధికంగా 11 నామినేషన్స్‌ను దక్కించుకుంది. ఆ తర్వాత 'ది బన్షీష్ ఆఫ్ ఇనిషెరిన్', 'ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్' చిత్రాలు తొమ్మిది నామినేషన్స్‌తో పోటీలో ఉన్నాయి. కాగా ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి వంటి విభాగాలతో పాటు బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌కు నామినేట్ అయిన 'ఆర్‌ఆర్‌ఆర్'లోని 'నాటు నాటు' పాట గురించి కూడా హాలీవుడ్‌లో జోరుగా చర్చ జరుగుతోంది. అవార్డు దక్కే ఆస్కారం ఎక్కువగా ఎవరికి ఉంది? అంటూ హాలీవుడ్ చేస్తున్న విశ్లేషణలోకి వెళదాం.

ఉత్తమ చిత్రం

బెస్ట్ మూవీ విభాగంలో 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్', 'ది బన్షీష్ ఆఫ్ ఇనిషెరిన్', 'ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్', 'అవతార్: ది వే ఆఫ్ వాటర్', 'టాప్‌గన్: మ్యావరిక్', 'ఎల్విస్', 'ది ఫేబుల్‌మ్యాన్స్', 'టార్', 'ట్రయాంగిల్ ఆఫ్ సాడ్‌నెస్', 'ఉమెన్ టాకింగ్' ఇలా మొత్తం పది చిత్రాలు బరిలో ఉన్నాయి. కాగా 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రానికే అవార్డు దక్కే ఆస్కారం ఉందనే టాక్ బలంగా వినిపిస్తోంది. 28వ క్రిటిక్స్ చాయిస్ అవార్డ్స్, 29వ యాన్యువల్ స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ అవార్డ్స్, 38వ ఫిల్మ్ ఇండిపెండెంట్ స్పిరిట్ అవార్డ్స్ ప్రదానోత్సవాల్లో 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' ఉత్తమ చిత్రం విభాగంలో విజేతగా నిలిచింది. అలాగే ఇతర విభాగాల్లో 80వ గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్, 76వ బాఫ్టా అవార్డ్స్‌లో ఈ చిత్రం అవార్డులను సాధించి, ఆస్కార్ కమిటీ దృష్టిని ఆకర్షించింది. చైనా నుంచి అమెరికాకు వలస వచ్చి, లాండ్రీ షాపు పెట్టుకున్న ఓ కుటుంబం అనుకోని ప్రమాదాల నుంచి ఎలా బయటపడింది? అన్నదే ఈ చిత్రకథ. డేనియల్ క్వాన్, డేనియల్ స్కీనెర్ట్ దర్శకత్వంలో ఆంథోనీ రుస్సో, జో రుస్సో, మైక్ లరోకా, జోనాథన్ వాంగ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మిచెల్ యోహ్, స్టెఫానీ హ్సు, కే హుయ్ క్వాన్ ముఖ్య తారలు.

ఉత్తమ దర్శకుడు

ఉత్తమ దర్శకుడి విభాగంలో మార్టిన్ మెక్‌డొనాగ్ (ది బన్షీష్ ఆఫ్ ఇనిషెరిన్) డానియల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), స్టీవెన్ స్పీల్‌బర్గ్ (ది ఫేబుల్ మ్యాన్స్), రూబెన్ ఆస్లాండ్ (ట్రయాంగిల్ ఆఫ్ సాడ్‌నెస్) టడ్ ఫీల్డ్ (టార్) పోటీ పడుతున్నారు. కాగా డానియల్ క్వాన్, డానియేల్ స్కీనెర్ట్‌లు ఉత్తమ దర్శకులుగా అవార్డు తీసుకెళ్తారని టాక్. 28వ క్రిటిక్స్ చాయిస్ అవార్డ్స్‌లో క్వాన్, స్కీనెర్ట్ అవార్డు సాధించారు.



క్వాన్, స్కీనెర్ట్

ఉత్తమ నటుడు

ఉత్తమ నటుడి విభాగంలోని అవార్డు కోసం ఆస్టిన్ బట్లర్ (ఎల్విస్), కొలిన్ ఫార్రెల్ (ది బన్షీష్ ఆఫ్ ఇని షెరిన్), బ్రెండన్ ఫ్రాసెర్ (ది వేల్), బిల్ నిగీ (లివింగ్), పాల్ మెస్కల్ (ఆఫ్టర్‌సన్) పోటీ పడుతున్నారు. అయితే ఎక్కువ పోటీ మాత్రం 'ఎల్విస్' చిత్రంలో అద్భుతమైన నటన కనబరిచిన ఆస్టిన్ బట్లర్, 'ది వేల్' చిత్రంతో ప్రేక్షకులను కట్టిపడేసిన బ్రెండెన్ ఫ్రాసెర్‌ల మధ్య కనిపిస్తోంది. ఇక ఇటీవల జరిగిన క్రిటిక్స్ చాయిస్ అవార్డ్స్‌లో బెస్ట్ యాక్టర్‌గా బ్రెండన్ ఫ్రాసెర్ అవార్డును కొల్లగొట్టగా, 80వ గోల్డెన్ గ్లోబ్, 76వ బాఫ్టా అవార్డ్స్‌లో ఉత్తమ నటుడిగా ఆస్టిన్ బట్లర్ నిలిచారు. దీన్ని బట్టి ఆస్టిన్ బట్లర్‌కే ఉత్తమ నటుడి అవార్డు దక్కే అవకాశం కనిపిస్తోంది. అమెరికన్ రాక్ అండ్ రోల్ మ్యూజిక్ సింగర్, యాక్టర్ ఎల్విస్ ప్రెస్లీ జీవితం ఆధారంగా రూపొందిన 'ఎల్విస్'లో టైటిల్ రోల్‌లో తన నటనతో వావ్ అనిపించారు ఆస్టిన్ బట్లర్. ఈ చిత్రానికి బాజ్ లుహార్మాన్ దర్శకుడు.



ఆస్టిన్

ఉత్తమ నటి

ఉత్తమ నటి విభాగంలో అవార్డు కోసం పోటీలో ఉన్న 'అన్నా డె అర్మాస్' (బ్లాండ్), 'ఆండ్రియా రైజ్‌బరో' (టు లెస్లీ), 'మిషెల్ యో' (ఎవ్రీథింగ్ ఎవ్రీ వేర్ ఆల్ ఎట్ వన్స్), 'మిషెల్ విలియమ్స్' (ది ఫేబుల్ మ్యాన్స్) లను దాటుకుని 'కేట్ బ్లాంచెట్' (టార్) విజేతగా నిలిచే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. క్రిటిక్స్ చాయిస్ అవార్డ్స్, గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్, బాఫ్టా అవార్డ్స్ ప్రదానోత్సవాల్లో ఉత్తమ నటిగా 'కేట్ బ్లాంచెట్' అవార్డులు అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోగల ప్రతిభ ఉన్న ఓ మహిళా సంగీత విద్వాంసురాలు జీవితంలో ఎదుగుతున్న సమయంలో ఆమెకు వ్యతిరేకంగా ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? ఎలాంటి లైంగిక వేధింపులను ఎదుర్కోవలసి వచ్చింది? వాటిని ఆమె ఎలా అధిగమించారు? అన్నదే 'టార్' సినిమా కథాంశం. మహిళా విద్వాంసురాలిగా కేట్ బ్లాంచెట్ అద్భుతంగా నటించారు. ఈ సినిమాకు టాడ్ ఫీల్డ్ దర్శకుడు.



కేట్ బ్లాంచెట్

లైవ్ ఎన్ని గంటలకు అంటే...

సోమవారం ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి భారతీయులు ఆస్కార్ అవార్డు వేడుకను వీక్షించవచ్చు. అవార్డు వేడుక లాస్ ఏంజిల్స్‌లో ఆదివారం రాత్రి 8 గంటలకు ఆరంభమయ్యే రెండు గంటల ముందు రెడ్ కార్పెట్ సందడి షురూ అవుతుంది. వేడుక దాదాపు 11 గంటలకు ముగిసే అవకాశం ఉంది. భారతీయ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి వేడుకను వీక్షించవచ్చు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, ఏబీసీ నెట్‌వర్క్ (ఏబీసీ టీవీ, ఏబీసీ.కామ్, ఏబీసీ యాప్, యూట్యూబ్) హులు లైవ్ టీవీ, డైరెక్ట్ టీవీ, ఫ్యూబో టీవీ, ఏటీ అండ్ టీ టీవీలో ఆస్కార్ అవార్డుల వేడుకను ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూడవచ్చు. అయితే కొన్నింటికి సబ్‌స్క్రిప్షన్ అవసరమవుతుంది.

ఆస్కార్‌లో భారత్

ఈ ఏడాది దేశం నుంచి మూడు విభాగాల్లో (బెస్ట్ ఒరిజినల్ సాంగ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్) నామినేషన్స్ దక్కాయి. ఈ మూడు విభాగాల్లోనూ అవార్డులు రావాలని భారతీయ సినీ ప్రేమికులు కోరుకుంటున్నారు. ఇక బరిలో ఉన్న ఈ మూడు విభాగాల విశేషాల్లోకి వస్తే...

నాటు నాటు..కే అవార్డు?

'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' విభాగంలో ఐదు పాటలు బరిలో ఉన్నాయి. వీటిలో 'ఆర్‌ఆర్‌ఆర్'లోని 'నాటు నాటు..' పాటకు అవార్డు వస్తుందని హాలీవుడ్ మీడియా జోస్యం చెబుతోంది. ఇప్పటికే 80వ గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్‌లో 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' విభాగంలో, 28వ క్రిటిక్స్ చాయిస్ అవార్డ్స్‌లో 'బెస్ట్ సాంగ్'గా 'నాటు నాటు..' నిలిచింది. హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ తదితర అవార్డ్స్‌లోనూ అవార్డులు గెల్చుకుంది. కీరవాణి స్వరపరచిన ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించగా, రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ పాడిన సంగతి తెలిసిందే. ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ చేశారు. 'నాటు నాటు'తో పాటు 'టెల్ ఇట్ లైక్ ఏ ఉమెన్'లోని 'అప్లాజ్', 'బ్లాక్ పాంథర్: వకాండ ఫరెవర్'లోని 'లిఫ్ట్ మీ అప్', 'ఎవ్రీథింగ్ ఎవ్రీ వేర్ ఆల్ ఎట్ వన్స్'లోని 'దిస్ ఈజ్ ఏ లైఫ్', 'టాప్‌గన్: మ్యావరిక్' చిత్రం నుంచి 'హోల్డ్ మై హ్యాండ్' పాటలు నామినేషన్స్ దక్కించుకున్నాయి. ఒకవేళ 'నాటు నాటు..' పాటకు అవార్డ్ వస్తే భారతీయులకు పండగే పండగ.



ఆల్ దట్ బ్రీత్స్

గాయపడ్డ పక్షుల కోసం...

బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో శౌనక్ సేన్ దర్శకత్వం వహించిన ఇండియన్ డాక్యుమెంటరీ 'ఆల్ దట్ బ్రీత్స్' నామినేషన్ దక్కించుకుంది. గాయపడిన పక్షుల సంరక్షణ కోసం ఢిల్లీకి చెందిన సోదరులు నదీమ్ షెహజాద్, మహమ్మద్ సాద్ తమ జీవితాలను ఏ విధంగా త్యాగం చేశారు? అన్నదే ఈ డాక్యుమెంటరీ ప్రధాన కథాంశం. గత ఏడాది 75వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'ఆల్ దట్ బ్రీత్స్' గోల్డెన్ ఐ అవార్డును సాధించింది. ఇక ఇదే విభాగంలో అమెరికన్ 'ఫైర్ ఆఫ్ లవ్', రష్యా 'నవల్నీ', 'ఎ హౌస్ మేడ్ ఆఫ్ స్ప్లింటర్స్', 'ఆల్ ది బ్యూటీ అండ్ ది బ్లడ్ షెడ్' పోటీలో ఉన్నాయి.

తప్పిపోయిన ఏనుగు

తప్పిపోయిన ఓ ఏనుగును గిరిజన దంపతులు ఏ విధంగా పెంచి పోషించారు? ఈ క్రమంలో వారికి ఆ ఏనుగుతో ఎలాంటి అనుబంధం ఏర్పడింది? అనే అంశాల నేపథ్యంలో భారతీయ దర్శకురాలు కార్తికి గోన్సాల్వేస్ రూపొందించిన డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ 'ది ఎలిఫెంట్ విష్పరర్స్'. బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ విభాగంలో నామినేషన్ దక్కించుకున్న 'ది ఎలిఫెంట్ విష్పరర్స్'తో పాటు 'హాలౌట్', 'హౌ డు యు మెసర్ ఎ ఇయర్', 'ది మార్తా మిచెల్ ఎఫెక్ట్', 'స్ట్రేంజర్ ఎట్ ది గేట్' పోటీలో ఉన్నాయి.



ది ఎలిఫెంట్ విష్పరర్స్

లైవ్‌లో నాటు.. నాటు

ఆస్కార్ వేదికపై 'నాటు నాటు..' పాటను కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ పాడనున్నారు. ఈ పాటకు తాను కూడా లైవ్‌లో పెర్ఫార్మ్ చేయనున్నట్లు అమెరికన్ యాక్ట్రస్, డ్యాన్సర్ లారెన్ గాట్లీబ్ వెల్లడించారు. కాగా హిందీలో 'ఏబీసీడీ', 'ఏబీసీడీ 2' వంటి చిత్రాల్లో నటించారామె.

ప్రీ ఆస్కార్ పార్టీ

అమెరికాలో ప్రీ ఆస్కార్ పార్టీ అదిరిపోయే లెవల్‌లో జరిగింది. ఈ పార్టీలో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లతో పాటు ప్రియాంకా చోప్రా, ప్రీతి జింతా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



లారెన్ గాట్లీబ్

పాట చాలా బాగుంది

– నాగచైతన్య


తేజ్ బొమ్మదేవర, రిషికా లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న సినిమా 'మాధవే మధుసూదన'. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'హోయ్.. అలాంటి అందం ఇలాంటి నేల మీద ఎలాగు పుట్టినాదో. ఏమో ఏమిటో...' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను హీరో నాగచైతన్య విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ– ''ఈ పాట చాలా బాగుంది. తేజ్‌కు కంగ్రాట్స్. మంచి ఎమోషనల్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈ సినిమా విజయం సాధించాలి. చంద్ర అండ్ టీమ్‌కి ఆల్ ది బెస్ట్'' అన్నారు. వికాస్ బాడిస స్వరపరచిన ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా అనురాగ్ కులకర్ణి పాడారు.



నాగచైతన్య, తేజ్

అవకాశం రావడమే సక్సెస్

– దీక్షిత్ శెట్టి



''సినిమాలకు ఇప్పుడు భాష లేదు. 'ఆర్‌ఆర్‌ఆర్', 'పుష్ప', 'కేజీఎఫ్' వంటి సినిమాలను ఇండియన్ సినిమాల్లానే సెలబ్రేట్ చేసుకుంటున్నాం'' అన్నారు కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి. నాని, కీర్తి సురేష్ హీరో హీరోయిన్లుగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన సినిమా 'దసరా'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో ఓ కీ రోల్ చేసిన దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ– ''ఈ చిత్రంలో ధరణి (నాని పాత్ర పేరు) క్లోజ్ ఫ్రెండ్ సూరి పాత్రలో కనిపిస్తాను. మంచి కథకు అన్ని అంశాలు మిళితమై ఉన్న మంచి వినోదాత్మక చిత్రం 'దసరా'. ఇలాంటి సినిమాలో భాగం కావడం హ్యాపీగా ఉంది. ఈ సినిమాలో నటించే అవకావం రావడాన్నే నేను ఒక సక్సెస్‌లా భావిస్తున్నాను. నానీగారి నుంచి చాలా నేర్చుకున్నాను. నన్ను నమ్మి చాన్స్ ఇచ్చిన సుధాకర్‌గారికి రుణపడి ఉంటాను'' అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రాజులు/41/5'5"/B.Sc, ఫైయిర్, మేనేజర్ 11L PA, Hydలో సొంత ఇల్లు వరునికి, రాజులు 1వ, 2వ, బ్రాహ్మణ, కమ్మ, కాపు, పద్మశాలి, అగ్రకుల క్షత్రియ 1వ వధువు కావలెను. డైరెక్ట్: 8885861136 [HA-10368]

రెడ్డి/USA అబ్బాయిలు 29, సాఫ్ట్‌వేర్. 41, లేట్ పెళ్లి. *లోకల్ సాఫ్ట్‌వేర్, బిజినెస్ అన్ని వయస్సుల ఫస్ట్, సెకండ్, లేట్ Matches కలవు. Contact: 6304826162 (*మీ పెళ్లి మా బాధ్యత*) [HA-10368]

యాదవ/M.Tech/C.Govt. Asst Engineer (HPCL)/ 1Lakh / PM / 5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-10369]

మాల క్రిస్టియన్/M.Tech/C.Govt. Asst Manager (Union Bank) / PM / 5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10369]

మాల హిందూ/M.Tech/C.Govt. Asst Engineer(IOCL)/80,000 PM/ 5'8" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10369]

హిందుమాల/కట్నం ప్రసక్తిలేదు/ M.Tech/ C.Govt. Jr. ఇంజనీర్/ రైల్వే/ 70,000/-pm/ 5'8" ఎత్తు/ 27 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13705]

ముదిరాజ్/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech/ Govt. AE/ ఇరిగేషన్ Dept./ 85,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13705]

SC హిందుమాదిగ/B.Tech/ C. Govt. ఇన్‌స్పెక్టర్/ ఎక్సైజ్ Dept./ 65,000/-pm/ 5'11" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-10365]

క్రిస్టియన్ మాల/M.Tech / C. Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్/ BHEL/ 85,000/-pm/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-10365]

SC మాల & క్రిస్టియన్/కట్నం ప్రసక్తి లేదు / B.Tech(EEE)/C.Govt.Jr. ఇంజనీర్/ రైల్వే/ 80,000/-PM/5'8"ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9676995093 [HA-13709]

నాయిబ్రాహ్మణ/B.Tech/ C.Govt.Asst. మేనేజర్ /ఆంధ్రాబ్యాంక్ /68000/-PM/5'10" ఎత్తు / 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-13709]

SC మాదిగ/ఏకైక కుమారుడు /B.Tech /C. Govt.Sr. ఇన్స్పెక్టర్ / రైల్వే /80,000/-PM/ 5'8"ఎత్తు/28 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 7032058965 [HA-13709]

SC /30yrs/ 5'7"/కలర్ : fair/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/85K per Month. Well Settled. వరుడికి అందమైన వధువు కావలెను. No Caste Bar. ఫోన్: 8500427582. [H-793727]

కాపు/60 సం॥/5'7"/M.Sc.,/గవర్నమెంట్ జాబ్ గెజిటెడ్ ఆఫీసర్ నెలకు 1,50,000/- సంపాదించు వరునకు తగిన వధువు కావలెను. బ్రోకర్లు లేరు. ✆ : 95503 95951 [R-1687]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-792950]

Reddy, 25 / 5'4" / M.Com. *22/ 5'4" / B.Com. *26 / 5'4"/ B.Tech / SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-792950]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/USA Citizen/Royal Family/ Parents Doctors-USA/BS/MS/USA/ 1999/5'6"/Rich/USA * Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309

Reddy/MBBS/Most Beautiful/ 1995/5'7"/10Cr/Need Doctor or Business Boy. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBA/Most Beautiful/1999/ 5'2"/ 5Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau Hyd-Road No.3-B.Hills. Ph: 9849321309/ 9347807015

Reddy/BE(BITS PILANI)MS/Ph.D Most Beautiful/1995/5'1"/150K. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/MBBS/MS/(Gen-Surg) Most Beautiful/Need Doctor or a good business boy *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Good Business/Very Handsome Boy/B.Tech/1997/6'/100Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau - Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/ MBBS/MD/Hyd/Very Handsome Boy/1995/5'10"/400Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/B.Tech/MBA/Job & Business/1994/5'10"/300Cr/50L/M. Rental Income. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/IIT/MS/H1/USA/1992/ 5'11"/495K/10Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Road No. 3-B.Bhills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/USA-Doc / USA - Citizen/ MBBS/ MS (Surgeon)/Very Handsome Boy/1990/6'/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

వరుడు కావలెను

Reddy/Australian/Citizen/Rich Family/BS/MS(USA)Job USA/Royal Family/1994/5'8"/150K USD *Cont: K.C. Reddy-Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/Now in Hyd-V.Fair/1992/5'9"/185K/50Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/1993/5'3"/1000Cr. *IIT/B.Tech/1994/5'7"/1500Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd. Ph: 9849321309

Reddy/BBA/Most Beautiful/ 1997/ 5'4"/100Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Divorcee/MBBS/USA/Doctor/Most Beautiful/1993/5'8"/40Cr. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD/1993/5'7"/100Cr/ Most Beautiful. Needs any well settled. * Cont: K.C. Reddy- Mar-Bureau-Hyd- Ph: 9849321309

Reddy/(Divorcee)Most Beautiful/ B.Tech/MS/1993/5'7"/15Cr-Most Beautiful. *Cont: K.C. Reddy - Hyd-Ph:9849321309/9347807015

Reddy/CATHOLIC/B.Tech/MS/India/1993/5'3"/Beautiful/100Cr-Hyd. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/USA-Doctor/Most Beautiful/1992/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Marriage Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee / B.Tech / Most Beautiful/1993/5'6"/50Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015 [P-504]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-792950]

★

గంగపుత్ర (బెస్త)/5'9"/31/ హైదరాబాద్‌లో బిజినెస్ చేయు వరునకు తగిన వధువు కావలెను. స్వస్థలం: కామారెడ్డి జిల్లా. Ph: 9393048048 [HA-906]

28 Years Reddy Boy Software Engineer with Handsome Salary, Looking at Middle Class Hyderabad Based Reddy Girl (080-69070619). [HA-10282]

★★

2nd మ్యారేజ్/విడో/కుల, కట్నం ప్రసక్తిలేని 43/5'8"/ B.Tech/ SWE/ Hyd/ 60K pm. కోట్ల ఆస్తి గల వరుడికి 2nd మ్యారేజ్ అయినా, లేట్ అయినా వధువు కావలెను. (అర్జెంట్). Ph: 9494252545 [H-793531]

పద్మశాలి, 29సం., 5'11", ఎరుపు, మేనేజర్ HDFC బ్యాంక్, 10L PA, అందమైన యువకునికి 5'3" ఎత్తు తగ్గని అందమైన యువతి కావలెను. సంప్ర॥ 93921 34606, 73828 99350. [B-786514]

డైరెక్ట్, కుల, కట్నం పట్టింపు లేదు. 45Y, B.Tech, 5'9", జాబ్ చేస్తున్న వరునికి విడో, ఒంటరి, లేటు, డైవర్సీ 50 సం. లోపు వధువు కావలెను. ✆ 95533 54288 [B-1234672]


రెడ్డి / వయస్సు : 42, ఎత్తు : 5'11" ఆదాయం 60వేలు (PM) వరుడికి తగిన వధువు కావలెను. కాంటాక్ట్ : 94935 58088, 80749 45158. [NA-5421]

ముస్లిం / వయస్సు: 43 సంవత్సరములు. ప్రైవేట్ జాబ్, 2వ వివాహం వధువు కావలెను. వివరములకు డైరెక్ట్ కాంటాక్ట్ : 94942 98213. [NA-5424]

బ్రాహ్మణ్/ మొదటి పెళ్ళి/B.Sc., B.Ed., స్థిరమైన ఉద్యోగం 30,000/-P.M 5'5" ఎత్తు, 51 సం॥ల వరునకు వధువు కావలెను. ✆ 98495 40225 [R-5722]

(BC) నాయిబ్రహ్మిన్ /Rtd. ఉప MRO/65+ y/pm. 50వేలు, Well Settled వారికి, ఏ బాధ్యత లేని ఆంధ్రప్రాంతానికి చెందిన 50y పైబడిన (Any) B.C వధువు కావలెను. డైరెక్ట్ Ph: 9110761160, 8886339797 [S-1156468]

వరుడు కావలెను



No Caste bar : 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. Ph: W: 7794960803 [H-796819]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Business, BBA, 25, 5' 10", Rich Family, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 6' 2", SWE, 310 K, H1, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Germany, BE, MS, 28, 6', 84 K Pounds, 15 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 31, 6', 30 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 170 K, 40 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS 27, 5' 7", Analyst, 120 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 5", Sr SWE, 16 L P/A, 1.5 Cr, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5' 8", Accenture, 4 L P/A, 2 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 29, 5' 11", SWE, 130 K, H1B, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 24, 5' 8", Engineer, 40 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, DNBSS, 27, 6' Doctor, 10 Crores Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", 22 L P/A, 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 28, 5' 3", SAP Consultant, 20 L P/A, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 3", SWE, 150 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 25, 5' 5", Doctor, 30 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MDS, MPH, 35, 5' 6", 8.5 L P/A, 5 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. [LETTER]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/ వయసు: 30/డిగ్రీ/మంచి వ్యాపారములు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయినా పరవాలేదు) Ph: 9100717575 [HA-10368]

డాక్టర్స్/వధువులు రెడ్డి, కమ్మ, కాపు, అన్ని కులాల వారు ఉన్నారు. మంచి సర్వీస్‌తో తగిన పెళ్లి సంబంధాన్ని సెట్ చేసే డాక్టర్ Marriages. రిజిస్ట్రేషన్ కోసం వాట్సాప్ 6304826162 (ఫస్ట్, సెకండ్, లేట్, ఎన్నారై) [HA-10368]

కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/వయసు:30, ఎత్తు: 5'4" / వధువుకి మంచి వరుడు కావలెను. 1st (or) 2nd అయినా పరవాలేదు. Ph: 9121300377. [HA-10368]

యాదవ/ B.Tech / C.Govt.Officer (Income Tax Dept)/50,000/-PM/5'4" ఎత్తు/ 25 సం.ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-10369]

మాల క్రిస్టియన్/ B.Tech / C.Govt.Asst Manager (Canara Bank)/50,000/-PM/5'4" ఎత్తు/ 26 సం.ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-10369]

వడ్డెర/B.Tech / C. Govt. బ్యాంక్ క్యాషియర్/SBI/ 38,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13705]

హిందుమాల/B.Tech / Govt. AE/ ఇరిగేషన్ Dept./ 52,000/-pm/ 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13705]

ముదిరాజ్/B.Tech / SWE/ 50,000/-pm/ 5'5" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13705]

వడ్డెర/B.Tech / Govt. Asst. ఇంజనీర్/ ట్రాన్స్‌కో/ 60,000/-pm/ 5'5" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-10365]

క్రిస్టియన్ మాదిగ/M.Sc/ Agri/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept./ 45,000/-pm/ 5'4" ఎత్తు / 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-10365]

SC హిందుమాల/B.Tech/ Govt. సబ్-ఇంజనీర్/ ఎలక్ట్రికల్ Dept./ 65,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10365]

వైశ్య/50y / విడో/Govt. Job/ Own Hospital / Medical Shop/ 17 Acres Land/ 32 Lakhs Income గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 8885924657 [H-793292]

రెడ్డి/విడో/ తెల్లనిఛాయ/ తక్కువ చదువు/Own బిజినెస్/ 2 వాటాల ఇల్లు గల పిల్లలులేని ఒంటరి వధువుకు మంచి వ్యక్తిత్వం గల వరుడు కావలెను. Ph: 8179141662 [H-793292]

నాయుడు/58y/ విడో/ 5'3"/ ఫ్యామిలీ పెన్షనర్/ 40,000/-pm/ సొంత ఇల్లు/ కారం బిజినెస్/ 1 L pm, పిల్లలులేని వధువుకు వరుడు కావలెను. Ph: 9515939479 [H-793292]

రెడ్డి/విడో/58y/ House wife/ Own బిజినెస్/ రెండంతస్తుల ఇల్లు గల ఒంటరి వధువుకు మంచి వ్యక్తిత్వం గల కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9848402716 [H-793292]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్ *28/5'3"/B.SC *28/ 5'4"/BBM *27/5'2"/హోటల్ మేనేజ్‌మెంట్ వధువులకు వరులు కావలెను కట్నం ప్రసక్తి లేని వారు సంప్ర:జాబ్, పురోహితం అయినా Ok ఫోన్: 7893005879. [HA-13708]

కుల పట్టింపు లేదు/ 2వ పెళ్లి/ గౌడ్/ 2 పిల్లలు/ నర్సింగ్ అందమైన వధువుకి వరుడు కావలెను. ఇంకా చాలా ప్రొఫైల్స్ కోసం "sujithamatrimony". Appని ప్లేస్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోండి. ఫోన్: 7075887673 [HA-13708]

బ్రాహ్మణ: 27/5'2"/10th* 2వ పెళ్లి/ 31/5'3"/ ఇంటర్ అందమైన వధువులకు తగిన జాబ్, బిజినెస్, పురోహితం వరులు కావలెను. ఫోన్ : 9676812525 [HA-13708]

రెడ్డి: 53Y/ ఫ్యామిలి పెన్షనర్/ సొంత ఇల్లు/ మూడు కోట్ల ప్రాపర్టీ ఆస్తి గల వధువుకి కుల కట్నం ప్రసక్తి లేని వరుడు కావలెను. ఇల్లరికం. ఫోన్ : 8886503524 [HA-13708]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్ *28/5'2"/B.SC *30/5'3"/ఇంటర్ *27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్, బిజినెస్ Ok పురోహితులకు సం॥ధాలు కలవు ఫోన్: 7815999246. [HA-13708]

రెడ్డి: విడో 38 సం॥ 5'3" ఎత్తు సొంత ఇల్లు 20 ఎకరాల పొలం స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Send Only whatsapp. Ph: 9441145961 [H-796819]

రెడ్డి : 45yrs/ కులపట్టింపు లేదు/ ఫెయిర్, బ్యాంక్ మేనేజర్ 1.80 లక్షలు (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-796819]

2వ పెళ్లి : కుల ప్రసక్తి లేదు 35yrs/MBA సెంట్రల్ Govt ఆఫీసర్ 3 లక్షలు (pm) 15 కోట్ల ఆస్తి గల పిల్లలులేని తెల్లని అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7729937291 [H-796819]

బ్రాహ్మిణ్స్ : విడో/60Y/Very Fair/5'4"/M.Com/ రిటైర్డ్ సెంట్రల్ Govt Employee/ పెన్షన్ 80,000/ pm /2 వాటాల సొంత ఇల్లు కలిగిన వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని మధ్యతరగతి వరుడు కావలెను. 9059150892 [H-796819]

కుల ప్రసక్తి లేదు/విడో/50y/Dept of NPPA /1.4L PM/Own House/10 ఎ॥ ల్యాండ్స్/కోట్ల ప్రాపర్టీ గల వెల్ సెటిల్ అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9000648037. [H-796874]

యాదవ/విడో/48y / 5'4" / B.Sc / Staff Nurse / VRS / 50K PM Medical Agency/Own House, Lands /30L PM ప్రాపర్టీగల పిల్లలులేని అందమైన వధువుకు FC /BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా Ok) ఫోన్: 9542256979. [H-796874]

కమ్మ డైవర్సీ / 33y / 5'.9"/ B.Tech (CSE) సెటిల్డ్ వధువుకు SWE/Pvt Job, బిజినెస్ చేయు వరుడు కావలెను. ఫోన్: 9885144375 / 6302543297. [H-796874]

కాపు విడో/48y/5'4"/PG/Govt.EMP/VRS/70K PM/ Supermarket / Own House (Rents) / కోట్ల ప్రాపర్టీ గల ఫ్యామిలీని కోల్పోయిన ఒంటరి వధువుకు FC / BC ఇల్లరికం వరుడు కావలెను పిల్లలున్నా Ok. ఫోన్: 9177681661. [H-796874]

కాపు/2వ పెళ్లి/54yrs/ఫ్యామిలీ పెన్షన్/ 45000/-PM & Own House/ 8 ఎకరాల వ్యవసాయ భూమి గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph : 8978651721 [HA-13709]

గౌడ/B.Tech / C.Govt. బ్యాంక్ P.O / కెనరా బ్యాంక్ / 52000/-PM / 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9052296834 [HA-13709]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech/MBA/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/65000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529, 9912280929 [HA-13709]

క్రిస్టియన్/విడో/కుల ప్రసక్తి లేదు/B.Tech/ Govt.Jr.Asst(గ్రామ పంచాయతీ)/35000/-PM/5'4"ఎత్తు/39 సం॥ల పిల్లలు లేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9550650024 [HA-13709]

SC మాల/ B.Tech / C.Govt. Jr. ఇంజనీర్ / రైల్వే / 50,000/-PM / 5'4" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph : 8897389698 [HA-13709]

రజక/ఏకైక కుమార్తె / CA / చార్టెడ్ అకౌంట్ / 60,000/-PM/5'3"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13709]

2వ పెళ్లి/ M.Tech / C.Govt. బ్యాంక్ క్లర్క్ /SBI / 45000/-PM / 5'4" ఎత్తు/30 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [HA-13709]

బ్రాహ్మణ/విడో/ 48y/ 5'4"/PG/Govt.EMP/VRS/ 60K PM/Own School/House Rents/4L PM/ కోట్ల ప్రాపర్టీ గల ఒంటరి వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను పిల్లలున్నా OK ఫోన్: 8297518729. [HA-10825]

రాజులు/విడో/49y/5'5"/డిగ్రీ/School Admin/VRS/50K PM/Own Industry / House, పొలాలు, తోటలు/3L PM కోట్ల ప్రాపర్టీ అమ్మతప్ప పూర్తి ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను ఫోన్: 7989919413. [HA-10825]

గౌడ/విడో/47y / 5'4" / MA B.Ed / Govt Teacher / VRS / 50K PM / Family Pensioner / Restaurent/ Agriculture Lands / 3L PM కోట్ల ప్రాపర్టీ ఏకైక గల వధువుకు FC/BC వరుడు కావలెను ఫోన్: 9063710965. [HA-10825]

SC మాదిగ/24y / 5'5" / Fair/ B.Tech (Civil) AEE/ఇరిగేషన్ Department/50,000/- PM గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను (Any Software / Govt Job) ఫోన్: 9059470587. [HA-10825]

రెడ్డి /30yrs/5'4"/కలర్: fair/MA, B.Ed/ సొంత వ్యాపారం/85K Per Month. వెల్ సెటిల్డ్, అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 7995825318. [H-793727]

బ్రాహ్మణ/విడో/ 51y / ప్రైవేట్ జాబ్/ సొంత ఇల్లు/5 ఎకరాల పొలం కల వెల్ సెటిల్డ్ వధువుకు కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలేను. ఫోన్: 9121433952. [H-793727]

2వ పెళ్ళి/35yrs/కుల పట్టింపు లేదు/ Govt ఎంప్లాయ్ 2,50,000/-(PM) బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయిన Ok) సంప్ర: 9502046384. [H-793727]

కాపు 40yrs/5'5"/కుల పట్టింపు లేదు/ఫెయిర్ PG/ Govt ఎంప్లాయ్ 80K (PM) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) సంప్ర: 8008474869. [H-793727]

మాల : B.Tech. MS (USA) / 5'4 / 29Y / V.Fair, 1 Cr. /100K జీతంతో USAలో జాబ్ చేస్తున్న వధువు కొరకు (అర్జెంట్‌గా) సంప్ర॥ సెల్ : 8106501199, 92484 94810. [M-109]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-792950]

Reddy/30/5'5"/MD (Peodric) 15Cr. *24/5'5"/MD (Radiologist) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-792950]

★

SC Madiga Hindu, 27 Yrs, 5'3", Fair, B.Tech, IIST Aerospace, M.Tech Birla Rocketry Job Space Engg. Match to my Daughter. Ph: 9849513268 [HA-92565]

Beautiful Girl, 36 Years from a Reddy Family (Doctor) is looking for a suitable match (080-69072096). [HA-10283]

★★

రెడ్డి/విడో/50y/ ఒంటరి/5'3"/ ఇంటర్/ సొంత షాపింగ్ కాంప్లెక్స్/ టైల్స్ షోరూం/ రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. (ఇల్లరికం Ok). (నో బ్రోకర్స్). Ph: 7799083500, 7386660643 [HA-29022]

హిందూ-మాదిగ - క్రిస్టియన్ MBBS చదివిన PHC లో పనిచేస్తున్న అందమైన 29 సం॥ యువతికి తగిన MBBS - PG వరుడు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ ✆ 9492690456 [G-779533]

వేదికలు



కావ్య మ్యారేజ్‌లింక్స్:1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్ విడోయర్స్. పెన్షనర్లకు అన్ని కులములవారికి త్వరగా చూపబడును. ఫోన్: 8074670989. [H-796874]

ఓన్లీ మున్నూరు కాపు/కాపు మ్యారేజ్ బ్యూరో, హైదరాబాద్ డాక్టర్/ఇంజనీర్స్ /ఎన్.ఆర్.ఐ/Govt మీరు కోరిన పెళ్ళి కోరిన పెళ్ళి సంబంధాలకు. సంప్ర: భ్రమ రాంబ ఎమ్.బి.సెల్: 9515987410. [HA-10825]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13708]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13708]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13708]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13708]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13708]

నమో వెంకటేశాయ! డాక్టర్స్, ఇంజనీర్స్, గ్రూప్ 1& 2, అబ్రాడ్, 1,2 పెళ్ళి సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-454]

వసుంధర : 1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్స్ విడోస్, అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు చూడబడును. స్త్రీలకు ఫ్రీ ✆ 90005 23308 [B-448]

వడ్డెర వరుడు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-10303]

40 సం॥లుగా వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ "కాకతీయ మ్యారేజెస్" రెడ్డి, కమ్మ, కాపు, ఇతర కులముల సంబంధాలకై kaakateeya.com. Ph: 9342939345, 9848134222 [HA-10348]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.నాముల గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-793278]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-793292]

★

బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) 2/04/23న bhavanimatrimony, Hyd, Free Registration. Ph: 9704656103/ 9533608887 (Whatsap No.) [HA-937]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE Govt Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-1004]

క్రిస్టియన్ 2nd మేచ్‌లు చూడబడును. సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్, గవర్నమెంట్ ఎంప్లాయ్స్, ప్రైవేట్ ఎంప్లాయ్స్, వధూవరులకు సంబంధాలు చూడబడును. ✆ : 77949 11019 [R-1686]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 776901]

35సం॥ నుండి 45 సం॥ మధ్య వయసు గల ఒంటరి, విడోలు మరియు విడాకులు పొందిన స్త్రీ/పురుషులకు కులం, కట్నం, మతం ప్రసక్తిలేని అభ్యుదయ భావాలు కలిగిన ఆదర్శ వివాహ సంబంధాలు ఉచితముగా చూడ బడును. ఈ సేవ ప్రస్తుతం ఉన్న వివాహ వేదికల శైలికి భిన్నమైనది. కావున సంప్రదించాలనుకున్నవారు తప్పని సరిగా పై నిబంధనలు పాటించి, తమ ప్రొఫైల్ వివరాలను మా యొక్క నంబర్ 85230 53468కు వాట్సప్ మాత్రమే పంప గలరు. [O-786998]

● గాంధీ ట్రస్ట్‌కు నష్టం కలిగించేందుకు గాంధీభవన్ ప్రాంగణంలో ఉన్న పోస్టాఫీస్, ఖాదీ కమిషన్ కార్యాలయాలను ఖాళీ చేయించారని గాంధీభవన్ ట్రస్టీ సూర్యానాయక్, మాజీ ఎంపీ వి.హనుమంతరావులు ఆరోపించారు. గాంధీభవన్‌లోని పోస్టాఫీసును ఖాళీ చేయించి జనరల్ పోస్టాఫీసుకు తరలించడం బీజేపీ కుట్రలో భాగమేనని శనివారం ఒక ప్రకటనలో వారు విమర్శించారు.


దానంపై చార్జిషీట్ కొట్టివేత

సాక్షి, హైదరాబాద్: బంజారాహిల్స్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గేటుకు తాళం వేసి.. దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై 2012లో నమోదు చేసిన కేసులో మంత్రి దానం నాగేందర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన చార్జిషీట్‌ను ట్రయల్‌కోర్టు కొట్టివేసింది. బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్ 12లో లక్ష్మీ నరసింహ స్వామి గుడి ఉంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఇస్కాన్‌కు 33 ఏళ్లపాటు లీజుకు ఇచ్చింది. కానీ ఇస్కాన్ నిర్వాహకులు గుడికి వచ్చిన అమ్మాయిల విషయంలో ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆలయ గేట్‌కు తాళం వేశారు. ఒక ప్రజాప్రతినిధిగా ఇలాంటి వాటిని తాను అడ్డుకోవలసిన అవసరం ఉందని.. ఆలయ భూమి లీజును రద్దు చేయిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులతో దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలొచ్చాయి. దీనిపై ఆలయ మేనేజర్ సూర్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు దానంతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసి ట్రయల్‌కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో చార్జిషీట్‌ను కొట్టివేయాలంటూ నాగేందర్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ విచారణ చేపట్టారు. కోర్టు బయట దానం, ఆలయ మేనేజర్ చర్చలతో వివాదాన్ని పరిష్కరించుకోవడంతో కేసును, చార్జిషీట్‌ను కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. కేసులో ఎమ్మెల్యేపై నమోదైన సెక్షన్లు రుజువై ఉంటే ఆయనకు గరిష్ఠంగా రెండేళ్ల వరకు శిక్ష పడేది.

పేటెంట్ల దాఖలులో చండీగఢ్ వర్సిటీ టాప్

సాక్షి, హైదరాబాద్: భారతదేశాన్ని పరిశోధనలు, ఆవిష్కరణల కేంద్రంగా రూపొందించే లక్ష్యంతో.. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో పేటెంట్లను దాఖలు చేయడం ద్వారా కొత్త సాంకేతికతలు, ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి చండీగఢ్ విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఆ వర్సిటీ ఒక ఏడాదిలో అత్యధికంగా 703 పేటెంట్లను దాఖలు చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. కంట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్, డిజైన్స్ ట్రేడ్ మార్కులు, భౌగోళిక సూచనల కార్యాలయం ఇటీవల విడుదల చేసిన 2021–22 నివేదిక ప్రకారం.. చండీగఢ్ విశ్వవిద్యాలయం భారతదేశంలోని అత్యుత్తమ పరిశోధన–ఇంటెన్సివ్ విశ్వవిద్యాలయంగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో అత్యధిక సంఖ్యలో పేటెంట్లను దాఖలు చే యడంలో ఈ విశ్వవిద్యాల యం భారతదేశంలో 3వ స్థానంలో ఉంది. ఈ సందర్భంగా చండీగఢ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సత్నామ్ సింగ్ సంధూ మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయిలో పేటెంట్లను దాఖలు చేయడంలో మొదటి ఐదు దేశాలలో భారతదేశాన్ని నిలపడమే తమ విశ్వవిద్యాలయం లక్ష్యమని పేర్కొన్నారు.

● తీర ప్రాంత పరిశోధనలకు టెస్టింగ్ సెంటర్‌గా విశాఖను అభివృద్ధి చేస్తామని కేంద్ర భూశాస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి రవిచంద్రన్ తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ అనుబంధ కేంద్ర సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్(ఎన్‌సీసీఆర్) ఆధ్వర్యంలో విశాఖలోని డాల్ఫిన్ నోస్‌పై తీర ప్రాంత పరిశోధన కేంద్రం, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌కు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీఆర్ కార్యకలాపాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.




అందమంటే భారత మహిళలదే!

ప్రపంచంలో 200కుపైగా దేశాలు ఉన్నాయి. ఏటా ప్రపంచ సుందరి, విశ్వ సుందరి పోటీల్లో ఏదో ఓ దేశానికి చెందిన, ఎవరో ఒకరు గెలుస్తూ ఉంటారు. ఇలా ఒకరిద్దరి అందం గురించి కాకుండా.. నగటున అత్యంత అందమైన మహిళలు భారతీయులే మరి. ఈ అంశంపై యూకేకు చెందిన మల్టీనేషనల్ వస్త్రాల కంపెనీ 'పోర్ మోయి' ఆన్‌లైన్‌లో అధ్యయనం చేసి తాజాగా నివేదిక విడుదల చేసింది.

పోస్టులు, ప్రశంసలను విశ్లేషించి..

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'రెడ్డిట్'లో గత ఏడాది మహిళలు, పురుషుల అందానికి సంబంధించి వచ్చిన లక్షలాది పోస్టులను 'పోర్ మోయి'సంస్థ కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా విశ్లేషించింది. వివిధ దేశాలకు చెందిన మహిళలు, పురుషుల చిత్రాలతో కూడిన పోస్టులు, వాటిలోని 'అట్రాక్టివ్, బ్యూటిఫుల్, హ్యాండ్‌సమ్, ప్రెట్టీ, గుడ్ లుకింగ్, గార్జియస్, ప్రెట్టీ..'వంటి కామెంట్లను.. ఆ పోస్టులు, చిత్రాలకు వచ్చిన అప్‌వోట్‌లను (ఫేస్‌బుక్‌లో లైక్‌ల తరహా ఇచ్చేవి) పరిగణనలోకి తీసుకుంది. వీటి ఆధారంగా ఆయా దేశాల వారికి ర్యాంకులను ఇచ్చింది. కృత్రిమ మేధ ఇమేజ్ జనరేషన్ టూల్ 'మిడ్‌జర్నీ'సాయంతో ఆయా దేశాల వారి రూపురేఖలపై రూపొందించిన చిత్రాలను కూడా విడుదల చేసింది.

భారత మహిళలే టాప్..

- 'పోర్ మోయి'స్టడీలో అత్యంత అందమైన మహిళలుగా భారతీయులే నిలిచారు. జపాన్, స్వీడన్ మహిళలు రెండు, మూడో స్థానం సాధించగా.. వరుసగా పోలాండ్, ఇటలీ, బ్రెజిల్, ఉక్రెయిన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్, యూఎస్ఏ వారు ఉన్నారు. ఓవరాల్‌గా మహిళలు, పురుషులు కలిపి చూస్తే కూడా.. భారతీయులే టాప్‌లో ఉండటం గమనార్హం.
- అదే పురుషుల కేటగిరీలో చూస్తే.. బ్రిటన్లు టాప్‌లో ఉండగా, భారతీయులు రెండో స్థానంలో నిలిచారు. తర్వాతి స్థానాల్లో ఇటలీ, యూఎస్ఏ, స్వీడన్, జపాన్, ఫ్రాన్స్, ఐర్లాండ్, బెల్జియం, బ్రెజిల్ వారు ఉన్నారు.



ఎద్దుని ఢీకొని.. దెబ్బతిన్న 'వందేభారత్'

చింతకాని: సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ వద్ద శనివారం సాయంత్రం అర్ధగంటపాటు నిలిచిపోయింది. విశాఖపట్నం వెళ్తున్న ఈ రైలు నాగులవంచ రైల్వేస్టేషన్ సమీపంలోకి వచ్చేసరికి.. పట్టాలపైకి వచ్చిన ఎద్దును ఢీకొంది. ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా, రైలు ఇంజిన్ ముందు భాగం కొంతమేర దెబ్బతింది. దీంతో రైలును నిలిపివేసిన పైలట్లు.. లోపాన్ని సరిదిద్దాక అర్ధగంట అనంతరం బయలుదేరారు.

భువనగిరిలో బయటపడిన చారిత్రక సంపద

యాలీ పిల్లర్‌లు, శిలాశాసనం, దేవాలయ స్తంభాలు




భువనగిరిలో తవ్వకాల్లో బయటపడ్డ దేవాలయ స్తంభాలు, యాలీ పిల్లర్

సాక్షి, యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం చారిత్రక సంపద వెలుగు చూసింది. పట్టణంలోని ఖిలా కందకం వద్ద అభివృద్ధి పనుల కోసం చేపట్టిన తవ్వకాల్లో పురాతన కాలంనాటి దేవాలయం ఆనవాళ్లు బయటపడ్డాయి. పదిరోజులుగా కందకం వద్ద ఉన్న మట్టికుప్పలను చదును చేసే పనులు జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కందకం ప్రాంతంలో ఉన్న మట్టిదిబ్బలను చదును చేసి పార్క్‌గా అభివృద్ధి చేయడానికి సంకల్పించి, అందులో భాగంగా పనులు చేపట్టారు. అయితే ఇప్పటికే గాంధీనగర్‌లో మురికికాలువ కోసం జరిపిన తవ్వకాల్లో సంస్కృత లిపి ఉన్న శిలాశాసనం బయటపడింది. కందకం పక్కన గల కోటగడ్డ కింద దేవాలయాలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు జరిపిన కోటగడ్డ తవ్వకాల్లో భైరవుడి విగ్రహం బయటపడింది. ప్రస్తుతం తవ్వకాల్లో బయటపడ్డ స్తంభాలు, యాలీ పిల్లర్లు రాష్ట్రకూటులు, కల్యాణ చాళుక్యుల రాజుల కాలం నాటివని చరిత్ర పరిశోధకుడు శ్రీ రామోజు హరగోపాల్ అంటున్నారు. కోటగడ్డ కింద దేవాలయాల సముదాయం ఉంటుందని భావిస్తున్నారు. కందకం వద్ద బయటపడ్డ పిల్లర్ల అనవాళ్ల ప్రకారం ఇక్కడ త్రికూటాలయం, లేక ఏక కూట ఆలయం ఉంటుందని హరగోపాల్ అన్నారు. ఇది 16 లేదా అంతకంటే ఎక్కువ రాతి పిల్లర్లతో నిర్మించిన అర్ధమంటపమై ఉంటుందని చెప్పారు. భువనగిరి కుమ్మరివాడలో గతంలో సింహయాలీ పిల్లర్‌కు చెందిన ముక్క దొరికిందని చెప్పారు. బ్రాహ్మణ వాడ, కుమ్మరివాడ మొదలు ఈ ప్రాంతంలో కోటగడ్డ కింద ఉన్న చారిత్రక సంపదను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాగా, పోలీసులు ఈ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకుని పనులు నిలిపివేశారు. ఈ మేరకు ఆర్కియాలజీ, రెవెన్యూ శాఖలకు సమాచారం ఇచ్చినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ చెప్పారు. ఆదివారం ఆయా శాఖల అధికారులు వచ్చి పరిశీలిస్తారన్నారు.



4.25 కిలోల పాప జననం

కరీంనగర్ టౌన్: కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఒక మహిళ 4.25 కిలోల ఆడ శిశువుకు జన్మనిచ్చింది. చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పల్లవి అనే మహిళకు శుక్రవారం సాధారణ ప్రసవమైంది. సాధారణ ప్రసవంలో.. 4కిలోలకు పైగా బరువున్న శిశువులు జన్మించడం అరుదని ఆర్ఎంవో డాక్టర్ జ్యోతి స్పష్టం చేశారు. వైద్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని సాధారణ కాన్పు చేశారని తెలిపారు.

టికెట్‌లేని ప్రయాణికులతో రైల్వేకి ఇబ్బంది

- ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.200 కోట్ల జరిమానా వసూలు
- దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 28.27 లక్షల కేసులు నమోదు

సాక్షి, హైదరాబాద్: 'టికెట్ లేని'ప్రయాణాలు రైల్వేని ఇబ్బంది పెడుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఏకంగా 28.27 లక్షల కేసులు బుక్ కావటం దీనికి నిదర్శనమని చెపుతున్నారు. టికెట్ల అమ్మకాలు, సరుకు రవాణా ద్వారా రికార్డు స్థాయి ఆదాయాన్ని సాధించిన దక్షిణ మధ్య రైల్వే, తాజాగా టికెట్ లేని ప్రయాణికుల నుంచి జరిమానా వసూళ్లలో కూడా రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఏకంగా రూ.200.17 కోట్లను వసూలు చేసింది. 2019–20 ఆర్థిక సంవత్సరంలో రూ.154.29 కోట్లు ఇప్పటి వరకు గరిష్ట మొత్తంగా నమోదైంది. టికెట్ లేని ప్రయాణికులతోపాటు, ముందస్తు బుకింగ్ లేకుండా లగేజీని తరలించేవారిపై కూడా అధికారులు కేసులు నమోదు చేసి జరిమానా వసూలు చేశారు. కాగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ప్రయాణికుల టికెట్ల అమ్మకాల ద్వారా దక్షిణ మధ్య రైల్వే రూ.4,825.72 కోట్ల మొత్తాన్ని ఆర్జించింది.

అక్రమంగా బంగారం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

రూ.1.32 కోట్ల విలువైన బంగారం స్వాధీనం

సాక్షి, హైదరాబాద్: ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఒక ప్రయాణికుడు అక్రమంగా బంగారం తరలిస్తుండడంతో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు శనివారం అరెస్టు చేశారు.అతడి వద్ద తనిఖీ చేయగా రూ.1.32 కోట్ల విలువైన బంగారం పట్టుబడింది. నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

22న తిరుమలలో ఉగాది ఆస్థానం

21, 22 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల:తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 21న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 22న శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరుగనుంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో 22వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిత సేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాలను, అలాగే 21, 22 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. కాగా, తిరుమలలో శనివారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 63,443 మంది స్వామివారిని దర్శించుకున్నారు. హుండీలో రూ.3.80 కోట్లు సమర్పించారు. టికెట్లు లేని వారికి 24 గంటల్లో దర్శనం లభిస్తోంది.

బోయింగ్ -737.. ఇక ఫ్రైటర్

- ప్యాసింజర్ విమానానికి సరుకు రవాణా ఫ్లైట్‌గా మార్పులు
- హైదరాబాద్ కేంద్రంగా మొదటిసారి చేపట్టిన ప్రాజెక్ట్
- జీఎమ్మార్ ఎయిరో టెక్నిక్–బోయింగ్ మధ్య ఒప్పందం



సాక్షి, హైదరాబాద్: ప్రయాణికుల విమానాలను ఫ్రైటర్లుగా మార్చే సరికొత్త ప్రాజెక్టు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కేంద్రంగా ప్రారంభమైంది. ప్రయాణికులకు రవాణా సదుపాయాన్ని కల్పిస్తున్న బోయింగ్–737 విమానాన్ని ఫ్రైటర్‌గా మార్చనున్నారు. ఈ మేరకు విమానాశ్రయంలో మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) సేవలు అందజేసే జీఎమ్మార్ ఎయిరో టెక్నిక్ (జీఏటీ)కి, బోయింగ్ సంస్థకు మధ్య తాజాగా ఒప్పందం కుదిరింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు తరువాత అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా సేవలందిస్తున్న హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే మొట్టమొదటిసారి విమానాల మార్పు రంగంలోకి అడుగుపెట్టినట్లయింది. ఈ తరహా కన్వర్షన్ సాంకేతిక పరిజ్ఞానం అమలులో చైనా, బ్రిటన్, కోస్టారికా తరువాత నాలుగో స్థానంలో హైదరాబాద్ నిలిచినట్లు ఎయిర్‌పోర్టు అధికారవర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందం మేరకు బోయింగ్ -737 నుంచి బోయింగ్ -800 వరకు ప్రయాణికుల విమానాలను బోయింగ్ కన్వర్టెడ్ ఫ్రైటర్స్ (బీసీఎఫ్)గా మార్పు చేయనున్నారు. ఈ ఏడాది నుంచి రానున్న ఐదేళ్లలో 30 విమానాలను ఫ్రైటర్లుగా అభివృద్ధి చేయనున్నారు.

ఒప్పందం ప్రతిష్టాత్మకం

విమానాల కన్వర్షన్ కోసం బోయింగ్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ కేంద్రాల నుంచి బిడ్‌లను ఆహ్వానించగా చివరకు హైదరాబాద్ ఎయిర్‌పోర్టులోని ఎంఆర్‌ఓకు ఈ కాంట్రాక్ట్ లభించడం విశేషం. రానున్న రోజుల్లో బోయింగ్ సరుకు రవాణా రంగంలో తన సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 75 ఫ్రైటర్లను బోయింగ్ అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. దీంతో ఎయిర్ కార్గోలో ఇది 6.3 శాతం వరకు విస్తరించనుందని పేర్కొన్నారు. మరోవైపు ఈ–కామర్స్ రంగం పెద్దఎత్తున అభివృద్ధి చెందిన దృష్ట్యా హైదరాబాద్ నుంచి అమెరికాతోపాటు వివిధ దేశాలు, మన దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు మధ్య ఫ్రైటర్స్ డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. కోవిడ్ దృష్ట్యా అంతర్జాతీయంగా రాకపోకలు తగ్గుముఖం పట్టడంతో పలు ఎయిర్‌లైన్స్ సరుకు రవాణా రంగంలోకి తమ సేవలను మార్పు చేశాయి. ఈ క్రమంలోనే బోయింగ్ సైతం ఈ రంగంలో విస్తరణకు చర్యలు చేపట్టింది. బోయింగ్ సంస్థ గత 40 ఏళ్లుగా ప్రయాణికుల సేవలో ఉంది.

ఎంఆర్‌ఓలదే భవితవ్యం

ప్రపంచవ్యాప్తంగా విమానాల మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాలింగ్(ఎంఆర్‌ఓ) సేవలకు గొప్ప భవిష్యత్తు ఉందని జీఎమ్మార్ ఎయిరో టెక్నిక్ సంస్థ సీఈవో అశోక్ గోపీనాథ్ వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తాము ఎంఆర్‌ఓ సేవలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి అన్ని ప్రధాన అంతర్జాతీయ నగరాలకు కార్గో సేవలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.